

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 5-9-2025 పేజీలు : 23




## నగరంలో ముఖ్య సమావేశాలకు ప్రధాన న్యాయమూర్తులు


● నగరంలో జరిగే పలు కార్యక్రమాలలో పాల్గొననున్న న్యాయమూర్తులు

2వ పేజీలో

## 2026 ఐఎఫ్ఆర్ నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలి



2వ పేజీలో



## జీవీఎంసీ స్థాయి సంఘంలో 194 పనులకు ఆమోదం

### -నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులకు అభినందనలు తెలిపిన నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్, స్థాయి సంఘం చైర్పర్సన్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరంలో జివిఎంసి కమీషనరు కేతన్ గార్గ్ లతో కలిసి స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు.ముందుగా నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులు నీలిమ కొణతాల, గంకల కవిత, దాడి వెంకట రామేశ్వరరావు, మొల్లి హేమలత, సేనాపతి వసంత, గేదల లావణ్య,

(తరువాయి 2వ పేజీలో)

## జోన్-3 టౌన్‌ప్లానింగ్ ఏసీపీ

- ప్లాన్ లేకుండానే పెంట్‌హౌస్‌కు అనుమతి
- అక్రమ నిర్మాణంపై రాజకీయ నాయకులకు జీవీఎంసీ దాసోహం
- జోన్ 3లో ఇబ్బడి ముబ్బడిగా అక్రమ కట్టడాలు
- అక్రమనిర్మాణాలకు అండగా టౌన్‌ప్లానింగ్ అధికారే రింగ్ మాస్టర్..!

# అవినీతికి అద్దం..!

- నీతులు చెప్పే కార్పొరేటరే పెంట్ హౌస్ నిర్మాణానికి సూత్రధారి!



6వ పేజీలో



## హత్య కేసులో సంచలన తీర్పు..!

జీవిత ఖైదు తో పాటు 3 లక్షల జరిమానా

2వ పేజీలో

## అనిశాకు చిక్కిన వీఆర్వో



● అవినీతికు మారుపేరు రెవెన్యూ

5వ పేజీలో

# నగరంలో ముఖ్య సమావేశాలకు ప్రధాన న్యాయమూర్తులు



విశాఖపట్నం : సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ : విశాఖలో జరిగే వివిధ కార్యక్రమాలలో పలువురు న్యాయమూర్తులు పాల్గొననున్నారు. వీరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జెకె మహేశ్వరి,సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పమిడిగంటం,సుప్రీంకోర్టు న్యాయమూర్తినరసింహ ఉన్నారు.శుక్రవారం ఉదయం 11-30 గంటలకు నోవోటల్ హెూటల్లో జరిగే దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2-30 గంటలకు నోవోటల్ హెూటల్లో జరిగే నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ సమావేశంలో పాల్గొంటారు. అలాగే ఉదయం 09-30 గంటలకు రాడిసన్ బ్లు లో జరిగే ఏసిఐఏఎం- ఎన్ఎల్ఐయూ ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్ లో కూడా పాల్గొంటారు. మధ్యాహ్నం 2:30 గంటలకు నోవోటల్ హెూటల్లో జరిగే ఎన్ సి ఎల్ టి సమావేశంలో పాల్గొంటారు.సాయంత్రం 4:00 గంటలకు దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ భవనాలు ,స్టాట్యూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా పాల్గొంటారు.సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు దామోదరం



సంజీవయ్య యూనివర్సిటీ ఎండోమెంట్ ఉపన్యాసం చేస్తారు.వీరితోపాటు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నైనాల జయసూర్య, జస్టిస్ రామకృష్ణ ప్రసాద్, జస్టిస్ రవి చీమలవాటి, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప్, జస్టిస్ రఘునందన రావు తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొంటారు.

# 2026 ఐఎఫ్ఆర్ నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలి

**●నగర పరిధిలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి ●సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమీక్షా**



**విశాఖసిటీ, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్:** 2026 ఫిబ్రవరి 15 నుంచి 20వరకు జరగనున్న ఐఎఫ్ఆర్ (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని గురువారం విశాఖపట్నం కలక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో కలక్టర్ హరింద్ర ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐ ఎఫ్ అర్ ప్రదర్శనకు ఇప్పటి నుంచే సంబంధిత పనులను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఐఎఫ్ఆర్ సమన్వయ కమిటీ సభ్యులైన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, డీసీపీ అజిత, కమాండర్ వై.కె. కిశోర్, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 - 20 వరకు ఐఎఫ్ఆర్ తో పాటు, మిలాన్ వేడుకలు కూడా జరుగుతాయని, దానికి సంబంధించిన ఏర్పాట్లు కూడా చేసుకోవాలని సూచించారు. రాష్ట్రపతి, దేశ ప్రధాని, ఇతర ప్రముఖులతో పాటు, సుమారు 135 దేశాల నుంచి ప్రతినిధులు ఐఎఫ్ఆర్ వేడుకల్లో భాగస్వామ్యం అవుతారని, కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎన్.హెచ్.ఏ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్ తదితర సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను నవంబర్ రెండో వారంలోపు పూర్తి చేయాలని నిర్దేశించారు. రోడ్లు, డ్రెయిన్లు, కాలువల ఆధునికీకరణ, ప్రస్తుతం పోర్టు రోడ్డులో మారుతీ జంక్షన్ వద్ద చేపడుతున్న వంతెన, కల్వర్టుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆయల్, గ్యాస్ పైప్ లైన్ల మార్పులు, కేబుళ్ల మార్పు, ఇతర ప్రక్రియలను ప్రణాళికాయుతంగా చేపట్టాలని చెప్పారు. భద్రతాపరమైన చర్యలు పకడ్బందీగా ఉండాలని, కేంద్ర సంస్థల ప్రతినిధులు, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని, ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సీపీ పేర్కొన్నారు.సమావేశంలో ఇండియన్ నేవీ, పోలీసు, ఎన్.హెచ్.ఎ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్ ప్రతినిధులతో పాటు, జిల్లా అధికారులు ఆదిశేషు, లక్ష్మణరావు, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

# 87వవార్డ్‌లో అన్నసమారాధన

గాజువాక , సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ : గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో వినాయకచవితి సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన మండపాల వద్ద గురువారం అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్ ) పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంచారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రజల్లో ఆధ్యాత్మిక భావం పెరిగిందని, భక్తిశ్రద్ధలతో చేస్తున్న మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన వారందరికీ ధన్యవాదములు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు.లక్కరాజు సోంబాబు. లక్కరాజు రామారావు. వార్డు మహిళా అధ్యక్షులు భాగ్యలక్ష్మి. మజ్జి దేవిశ్రీ. జనసేన నాయకులు కర్రీ బాబి. బలిరెడ్డి నాగేశ్వరరావు. కర్రీ జగదీష్. మజ్జి సునీల్. రమాదేవి మహిళా మండలి జగన్నాథం. రమాదేవి. రాము తదితరులు పాల్గొనడం జరిగింది

## జీవీఎంసీ స్థాయి సంఘంలో

# 194 పనులకు ఆమోదం

మొదటిపేజీ తరువాయి

మాదంశెట్టి చిన్నతల్లి, రాపర్తి త్రివేణివరప్రసాదరావు, మొల్లి ముత్యాలు, సాడి పద్మావతి లను నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ నగరాభివృద్ధి కొరకు స్థాయి సంఘానికి వచ్చిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చర్చించి చర్యలు తీసుకోవాలని వారు స్థాయి సంఘం సభ్యులకు తెలిపారు.

అనంతరం స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 198 అంశాలు పొందుపరచగా, స్థాయి సంఘం సభ్యులు వాటిని క్షుణ్ణంగా చర్చించిన పిదప 194 అంశాలు ఆమోదించగా 04 అంశాలు వాయిదా వేయడం జరిగిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి ఆశీల వసూళ్లు , షాప్ రూముల అద్దెలు పొడిగింపులు తదితర అంశాలను, ప్రజా ఆరోగ్య విభాగానికి, నీటి సరఫరా, ఇంజినీరు విభాగానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులకు, ఉద్యోగుల సర్వీస్ కు సంబంధించి అంశాలను కూడా ఆమోదించడం జరిగిందని చైర్ పర్సన్ తెలిపారు.ఈ సమావేశంలో ప్రధాన ఇంజినీరు పివివి సత్యనారాయణరాజు,ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి నరేష్ కుమార్, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి.రమణ, జోనల్ కమీషనర్లు, పర్యవేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయ వైద్యాధికార్లు, డిసిపిలు, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో సంచలన తీర్పు..!

## జీవిత ఖైదు తో పాటు 3 లక్షల జరిమానా



మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో

ఒక వ్యక్తి మెడపై కత్తితో పొడిచి హత్యాయత్నం చేసి, అతని మరణానికి కారణమైన ఘటనలో ఎడిజ్ కోర్టు సంచలన తీర్పు, నిందితుడికి కఠిన కారాగార జీవిత ఖైదు విధిస్తూ ,నష్ట పరిహారంగా బాధితుని కుటుంబానికి రూ.3,00,000/- జరిమానా ఇవ్వాలని తీర్పు వెలువరించిన న్యాయస్థానం. ఈ కేసు వివరాలు లోకి వెళ్తే 2016వ సం లో వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన హత్యాయత్నం కేసు పై ?ఫిర్యాదు నమోదు చేశారు. తన సోదరుడు కృష్ణను పాత కక్షల కారణంగా నిందితుడు దుర్గా రావు కత్తితో మెడకు పొడిచి హత్యాయత్నం చేశాడని, ఈ దాడిలో బాధితునికి తీవ్రమైన రక్తస్రావం అవ్వడం వలన వెంటనే కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించి, దుర్గా రావుపై చర్యలు తీసుకోవాలని బాధిత సోదరుడు ఫిర్యాదు చేశారు.

చికిత్స పొందుతున్న కృష్ణ నాలుగు రోజుల తరువాత తీవ్ర రక్తస్రావం కారణంగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని సోదరుడు ఫిర్యాదు ఆధారంగా క్రైమ్ నెం. 244/2016లో నమోదు చేసిన కేసులోని సెక్షన్ 307 (హత్యాయత్నం)ని సెక్షన్ 302 (హత్య)గా మార్చి కేసు విచారణ వేగవంతం చేశారు.విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో కోర్టు నిందితులపై గురువారం సంచలన తీర్పు వెలువరించేది. ఎడిజే కోర్టు జడ్జి సి.కే.గాయత్రీ దేవి కంచరపాలెం పోలీసు స్టేషన్, క్రైం నెం.244/2016,సెక్షన్ 302 ఐపీఎసి,సెక్షన్.235 (2) ఆఫ్ సీఆర్పీసి నందు నిందితుడు బురక దుర్గారావు నకు కఠిన కారాగార జీవిత ఖైదు మరియు నష్ట పరిహారంగా బాధితుని కుటుంబానికి రూ.3,00,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది న్యాయస్థానం.

# ఆటో బోల్తా ..విద్యార్థి మృతి

## విద్యార్థి బంధువుల ఆందోళన



అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :ఇంటి నుండి స్కూలుకి వెళ్తున్న విద్యార్థులు ఎక్కిన ఆటో - బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న బాలుడు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో గల రామాపురం దగ్గర చోటుచేసుకుంది. ఈ ప్రమాదంపై స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం కు చెందిన 9వ తరగతి చదువుతున్న ఆంటోనీ అశోక్(14) అతని చెల్లి తో కలిసి రోజు మాదిరిగానే ఆటోలో ప్రయాణిస్తుండగా రామాపురం నుండి కొత్తూరు వైపుగా వస్తున్న ఆటోకు అడ్డుగా రోడ్డుపై పందులు రావడంతో వాటిని తప్పించబోయిన ఆటో బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఆంటోనీ అశోక్ మృతి చెందాడు. అదే ఆటోలో ప్రయాణిస్తున్న అతను చెల్లికి గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. పందులు కారణంగా రోడ్డు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న మృతుని బంధువులు అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ వద్దకు చేరుకుని మృతదేహంతో కొత్తూరు బ్రిడ్జి వద్దకు చేరుకుని బాలుని మృతికి కారణమైన పందుల యజమానులపై చర్యలు తీసుకోవాలని అంటూ నినాదాలు చేస్తూ ట్రాఫిక్ ను స్తంభింప చేశారు . ఈ ప్రమాదానికి కారణమైన పందులు పెంపకం దారులను అరెస్టు చేయాలని ఈ ప్రాంతంలో పందులు నివారణకు చర్యలు తీసుకోవాలని అంటూ కృష్ణాపురం రామాపురం కాలనీ వాసులు రోడ్డుపై బయట నుంచి మృతదేహంతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంటనే పందులు పెంపకం దారులపై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని భవిష్యత్తులో పందులు కారణంగా మరో రోడ్డు ప్రమాదం జరగకుండా చూడాలని కోరుతూ ఆందోళన నిర్వహించారు.

# నరసన్నపేటలో కల్తీ పెట్రోల్ కలకలం...

- పలుమార్లు ఆరోపణలు అయినా పట్టించుకోరు..
- తూతూ మంత్రపు తనిఖీలతో చేతులు దులుపుకుంటున్న అధికారులు.
- లబోదిబోమంటున్న వినియోగదారులు..





**నరసన్నపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని కామేశ్వరి పెట్రోల్ బంక్ లో కల్తీ పెట్రోల్ అమ్ముతున్నారంటూ గురువారం సాయంత్రం వినియోగదారులు నిరసనకు దిగారు. గురువారం సాయంత్రం రెడ్డికిపేట గ్రామానికి చెందిన యువకులు తమ ద్విచక్ర వాహనంలో పెట్రోల్ కొట్టించగా ఆ వాహనం ముందు కదలకపోవడంతో ట్యాంక్ నుండి పెట్రోల్ ను తీసి పరిశీలించారు. పెట్రోల్లో నీరు కలవడం వల్లే బండి ఆగిపోయింది అంటూ, ఇంజన్ సీజ్ అయిందంటూ పెట్రోల్ బంక్ సిబ్బందిని ప్రశ్నించారు. యజమానిని ప్రశ్నించగా మీకు దిక్కు ఉన్నచోటకు చెప్పుకోండి అని అన్నట్లు వారు తెలియజేశారు. బంకు యజమాని నిర్లక్ష్యపు సమాధానం వల్ల వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్లే పెట్రోల్ లో కల్తీ జరుగుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**::ఈ పెట్రోల్ బంక్‌లో అంతే::**

ఈ పెట్రోల్ బంకు పై పలుమార్లు ఆరోపణలు వస్తున్నా కనీసం అధికారులు స్పందించడం లేదని స్థానికులు అంటున్నారు. గతంలో ఆర్డీవో పరిశీలనలో కూడా లోపాల ఉన్న విషయాన్ని గమనించి హెచ్చరించి వదిలేశారు. పెట్రోల్ డీజిల్ లో కల్తీ జరుగుతుందని అధికారులు చర్యలు చేపట్టాలని పలుమార్లు వినియోగదారులు ఆందోళన చేస్తున్నా.. అధికారుల్లో ఎటువంటి చలనము లేదని, నరసన్నపేట పట్టణంలోని పెట్రోల్ బంకులలో నాణ్యత, పరిమాణము, పరిశుభ్రతలో లోపాలు ఉన్నాయని ఇప్పటికైనా అధికారుల స్పందించాలని వినియోగదారుల విజ్ఞప్తి చేస్తున్నారు..

## ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు



**నరసన్నపేట, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్:** నరసన్నపేట మండలం రావులవలస ప్రాథమికోన్నత పాఠశాలలో టీచర్స్ డే వేడుకలు గురువారం నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా రావులవలస ప్రాథమిక పాఠశాలలో 6,7,8 తరగతుల విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు విద్యార్థులతో నిర్వహించబడిన ఈ సమావేశంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను గౌరవించి సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బమ్మిడి శ్రీరామమూర్తి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు టి. పద్మజ,ఎం. లక్ష్మీనారాయణ, కె.పావని, ఎం. రాంబాబు ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కోసమాలలో మ్యాజిక్ డ్రైయిన్ నిర్మాణం



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం కొత్త ఆలోచనతో మురుగు నీటి సమస్యకు చెక్ పెట్టేందుకు మ్యాజిక్ డ్రెయిన్ విధానం అమలు చేస్తుంది. శ్రీకాకుళం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద నాలుగు మండలాల్లో, నాలుగు గ్రామాలను ఎంపిక చేయగా అందులో మెలియాపుట్టి మండలంలోని కోసమాల గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ మ్యాజిక్ డ్రెయిన్లను నిర్మించనున్నారు.గురువారం కోసమాల గ్రామంలో మెయిన్ రోడ్డు వద్ద మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణానికి ఎంపీడీవో పి .నరసింహ ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ..కోసమాల గ్రామంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ మ్యాజిక్ డ్రెయిన్ గ్రామ పంచాయతీల్లో గేమ్‌ఛేంజర్ కానుందని అన్నారు. సాధారణంగా 100 మీటర్ల రోడ్డుకు డ్రెయిన్ నిర్మించడానికి రూ.4 లక్షలు ఖర్చైతే మ్యాజిక్ డ్రెయిన్ కేవలం 90 వేల రూపాయల్లో పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి టి.రవి,పంచాయతీ కార్యదర్శి గురువు రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నంబాల వెంకట్రావు, రాష్ట్ర గౌడ సంఘ డైరెక్టర్ భాస్కర్ గౌడ, టిడిపి నాయకులు సలాన వినోద్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు సోనాపురం సుబ్బారావు మాస్టారు, బొచ్చు వనజాక్షి, సోనాపురం కవిత,జనసేన నాయకులు పోతల తేజేశ్వరరావు,మాణిక్య శ్రీను, సోనాపురం జగదీష్, ఉపాధి సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోనూ అన్నదానం మిన్న

**అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్**



**గార, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** అన్ని దానాలలోనూ అన్నదానం మిన్న అని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మరియు గార మండలం వమరవెల్లి గ్రామం, బోరవానిపేట పంచాయతీ తాళ్లవలస గ్రామంలో గురువారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయన్నారు. ఆధ్యాత్మికతతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని చెప్పారు. యువత కలిసికట్టుగా ఉంటూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం అని చెప్పారు. గణపతి అంటే విఘ్నాలకు అధిపతి అని ఆ వినాయకుని పూజ ఘనంగా నిర్వహించుకోవడం ద్వారా ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని చెప్పారు. నియోజకవర్గంలో అనేకచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పేదలకు సంతృప్తికరమైన భోజనం అందజేయడం జరుగుతుందని వివరించారు. అందరూ కలిసికట్టుగా ఉంటూ మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి నగరంలో సౌభాగ్యమానం వెలసిల్లేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.




## కుల ధృవీకరణ పత్రాలు జారీలో జాగ్రత్తగా ఉండాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసినపుడు జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తహసీల్దార్లను ఆదేశించారు. శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్ కు సంబంధించి రెవెన్యూ అధికారులతో ఆయన వివిధ రెవెన్యూ సమస్యలపై గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు. లేదంటే భవిష్యత్తులోనైనా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. విఆర్ఓ స్థాయి సమస్యలు సక్రమంగా రిపోర్టు అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఉన్న భూ సమస్యలు, కోర్టు కేసులు, గ్రీవెన్స్, సర్వే, సర్టిఫికేట్ల జారీ, తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, డిప్యూటీ కలెక్టర్ జి. జయదేవి, కలెక్టరేట్ పరిపాలనాధికారి సూర్యనారాయణ, కలెక్టరేట్ ఆయా విభాగాల పర్యవేక్షులు, శ్రీకాకుళం డివిజన్ కు సంబంధించి తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, విఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## కురసాల కన్నబాబు తండ్రికి నివాళులర్పించిన కృష్ణ చైతన్య...



**నరసన్నపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** కాకినాడ పట్టణం వైద్య నగర్ రమణయ్య పేట స్వగృహం వద్ద ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు తండ్రి కీ.శే.కురసాల సత్యనారాయణ పెద్దకార్యం కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి నివాళులర్పించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ,ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి చింతు రాఘవ మండల బూత్ కమిటీ అధ్యక్షులు చింతాడ ఉమ మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలం జాతీయ రహదారి పెద్ద బమ్మిడి జంక్షన్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాధంలో గార మండలం శ్రీకూర్మం గ్రామానికి చెందిన జగిలింకి శ్రీనివాస్ (39) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మృతుడు పెద్ద బమ్మిడి వద్ద జాతీయ రహదారిలో నడుచుకుంటు వెలుతుండగా వెనుక నుంచి గుర్తు తెలియన లారీ ఢీ కొనడంతో అక్కడకక్కడే మృతి చెందాడు. మృతుడు గత కొన్ని నిమ్మడ పరిసర ప్రాంతాల్లోనే సంచరిస్తూ జీవిస్తూ ఉండేవాడు. మృతుడు తండ్రి అప్పన్న కొన్నేళ్ల కిందట నిమ్మాడ బాలుర వసతి గృహంలో కుక్ గా పనిచేస్తూ ఆ గ్రామంలోని నివాసం ఉండేవాడు. మృతుడు మానసిక వికలాంగుడు అవడంతో, తండ్రి అప్పన్న బదిలీపై వెళ్లిపోయినప్పటికీ నిమ్మాడ పరిసర ప్రాంతాల్లోనే జీవనం సాగించేవాడు. మృతుడు శ్రీనివాస్ మానసిక వికలాంగుడు అయినప్పటికీ అందరి తోనూ కలివిడిగా ఉండేవాడు. మరణ వార్త విన్న స్థానికులు శ్రీనివాస్ మృతి పట్ల దిగ్భ్రాంతికి గురయ్యారు. స్థానికులు సమాచారం మేరకు ప్రమాధానికి కారణమైన లారీని గుర్తించామని, ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు.






## విద్యార్థులకు కంటి తనిఖీలు



**బాడంగి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** స్థానిక జడ్పీ పాఠశాల లో గురువారం జిల్లా అందత్వ నివారణ సంస్థ విద్యార్థులలో దృష్టి సమస్యలను నివారించటంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు బాడంగి వైద్యశాలకు చెందిన ఆప్తాలమిక్ అసిస్టెంట్ బోనెల రమేష్, గిరిజ, స్క్రీనింగ్ నిర్వహించారు 390 మంది విద్యార్థులలో 15 మంది విద్యార్థులకు దృష్టి సమస్యలను ఉన్నట్లు గుర్తించారు వారికి త్వరలో ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఇంచార్జ్ హెచ్ఎం గోవిందరావు, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర,స్వచ్ఛంధ్రా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

– ఎమ్మెల్యే అతిథి విజయలక్ష్మి గజపతిరాజు – నగర పాలక సంస్థ కొనుగోలు చేసిన కొత్త వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు అన్నారు. గురువారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా కొను గోలు చేసిన పారిశుధ్య వాహనాలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఒక జెసిబి, 8 ట్రాక్టర్లు, రెండు తారస్ వాహనాలను ప్రారంభించి వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రా విధానానికి ప్రతి ఒక్కరు సహకరించాల న్నారు. విజన్ 2047 ద్వారా రాబోయే రోజుల్లో దేశంలోనే సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణలో రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలో నూతనంగా ప్రారంభిం చిన వాహనాల ద్వారా మరింత మెరుగైన పారిశుద్ధ్య విధానం అమల వుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పల్లి నల్లనయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, డీఈ శ్రీనివాసరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం హైవేలో ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం

**– జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడి**



**భోగాపురం, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** గత ఏడాదితో పోలిస్తే భోగాపురం హైవేలో ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని, ఎప్పటి కప్పుడు శాఖాపరమైన చర్యలతో పాటు సిబ్బంది పర్యవేక్షణ తోడైందన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా గురువారం భోగాపురం సర్కిల్ కార్యాలయానికి విచ్చేసిన ఎస్పి వకుల్ జిందల్ ముందుగా రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించారు. విమానాశ్రయం రావడంతో ఈ ప్రాంతంలో ఎక్కువగా సివిల్ కేసులు నమోదవుతున్నాయని, భూ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు ఆయా యజమానులు ఎలెర్ట్‌గా ఉండాలని సూచించారు. భోగాపురం వద్ద ఏర్పాటు చేసిన రెస్ట్ ఏరియాకు సంబంధించి దానిని ఏవిధంగా వినియోగం లోకి తీసుకురావాలనే ఆలోచన త్వరలో తీసుకుంటామన్నారు. ప్రమాదాలు జరుగుతున్న సర్వీస్ రహదారిలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన కూడళ్ళ వద్ద హైవే పెట్రోలింగ్, రోడ్ సేఫ్టీ వాహనాల గస్తీ ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సిఐ దుర్గాప్రసాద్‌తో పాటు ఎస్సైలు పాపారావు, సూర్యకుమారి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

## మరణానంతరం మరో ఇద్దరికీ చూపు



**చీపురుపల్లి సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ :** మరణానంతరం మరో ఇద్దరికీ చూపు ఇవ్వొచ్చని మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బీవి గోవిందరాజులు అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన బి.ఎస్. అప్పలనాయుడు (86) కళ్ళు దానం చెయ్యడంతో అతని కళ్ళు సజీవంగా ఉంటూ మరో ఇద్దరికీ చూపు వస్తుందని ఆయన చెప్పారు. నేత్రదానంపై గోవిందరాజులు మృతుడి కుటింబీకులకు అవగాహన కల్పించగా కుమార్తెలు రాజేశ్వరి, శ్రీదేవి, పద్మ, కుమారుడు భానుమూర్తి అంగీకరించారు. విజయ నగరం రెడ్ క్రాస్ టెక్నీషియన్ రమణ, సుధాకర్ నేత్రాలు సేకరించి ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి పంపించారు. నేత్రదానం చెయ్యడానికి అంగీకరించిన కుటుంబ సభ్యులుకు మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు అభినందించారు.

## సాయి చెంతన అన్నదానానికి కోట్ల ఆర్థిక సహకారం



**పూసపాటిరేగ, సెప్టెంబరు 04, మేజర్ న్యూస్ :** పలు ఆర్థిక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక చింతనే దైవంగా భావించే కోట్ల రఘు షిరిడి సాయి సన్నిధిలో సెప్టెంబర్‌లో ప్రతి గురువారం భక్తుల కోసం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి రూ.30వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి తన దాతృత్వాన్ని పరుగు చాటుకున్నారు. జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచ్ అయిన కోట్ల రఘు పుష్కరకాలంగా యువకుడిగా ఉన్నప్పుడు నుంచే సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మొదటగా తన స్వగ్రామ మైన కొవ్వాడలో తన సొంత ఆర్థిక నిధులతో ఇంటింటికోలాలను ఏర్పాటు చేసి సురక్షిత జలాలను అందిస్తూ అపర భగీరథుడిగా పేరు తెచ్చుకున్న కోట్ల తర్వాత తన పంచాయతీ కొవ్వాడ చుట్టూ తన సొంత నిధులైన రూ.2 కోట్లతో వ్యయంతో వివిధ గ్రామాలను కలుపుతూ 9 లింక్ రోడ్లను నిర్మించగా, తన సొంత పంచాయతీకి మూడు స్మశాన వాటికలను ఏర్పాటు చేశారు. మరోవైపు నెలిమర్ల నియోజకవర్గం యావత్తు దైవచింతనే పరమార్థంగా దేవాలయాల నిర్మాణాలకు లక్షలాది రూపాయలను ఆర్థిక సాయం చేస్తూ వస్తున్నారు. గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో 500 విగ్రహాలకు రూ.2వేల నుంచి రూ.5వేల వరకు ఆర్థిక సాయం చేస్తూ తన భక్తి భావాన్ని చాటుకుంటున్నారు. తాజాగా కందివలస లో ఉన్న మహిమాన్విత శిరిడి సాయి అన్నదానానికి గురువారం రూ.30వేలు ఆర్థిక సాయం చేశారు. ప్రీతి ఆట గురుపౌర్ణమి పర్వదినాన షిర్డీ సాయి ఆశ్రమానికి లక్ష వరకు విరాళాన్ని ఆనవాయితీగా అందిస్తున్న కోట్ల రఘు తాజాగా అన్నదాన వస్తు సామాగ్రికి రఘు అందిస్తున్న ఆర్థిక సాయం పుణ్యఫలంగా మారుతోందన్న ఆశాభావాన్ని సాయి గురు విజయరామయ్య వ్యక్తం చేశారు.

## పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ పథకం

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామ్ మల్లిక్ నాయుడు : లబ్ధిదారుకి చెక్కు అందజేత



**మెరకముడిదాం సెప్టెంబరు 4 మేజర్ న్యూస్ :** దీర్ఘకాల వ్యాధులతో బాధపడే పేదవర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవని వంటిదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, యువనేత కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. మెరకముడిదాం మండలం భీమవరం గ్రామానికి చెందిన బాంధపు అజయ్ కుమార్ కు గురువారం లక్షా 9వేల రూపాయల సీఎం ఆర్ ఎఫ్ చెక్కును ఆయన అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, పేదవారిని అన్నివిధాలా ఆదుకోవడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భవిష్యత్తులో అనారోగ్యంతో బాధపడే మరింతమంది పేదలకు సీఎంఅర్ఎఫ్ సాయం అందేలా కృషి చేస్తామని చెప్పారు. ఈదిశగా స్థానిక శాసనసభ్యులు కిమిడి వెంకట్రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని రామ్ మల్లిక్ నాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉత్తరావల్లి సింహాచలం, మీసాల తవిటినాయుడు, రౌతు కృష్ణ, సామంతుల రామస్వామి, దామోదల గౌరినాయుడు, ఎజ్జిపరపు రాము, జనసేన నాయకుడు పల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గురువును గౌరవించాలి



**రామద్రపురం మేజర్ న్యూస్ :** విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ జీవితవిలువులు నేర్పే ఉపాధ్యాయులను సమాజ ఎప్పుడు గౌరవించాలని నాయుడు వలస పాఠశాల ఇంగ్లీష్ బోధన పాఠశాల సహాయకులు జె సి రాజు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భసంగా హెచ్ఎమ్ వేణు ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వేణు, జెసి రాజు ,కృష్ణం నాయుడు, జగదీశ్వరి, రాజమ్మ, వెంకట రమణలను పట్టు కండువాలు, దుస్సాలువాలతో సత్కరించారు. మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్**



విజయనగరం, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్: జిల్లాలో వివిధ సంక్షేమ వసతి గృహాలకు సెప్టెంబరు నెలాఖరుకి మరుగు దొడ్ల సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో తమ ఛాంబర్‌లో గురువారం సమావేశమై, వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా సంక్షేమ హాస్టళ్లకు మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 15 సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లలో మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉందన్నారు. వీటిలో 11 హాస్టళ్లు గ్రామీణ ప్రాంతంలో ఉన్నాయని, వీటిలో మరుగుదొడ్లను ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా, పట్టణ ప్రాంత హాస్టళ్లలవ్ పబ్లిక్ హెల్త్ ద్వారా నిర్మించాలని ఆదేశించారు. బిసి సంక్షేమ శాఖ పరిధిలో 39 హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని అన్నారు. అన్ని హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని సెప్టెంబరు నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. వెంటనే ఏజెన్సీలను గుర్తించి నిర్మాణ పనులను అప్పగించాలని సూచించారు. గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని 149 హాస్టళ్లలో ఎన్నిచోట్ల మరుగుదొడ్లు అవసరం ఉన్నాయో గుర్తించేందుకు సర్వే పూర్తి చేయాలని సూచించారు. అక్కడి వెసులుబాటును బట్టి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎస్.కవిత, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారిణి అన్నపూర్ణ, బిసి సంక్షేమ శాఖాధికారిణి జ్యోతిశ్రీ, గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## ఇల్లు కూలిపోయిన బాధితులను ఆదుకోండి
### అంటూ అధికారులకు పలువురు అభ్యర్ధన



**మునగపాక, సెప్టెంబరు 4, మేజర్‌న్యూస్:** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో గల వాడ్రాపల్లి గ్రామంలో ఎల్లపు ఆదిలక్ష్మి కు చెందిన రేకుల ఇల్లు కూలిపోయిం ది. బాధితులు కడు బీద వారు కావడంతో వారిని ఆదుకోవాలంటూ పలు వురు ప్రభుత్వ అధికా రులకు, ధాతలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆదిలక్ష్మి నివసించే ఇల్లు పూర్తిగా శిథిలం కావడంతో ఇంట్లో గల వంట సామాగ్రి బట్టలు వంటి వస్తువులు పూర్తిగా పనికిరాకుండా పోవడంతో కట్టుబట్టలతో నిలిచిన ఆదిలక్ష్మిని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు. వాడ్రాపల్లెలో ఇల్లు కూలీన సంఘటన తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు బిజెపి ప్రధాన కార్యదర్శి బొడ్డు నాగేశ్వరరావు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి ఈ విషయమై ఎంపీ సీఎం రమేష్ ,ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ కు విషయం తెలిపి భావితురాలకి తగిన నష్టపరిహారం ఇచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. వాడ్రాపల్లిలో కూలిని పరిశీలించిన వారిలో జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మల్ల వరహా నరసింహారావు బిజెపి మండల నాయకులు మండల సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ యూరియా సక్రమంగా పంపిణీ



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** జిల్లాలో రైతులందరికీ యూరియా సక్రమంగా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. యూరియా సరఫరాపై దినపత్రికల్లో వచ్చిన వార్తలపై క్షేత్రస్థాయి విచారణ జరిపి నివేదిక అందజేయవలసిందిగా అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించినట్లు తెలిపారు. అధికారులు అందజేసిన నివేదిక ప్రకారం దేవరాపల్లి రైతు సేవా కేంద్రము దేవరాపల్లి-1 పరిదీలో వరి పంట వేసిన రైతుల జాబితాను తయారు చేసి సెప్టెంబరు 3వ తేదీన ఉ. 9.00 గంటల నుండి యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని రైతులందరికి తెలియచేయడం జరిగినదని, దీని ప్రకారము రైతు సేవా కేంద్రము దేవరాపల్లి-1 ఇంచార్జ్, ప్రక్క గ్రామ గ్రామ ఉద్యాన సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్ సమక్షములో యూరియా సరఫరా మొదలుపెట్టగా రైతులందరు ఒక్కసారిగా వచ్చి గుమిగూడటంతో వారిని వరుసలలో నిలుచుండబెట్టి యూరియా పంపిణీ చేయటం వలన ఆలస్యం జరిగిందని, తప్ప ఎటువంటి గొడవలు జరగలేదని తెలిపారు. మొత్తము 267 మంది రైతులకు 267 బస్తాలు సరఫరా చేయడం జరిగిందని, చిన్నచిన్న కమతాలు (16 నుండి 25 సెంట్లు) కావడము వలన ఎక్కువమంది రైతులు రావడము జరిగిందని తెలిపారు.దేవరాపల్లి మండలములో 3424 హెక్టార్ల వరి సాధారణ విస్తీర్ణానికి గాను ఇప్పటి వరకు 3811 హెక్టారులలో వరి నాట్లు వేయడం జరిగినది. దీనికి సంబందించి, 486 మెట్రిక్ టన్నుల యూరియాను సొసైటీలు మరియు రైతు సేవా కేంద్రాలు ద్వారా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి నుండి 15 రోజులవరకు అన్నీ రైతు సేవా కేంద్రాలు ప్రతీ దినము తెరచి ఉంచాలని మరియు గ్రామ వి ఆర్ ఒ , వి ఎ ఎ, మహిళా పోలీసు తప్పనిసరిగా సంబంధిత రైతు సేవా కేంద్రములో హాజరు కావాలని, యూరియా పంపిణీని సజావుగా చేయాలని అధికారులను ఆదేశించినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు

**- మెగా రక్తదాన శిబిరాలు ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న**

**- అయ్యన్న పిలుపుతో భారీగా తరలివచ్చిన రక్త దాతలు**



**నర్సీపట్నం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఘనంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు పండగ వాతావరణం లో అభిమానులు నాయకులు తరలిరాగా స్పీకర్ అయ్యన్న జన్మదినం మహా పండుగలా మారింది నర్సీపట్నం లో స్పీకర్ నివాసంలో గురువారం ఉదయం నిర్వహించబడ్డాయి. ఉదయం 7 గంటల నుంచే అభిమానులు, అధికారులు, నాయకులు తరలివచ్చి స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు పూలగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాలను ఉదయం 9 గంటలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. సెంట్రల్ ఆక్సిజన్ పనుల ప్రారంభానికి కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలుపుతూ వారితో ఫోటోలు దిగారు. అనంతరం నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీడియాతో మాట్లాడిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన పుట్టినరోజు సందర్భంగా నర్సీపట్నంలో మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ విశాఖపట్నం, నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్, అలాగే ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ వారు శిబిరాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అదేవిధంగా బొడ్డేపల్లి మార్కెట్ యార్డు వద్ద రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు కూడా శిబిరం ఏర్పాటు చేసినట్టు వివరించారు.

## 1046 యూనిట్లు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
### : స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్:** నా పుట్టినరోజు సందర్భంగా ఎవరూ ఊహించని విధంగా, ఇంతకుముందెన్నడూ లేని విధంగా 1046 యూనిట్ల రక్తదానం చేసిన నా అభిమానులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు నమస్కారాలు తెలియజేస్తున్నానని రక్తదానం. చేసిన మిమ్ములను నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను అని స్పీకర్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నర్సీపట్నం నియోజకవర్గంలో నుండి సహకరించిన గ్రామ, మండల నాయకులకు, మున్సిపాలిటీ వార్డు నాయకులకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## ఎర్రవరం గ్రామంలో మంచినీటి సమస్య

**- హ్యాండ్‌బోర్ మరమ్మత్తు చేయాలి**



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 4 మేజర్‌న్యూస్:** ఎర్రవరం గ్రామంలో పౌరులు మంచినీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పౌరులు హ్యాండ్‌బోర్ మరమ్మత్తు చేయమని పంచాయతీ సెక్రటరీ మరియు ఎం.డీ.ఓ.కి లేఖ సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి స్పందన రాలేదు. గ్రామస్తుల ఫిర్యాదు ప్రకారం, గతంలో వైసిపి ప్రభుత్వం ఈ బోర్‌ను తీసివేయడానికి ప్రయత్నించినప్పటికీ, సమస్యపై ఎటువంటి ప్రతిస్పందన కూడా తీసుకోలేదు. గ్రామస్థులు పరిస్థితి అత్యంత కష్టం అయ్యిందని, తక్షణ పరిష్కారం కోసం అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకు పట్టుబడిన విఆర్ఓ

**● రెవెన్యూలో అవినీతి తగ్గలేదనే దానికి నిదర్శనం**



**కశింకోట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఎన్ని మార్పులు తీసుకొచ్చిన అవినీతి తగ్గలేదనే విషయాన్ని మరో మారు భూమి నమోదుకు లంచం డిమాండ్ చేసి లంచం డబ్బులు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఆర్వోనే సాక్ష్యంగా నిలిచాడు. రెవెన్యూ శాఖలో ప్రతి పనికి లంచం డిమాండ్ చేసే కొందరు ఉన్నతాధికారులు తప్పించుకుంటుండగా కింద స్థాయి ఉద్యోగులైన వీఆర్వోలు, సర్వేయర్లు, ఆర్ఐలు తరచూ అవినీతి నివేదిక శాఖకు లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నారు. గురువారం కసింకోట మండలం నర్సింగబిల్లి చెందిన పూడి నాగేశ్వరరావు మరియు అతని అన్నకు వారసత్వంగా 2.10 సెంట్లు వ్యవసాయ భూమి వారి గ్రామంలో కుటుంబ పంపకాలలో వచ్చింది. వారికి వచ్చిన భూమిని రెవెన్యూ రికార్డుల్లో మ్యూ టేషన్ చేయవలసిందిగా దరఖాస్తు చేసుకోగా జె తుని గ్రేడ్ వన్ గ్రామ రెవెన్యూ అధికారి గన్నం రాజు శ్రీ సూర్య కృష్ణ పృధ్వి 20వేల రూపాయల లంచంగా డిమాండ్ చేయడంతో లంచం ఇవ్వడం ఇష్టం లేని పూడి నాగేశ్వరరావు విశాఖపట్నంలో గల ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా గురువారం వీఆర్వో పృధ్వి బాధితుల నుండి లంచం సొమ్ము తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో పనులకు లంచం అడిగే ఉద్యోగుల వివరాలను ఏసీబీ అధికారులకు తెలపాలని అంటూ టోల్ ఫ్రీ నెంబర్ 1064 లేదా ఏసీబీ మొబైల్ నెంబర్ 9440440057 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు కసింకోట మండలంలో జరిగిన ఏసీబీ దాడులలో డిఎస్పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది పాల్గొన్నారు. లంచం సొమ్ము తీసుకుంటూ పట్టుబడిన వీఆర్వో సూర్య కృష్ణ పృధ్విని అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.






# జోన్-3 టౌన్‌ప్లానింగ్‌ఏసీపీ అవినీతికి అద్దం

**●ప్లాన్ లేకుండానే పెంట్‌హౌస్‌కు అనుమతి**
**●అక్రమ నిర్మాణంపై రాజకీయ నాయకులకు జీవీఎంసీ దాసోహం**
**● జోన్3లో ఇబ్బడి ముబ్బడిగా అక్రమ కట్టడాలు**
**● అక్రమనిర్మాణాలకు అండగా టౌన్‌ప్లానింగ్ అధికారే రింగ్ మాస్టర్..! ● అపార్ట్మెంట్ ప్లాట్ ఓనర్స్ ఫిర్యాదులు పక్కన పెట్టిన టౌన్ ప్లానింగ్**

విశాఖ సిటీ, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్: మహా విశాఖ నగరపాలక సంస్థలో యెటువంటి అక్రమ కట్టడాలు లేకుండా ప్రజలు ప్రశాంతంగా,ఆనందంగా జీవించడానికి జీవన ప్రమాణాలను నెలకొల్పవలసిన అధికారులు ఇరుకు సందుల్లో కూడా బహుళ అంతస్తులకు అనుమతులు ఇవ్వడం పరిపాటి అయిపోయింది. ప్రజలు లక్షల రూపాయిలు వెచ్చించి కొనుగోలు చేసుకున్న అపార్ట్ మెంట్లుపైనా పెంట్ హౌస్ పేరుతో ఒనర్లతో సంబంధం లేకుండా జీవీఎంసీ అనుమతులు పొందకుండా బిల్డర్లు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అవినీతికి అలవాటుపడిన అధికార్లు ప్లాట్ ఓనర్స్ పిర్యాదులు చేసినా అటువైపు కన్నెత్తి చూడలేదు. అటువంటి కొవకు చెందినదే ఈ కథనం. గ్రేటర్ విశాఖపట్నం నగర పాలక సంస్థ ఎరియాలోచేరిన వాల్తేరు వార్డు, బ్లాకు నెంబరు 4,టౌన్ సర్వే నెంబరు 47/2ఎ/9ఎ లో చేరిన శివాజీపాలెంలో గల లక్ష్మినగర్ లే-అవుట్ దాఖలా ప్లాటు నెంబర్లు 104 మరియు 126లో భాగమైన 703.33చ.గ.లు విస్తీర్ణంగల స్థలం కలదు. పై స్థలంలో కుప్పిలి రమణి అనే బిల్డర్ కె.వి.ఎస్. రెసిడెన్సి పేరుతో అపార్ట్ మెంట్ నిర్మాణం కోసం బిఎ నెం.1086/3867 / బి/జెడ్2/ఎస్ఆర్కి/2020 ప్రకారం దరఖాస్తు చేసుకున్నారు. అనుమతులు మాట అటుంచి బిల్డింగ్ పూర్తికావడం బి ఎ నెంబర్ చూపించింది జీవీఎంసీ అనుమతులు కావాలంటే ప్లాన్ అప్రూవల్ ఆన్ లైన్లో చెక్ చేసుకోండి అని దబాయించి బిల్డర్ చెప్పడంతో నజంగానే అనుమతులు ఉండి ఉంటాయని ఆమాయక ప్రజలు లక్షలు ఖర్చు చేసి ప్లాట్స్ కొనేయడం,అమ్మేయడం జరిగిపోయింది. ప్లాట్స్ యజమానులంతా ఇండ్లలో దిగిపోయారు. ఎప్పటికీ అక్యూపెన్సి సర్టిఫికేట్ రాకపోవడంతో బిల్డర్ రమణి నీ నిలదీయగా ప్లాన్ అప్రూవల్ ఆగిపోయినట్లు బైటపడింది. ఇదే బిల్డింగ్ పై ప్లాట్ ఓనర్స్ తో కాని జీవీఎంసీ అదికారుల నుండి యెటువంటి అనుమతులు పొందకుండా ఐదు అంతస్థుల పైన మరో అంతస్తు వేసి పెంట్ హౌస్ నిర్మాణం చేస్తున్నాడు. ఏడాది క్రితం పెంట్ హౌస్ నిర్మాణం పై పిర్యాదు చేసిన ప్లాట్ ఓనర్స్ కు నిర్మాణం కాదు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ అని జివియంసి అధికారులు లిఖిత పూర్వకంగా ఎండార్స్ మెంట్ ఇచ్చారు. అలా ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ క్రింద నేడు పెంట్ హౌస్ నిర్మాణం జరుగుతోంది దాన్ని తొలగించండి టెర్రస్ స్వేచ్ఛను కల్పించండి అని ఫ్లాట్ ఓనర్స్ గత పదిహేను రోజులుగా పిజిఆర్ ఎస్ లో పిర్యాదు చేశారు. పిర్యాదు అందుకున్న జోన్ 3 అధికారులు అక్రమ నిర్మాణం తొలగించడానికి ప్రయత్నించగా స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడితో వెనుదిరిగారు. అప్పటి నుండి అక్రమ నిర్మాణం తొలగించాలని ప్లాట్ యజమానులు యెంత పట్టుపట్టినా మోరాయించిన మున్సి పాలిటీ బండిలా అధికారులు మోరాయించి కూర్చున్నారు. రాజకీయ నాయకుల వంక చెప్పి జోన్ 3 అధికారులు గట్టిగానే లంచాలు మెక్కి ఉంటారని అందుకే అక్రమ నిర్మాణం తొలగించడానికి సహచించడం లేదని యజమానులు చుట్టు ప్రక్కల ప్రజలు విమర్శలు చేస్తున్నారు.

### యజమానులకు కుచ్చు టోపీ

బిల్డర్ నిర్మాణ ప్లాన్ లో ఫ్లోర్ కి నాలుగు ప్లాట్స్ చూపించింది అచరణలో ఐదు ప్లాట్స్ నిర్మించి ఓనర్స్ కు రావలసిన అక్యూపెన్సిణి తగ్గించేశారు. డాక్యూ మెంట్ ప్రకారం కూడా అక్యూపెన్సి రాలేదని యజమానులు కుయ్యో మొర్రో అని ఏడుస్తున్నారు. ఎన్నిపోయినా టెర్రాస్ స్వేచ్ఛ కూడా లేకుండా బిల్డర్ తో పాటు జీవీయంసి అధికారులు కారణమౌతున్నారని వారు ఆవేదన చెందుతున్నారు.తమ సమస్యలకు కారణం తమ తెలివి తక్కువ తనంతో పాటు జోన్ 3 మధుసూదన్ అలసత్వం లంచగొండి తనమే కారణమని వారు వాపోతున్నారు.

### అక్రమ నిర్మాణం పై సేనాని ఒత్తిడి

నిరంతరం అక్రమాలపై ప్రెస్ మీట్లు పెట్టి పోరాటాలు చేసే సేనాని పెంట్ హౌస్ అక్రమకట్టడం సక్రమం చేయాలని జోనల్ అధికారులపై ఒత్తిడి చేయడం విశేషం. ప్రజల సమస్యపై లేని శ్రద్ధ బిల్డర్ పై ఎందుకని ప్రజల మదిలో మెదిలే ప్రశ్న.

# 10వ వార్డులో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ




ఆరిలోవ, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 10వ వార్డు ఆదర్శ్ నగర్ బూత్ నెంబర్ 79 లో గడప గడపకు బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలోవార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి కూటమి ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు, చేస్తున్న మోసాలు వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న అనేక నేరాలను కట్టడి చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందినది అని రాష్ట్రం లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు అయితే అడ్డులేకుండా పోయింది అని...కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళపై దాదాపు 300 అత్యాచారాలు జరిగాయని, అలాగే నిందితులు అత్యాచారం చేసి మహిళల, చిన్నారుల మృతదేహాలను కూడా కనిపించకుండా మాయం చేస్తున్నా కానీ మన మహిళా హెూం మంత్రి మాట్లాడితే అసలు రాష్ట్రంలో ఏమీ జరగనట్టు మీడియముందుకు వచ్చి జగన్ ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఇకనైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను కట్టడి చేయకపోతే మహిళలకు అండగా వైసీపీ పార్టీ రాష్ట్రంలో ఉన్న మహిళల తరపున పోరాటం చేయవలసి ఉంటుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి బోండా శ్రీనివాస్,మహిళా అధ్యక్షురాలు ఇట్ల వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కంట్రెడ్డి కన్నబాబు,యువజన అధ్యక్షుడు కంటుబోతు తులసీరామ్, బీసీసెల్ అధ్యక్షుడు కనకల కృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత టిడిపి మహిళను సత్కరించిన ఎమ్మెల్యే



ఆరిలోవ, సెప్టెంబర్4, మేజర్ న్యూస్ :విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు నాయకత్వంలో ఆరిలోవ ప్రాంతానికి చెందిన దళిత సీనియర్ టిడిపి నాయకురాలు రేఖాజ్యోతి కి ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్ పదవి లో నియమించిన సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ను స్థానిక ఎస్సీ నాయకులతో కలిసి రేఖ జ్యోతి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్చంతో ఆమెను సత్కరించారు. పార్టీ కి కష్టపడిన ప్రతి కార్యకర్త కు పార్టీ అధినేత న్యాయం చేస్తారని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసి రావు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, బుడుమూరి గోవింద్, 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, నల్లా ఈశ్వరరావు , తిమోతి, ధనల ఈశ్వరరావు, సర్వసిద్ధి, గోపి, శారోన్, సురేష్ ఎస్సీ నాయకులు పాల్గొని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, యువ నాయకులు, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐ,టి, శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కి, విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్, వెలగపూడి రామకృష్ణ బాబు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఏయూ ప్రతిష్టను కాపాడండి

### ఉత్తరాంధ్ర విద్యార్థి సేన



ప్రొఫెసర్ ఆచార్య కే రాంబాబును ఆయన చాంబర్ లో ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, సీనియర్ ప్రొఫెసర్ కే రాంబాబును రిజిస్ట్రార్ గా నియమించడం అభినందనీయమన్నారు .ఎంతో మంది దేశం గర్వించదగ్గ మేధావులు వీసీ లుగా రిజిస్ట్రార్లు గా పరిపాలించి మన ఏయూ ని విద్యాపరంగా, పాలనాపరంగా దేశంలోనే ఉన్నత స్థానంలో నిలబెట్టి గర్వించదగ్గ స్థాయికి తీసుకువచ్చారని, గత ఐదు సంవత్సరాల కాలంలో పాలకుల స్వార్థం నిర్లక్ష్యం కారణంగా విశ్వవిద్యాలయ ప్రతిష్ట మసకబారిందని, విద్యాభివృద్ధిపరంగా పాలనాపరంగా చాలా వెనుకబడిపో యిందని, గత ఐదు సంవత్సరాలుగా విపరీత రాజకీయ జోక్యంతో మన ఏయూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, కొన్ని విభాగాలు మూసివేశారని మరికొన్ని మూసివేసే దిశగా ఉన్నాయని, అధ్యాపకుల కొరతతో ఏయు కొట్టుమిట్టాడుతుందని, గత పాలకుల ఏకపక్ష మరియు తప్పుడు నిర్ణయాలతో ఏయూ అతలాకుతలమైందని ఆరోపిస్తూ, ఇప్పటికైనా తగిన చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా అధ్యాపక నియామకాలు జరిపి, విద్యాభివృద్ధికి, పారదర్శకమైన పరిపాలనకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. , సరైన ప్రణాళికతో, అవినీతిరహిత, పారదర్శక పరిపాలనతో ముందుకు వెళితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి, డాక్టర్ అల్లాడి వీర భద్ర రావు, డాక్టర్ దంతేశ్వర పట్నాయక్, డాక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక సదుపాయాలకు కృషి



గాజువాక , సెప్టెంబర్ 4 , గాజువాక జోన్ పరిధి 72 వ వార్డు పరిధిలో మౌళిక సౌకర్యాలు కల్పన కోసం పూర్తి స్థాయిలో కృషి చేయడం జరిగిందని వార్డు కార్పొరేటర్ ఏ.జె. స్టాలిన్ తెలిపారు . గురువారం వార్డు పరిధి లోని చైతన్య నగర్ , ఎంప్లాయిస్ కాలనీ లో హైమాస్ట్ లైట్లను స్టాలిన్ ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడు తూ 72 వ వార్డు లో మౌళిక సౌకర్యాలు తో పాటు వార్డు ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించడం జరిగిందని అన్నారు. కోట్లాది జీవీఎంసీ నిధులతో సి. సి. రోడ్లు , బి. టి రోడ్లు , పార్కులు అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో వార్డు టీడీపీ అధ్యక్షులు ఎ. లక్ష్మణ రావు , దాసరి విజయ సాయి, జె. వీరయ్య , ప్రభుకుమార్ , కన్నా రావు , ఎస్.వి.సుబ్బారావు . మణి , సిపిఐ కార్యదర్శి జి. ఆనంద్ , కె. అప్పా రావు , పి. భారతి , పార్వతి తదితరులు పాల్గొన్నారు.



# రైతే రాష్ట్రానికి వెన్నుముక

## పీఏసీఎస్ చైర్మన్లకు గంటా సూచన

ఆనందపురం, సెప్టెంబర్ 4 (మేజర్‌న్యూస్) : పదవులకు వన్నె తెచ్చేలా రైతుకు అండగా నిలబడి మేలు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురంలో ముందుగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నూతన బ్రాంచ్ ను గురువారం ప్రారంభించిన అనంతరం కొత్తగా నియమితులైన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల చైర్మన్లు, డైరక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టేది రైతన్నేనని రైతుకు ఆర్ధిక సాయం అందించడం ప్రభుత్వానికి భారం కాదు బాధ్యత అన్నారు. ఆర్థికంగా ఆదుకుంటూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రైతు కుటుంబాల్లో పెద్దన్న పాత్ర పోషించాలని సూచించారు. రైతుకు సేవ చేసే అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, రైతులు సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు విడతల్లో రైతులకు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నామని, మొదటి విడతగా రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ఎరువుల లభ్యత విషయంలో ప్రభుత్వంపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎరువుల షాపుల వద్ద లాఠీఛార్జ్ చేయించిన సంగతి మర్చిపోయి, విమర్శలు చేయడం గురివింద చందాన్ని గుర్తు చేస్తుందన్నారు. మామిడి, పొగాకు గిట్టుబాటు ధరల విషయాలను రాజకీయం చేయాలని చూసిన జగన్మోహన్ రెడ్డి అభాసుపాలయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండల కార్యదర్శి డాక్టర్ సందీప్ పంచకర్ల డి సి ఓ ప్రవీణ్, ఎల్ డి ఎం శ్రీనివాస్, డిప్యూటీ రిజిస్టర్ కిరణ్ కుమారి, విశాఖ బ్యాంక్ ప్రధాన కార్య నిర్వహణ అధికారి డి.వి.ఎస్ .వర్మ, డిసిసిబి అన్నపూర్ణ, శ్రీనివాసరావు, డీజీఎం లు అశోక్ కుమార్ ,అప్పలరాజు, ఐటీ డిపార్ట్మెంట్ ఏపీ సి ఓ బి డిపి డం మోహన్ కృష్ణ, శౌంర్యం. పిఎసిఎస్ చైర్మన్ గండ్రెడ్డి .సోంబాబు, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, ఆనందపురం పిఎస్ఎస్ చైర్మన్ పాండ్రంకి అప్పలరాజు, భీమిలి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, శ్రీనుబాబు, కృష్ణయ్య, చిక్కాల విజయ్ బాబు, మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, కోరుకొండ మూర్తి, గోవింద్, శివకృష్ణ, డాక్టర్ పి సన్యాసిరావు, సర్పంచ్. బి.ఆర్.బి. నాయుడు, తాట్రాజు అప్పారావు, తదితర కూటమి నాయకులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# వేములవలస పిఎస్సి చైర్మన్‌గా రౌతు నాగరాజు ప్రమాణ స్వీకారం

ఆనందపురం, సెప్టెంబర్ 4 (మేజర్‌న్యూస్) : ఆనందపురం మండలం బీపీ కల్లాలు గ్రామానికి చెందిన రైతు కుటుంబం నుంచి ఎదిగి, పదేళ్ల పాటు జనసేన పార్టీ కోసం కష్టపడి పని చేసిన జనసేన సాధారణ కార్యకర్త రౌతు.నాగరాజు వేములవలస పిఎస్సి చైర్మన్‌గా ఎన్నికై గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.వేములవలసలో 25 సంవత్సరాలుగా స్థానికులకు మాత్రమే పరిమితమైన చైర్మన్ పదవిని ఈసారి పార్టీపై విశ్వాసం ఉంచిన రౌతు నాగరాజు సాధించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ చక్కటి అవకాశం కల్పించిన,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్,కు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు కు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు పంచకర్ల సందీప్,శ్రీనుబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతు కుటుంబం నుంచే వచ్చాను, రైతుల సమస్యలు బాగా తెలుసు. అందువల్ల ప్రతి రైతుకు అందుబాటులో ఉంటాననీ. నా పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి రైతులకు సహాయపడతాను" అని నాగరాజు, బ్యాంక్ అభివృద్ధికి రైతు సమస్యలు పరిష్కారం చేస్తామనిహామీ



ఇచ్చారు.అదేవిధంగా తన ఎన్నికలో వెన్నంటి నడిచిన జిల్లా, మండల, గ్రామ నాయకులు కు ధన్యవాదాలు తెలిపారు.

## మెస్సర్స్ అల్ట్రా వాష్‌టెక్స్ కంపెనీలో
# కొత్త స్టీమ్ బాయిలర్‌ను ప్రారంభించిన డి.ఆర్.ఎం



విశాఖపట్నం,సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ : గాజువాకలోని ఇండస్ట్రియల్ ఏరియాలోని మెస్సర్స్ అల్ట్రా వాష్‌టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని కొత్త స్టీమ్ బాయిలర్‌ను వాల్తేర్ డివిజన్ ఈస్ట్ కోస్ట్ రైల్వేస్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా అధికారికంగా ప్రారంభించారు. అనంతరం మెస్సర్స్ అల్ట్రా వాష్‌టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీనిలో వాషింగ్ ఫెసిలిటీలో బెడ్ షీట్ క్యాలెండరింగ్ , ఫోల్డింగ్ మెషిన్, వాషర్ ఎక్స్‌ట్రాక్టర్స్ వంటి అధునాతన యంత్రాలను చూశారు. ప్రతి షిఫ్ట్‌కు 7.5 టన్నుల లాండ్రీని ప్రాసెస్ చేయగల సామర్థ్యం ఉన్న ఈ అద్భుతమైన, భారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినందుకు అల్ట్రా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సి.ఎం.డి ఎల్. జి. త్రినాధ రావు, డైరెక్టర్ ఎల్.సాయి వందనను డి.ఆర్.ఎం. ప్రశంసించారు.గత 14 సంవత్సరాలుగా, మెస్సర్స్ అల్ట్రా వాష్‌టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ లాండ్రీ, డ్రై క్లీనింగ్ పరిశ్రమలో పనిచేస్తోంది, విశాఖపట్నం ప్రాంతంలోని భారతీయ రైల్వేలతో సహా వివిధ రంగాలకు సేవలు అందిస్తోంది. ఈ పరిశ్రమలో ఒక విలక్షణమైన బ్రాండ్, ట్రేడ్‌మార్క్‌గా మారడానికి కంపెనీ సంవత్సరాలుగా అద్భుతమైన ఖ్యాతిని అభివృద్ధి చేసుకుందని ఈ సందర్భంగా కంపెనీ మేనేజర్ అనిల్ కుమార్ తెలిపారు.





# వైఎస్ఆర్‌నగర్లో భారీ అన్న సమారాధన



మధురవాడ, సెప్టెంబర్ 4 (మేజర్‌న్యూస్) : వినాయక నవరాత్రి ఉత్సవాలలో బాగంగా వైఎస్సార్ కాలనీలో గురువారం భారీ అన్న సమారాధన కార్యక్రమాలునిర్వహించారు. ఉత్సవాలలో బాగంగా వైఎస్సార్ కాలనీలో వైఎస్సార్ నగర్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహిస్తున్నారు.ఇందులో బాగంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పీఎం పాలెం పోలీసు స్టేషన్ సీఐ బాలకృష్ణ, ఎస్ఐ బాస్కరరావులు భక్తులకు అన్నం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాలనీ పరిసర ప్రాంతాలు అయిన శివశక్తినగర్, వికలాంగుల కాలనీ, డ్రైవర్స్ కాలనీ, మారికవలస ప్రాంతాలకు చెందిన సుమారు 3వేలు మంది భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇందులో కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన పిల్లా యోగేశ్వరరావు, బాగాది లక్ష్మణ, కమిటి సభ్యులు, యువత , భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అన్నదానం



ఆరిలోవ, ఆగస్టు4, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 13 వ వార్డు లో గల రామాలయంలో భీ శెట్టి గంగాధర్, సరోజినీ దంపతుల ఆర్థిక సాయంతో గురువారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు పి ఐ బాలరాజు మాట్లాడుతూ ప్రతివారం భక్తులు ఆర్థిక సాయం అందించడం ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. గురువారం అన్నదాన కార్యక్రమాని కి సుమారు 210 మంది భక్తులు సాయి బాబా ప్రసాదాన్ని స్వీకరించినట్లు తెలిపారు. బిశెట్టి గంగాధర్, సరోజినీ దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్లవేళలా బాబా ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులకు ఉండాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిమ్మిటి కిరణ్, కార్యదర్శి పి. మహేష్, హెడ్ కమిటీ కూరాకుల కనక రాజు, కమిటీ సభ్య పిల్లా ఆదిత్య కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఒ. గురుమూర్తి, ముఖ్యసలహా దారులు వద్దాది భాస్కర్ రావు, బూసి వరలక్ష్మి వేగి భాగ్యం చింతాడ రత్నం కె లక్ష్మి దాకారపు లక్ష్మి జంధ్యం కనకమహాలక్ష్మి వై మాధురి, సాయి సేవకులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## 75వ వార్డులో పునరుద్ధరించిన ట్రాన్స్ఫార్మర్



పెద గంట్యాడ, ఆగస్టు4, మేజర్ న్యూస్ : బుధవారం పడిన పిడుగుపాటుకు నెల్లిముక్కు స్టేజి వెనుక ట్రాన్స్ఫార్మర్ రిపేర్ అవడం వలన విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న వెంటనే 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పూర్తి చేయడం జరిగింది.ఈ సందర్భములో కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ ఇంకా ఎక్కడైనా విద్యుత్ సరఫరా విషయములో సమస్యలు ఉంటే కార్పొరేటర్ కార్యాలయములో తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




## కుంకుమ పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 4 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం కొండవీధిలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు గురువారం కుంకుమ పూజ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి దంపతులు పాల్గొన్నారు. వినాయకుని నవరాత్రి ఉత్సవాల్లో కుంకుమ పూజ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కుంకుమ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులతో కలిసి కొండవీధికి చెందిన పలువురు దంపతులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు, టిడిపి నాయకులు రాజేష్, రామారావు, లోవరాజు, మనోహర్, కొండవీధీ ఉత్సవ కమిటీ సభ్యులు గూనగంజి కృష్ణ, నిమ్మక దుర్గాప్రసాదరావు,యువత పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చూడాలి

**– జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్.పద్మావతి**



**సీతానగరం, సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ :** ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి అన్నారు. ఈ మేరకు మండలంలో పెదఅంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అన్ని రకముల ఓపి రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో ఆమె మాట్లా డుతూ గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అబా ఐడి క్రియేట్ చేయాలని సూచించారు, అనమియ యాక్షన్ కమిటీ లో భాగంగా రక్తం తక్కువగా ఉన్న గర్భిణీలకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచనలు ఇచ్చారు, గర్భిణీ లలో ఎనీమియా కేసులు తగ్గుటకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో సిబ్బందికి తగు సూచనలు సలాహాలు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో వైద్య అధికారి డాక్టర్ రమ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్య వ్యవసాయాన్ని పరిశీలించిన అంతర రాష్ట్ర డీఎస్సీ ఎన్జీవో బృందం



**పాచిపెంట, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** ప్రకృతి సేద్యం వలన లాభాలు, అంతర పంటల వలన కలిగే ఫలితాలను తెలుసుకోవడం కోసం మహారాష్ట్ర, చతిస్ ఘడ్, మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్ రాష్ట్రాలు నుండి 16 మంది సభ్యులతో కూడిన డీఎస్సీ ఎన్జీవో బృందం పాచిపెంట మండలంలోని గురువారం పర్యటించింది. ఈ సందర్భంగా అమ్మ వలస, కర్రివలస గ్రామాలలో అమలవుతున్న ప్రకృతి సేద్య వ్యవసాయ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా రైతులు ఆల్తి సరస్వతమ్మ, లండ సుమలత లతో మాట్లాడి ప్రకృతి సేద్య అనుభవాలను తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ప్రకృతి సేద్యం చేస్తున్నామని ముఖ్యంగా ప్రకృతి సేద్యంలో మొక్కజొన్న మరియు పత్తి పంటలలో ఆకుకూరలు, చోడి, వేరుశనగ, మినుములు వంటివి అంతర పంటలు వేసి కంది, ఆముదం గట్ల మీద నాటుకోవడం వలన ప్రధాన పంటకు కావలసిన పెట్టుబడి అంతర పంటల ద్వారా సంపాదించవచ్చునిని అన్నారు.

గత సంవత్సరం 15 వేల రూపాయలకు పైగా అదనపు ఆదాయాన్ని పొందామని వివరించారు. ఈ సందర్భంగా ప్రకృతి సేద్య రీజనల్ ట్రైనింగ్ ఆఫీసర్ హేమ సుందర్ మాట్లాడుతూ ఏక పంట విధానాన్ని దీనివలన నేల లోపల బయట జీవ వైవిద్యం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రకృతి సేద్యంలో నవధాన్యాలు కీలకమని పశువుల పెంట కనీసం 10 టన్నులు వేసుకోవాలని తదుపరి జీవామృతాలు కషాయాలు తయారు చేసుకుని వాడుకుంటే రసాయన ఎరువులు, పురుగుమందులపై ఆధారపడాల్సిన అవసరం లేదని రైతులు బృంద సభ్యులకు వివరించారు. ప్రకృతి సేద్య జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ పురుగులు తెగుళ్ల నివారణకు నీమాస్త్రం, పంచ పత్ర కషాయం దశపర్ని వంటి ఉపయోగపడతాయని అన్నారు. జిల్లేడు కషాయం పిచికారి చేసుకుంటే జిల్లేడులో ఉన్నటువంటి పోషకాలు పంటల ఎదుగుదలకు ఎంతో ఉపయోగ పడతాయని, వరి, పత్తి పంటలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. జిగురు ఆటలను ఏర్పాటు చేయడం ద్వారా పత్తి పంటలో ఉన్న రసం పీల్చు పురుగులను నివారించవచ్చని తెలిపారు. అనంతరం జీవామృతం తయారీ జిల్లేడు కషాయం తయారీ లను బృంద సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మరియు ఎంఎస్ఎఫ్ దేవి ప్రసాద్, ప్రకృతి సేద్య ఎంటీ, సిఅర్పి మరియు ఐసిఆర్పీలు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



**– ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్**

**సీతంపేట సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ :** ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. గురువారం ఆయన సీతంపేట మండలం పూతిక వలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాకారం చేసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని చదవాలని సూచించారు. పాఠ్యంశాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెట్టాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.

వసతి గృహంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో కలసి భోజనం చేశారు. అనంతరం సీతంపేట మండలం గూడంగి కాలనీలో నిర్మిస్తున్న మల్టీపర్పస్ సెంటర్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ భవన నిర్మాణంలో నాణ్యత లోపించకూడదని అన్నారు. పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ డి ఈ ఈ నాగభూషణం కు ఆదేశించారు.ఎపి ఓ జి చిన్నబాబు, పాఠశాల హెచ్ ఎం శారద తదితరులు పాల్గొన్నారు.

## సత్వర గుర్తింపుతో క్యాన్సర్ నుండి నిరోధించవచ్చు : డిఎంహెచ్ఓ డా.భాస్కరరావు



**పార్వతీపురం,సెప్టెంబర్,04, మేజర్ న్యూస్ :** సత్వర గుర్తింపుతో క్యాన్సర్ బారి నుండి తప్పించవచ్చని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు. ఎన్.సి.డి4.0లో బాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పై సిహెచ్ఓ,ఏఎన్ఎమ్‌లకు ఎన్సిడి పిఓ డాక్టర్ జగన్ మోహన్ ఆధ్వర్యంలో ఎన్జీఓ హోంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గైన కాలజిస్ట్, డెంటల్ వైద్యులు క్యాన్సర్ స్క్రీనింగ్‌పై పవర్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ అందించారు. శిక్షణా కార్య క్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లా డుతూ క్యాన్సర్ లో ముఖ్యంగా నోటి, రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌లు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, క్షేత్ర స్థాయిలోనే సకాలంలో గుర్తించి,సరైన చికిత్స అందిస్తే,వ్యాధి తీవ్రత కాకుండా ఉంటుందన్నారు. మూడు రకాల క్యాన్సర్లను వైద్య తనిఖీలు,పరీక్షలతో అనుమానిత లక్షణాలను వైద్య సిబ్బంది ఎలా గుర్తించాలో వివరించారు.







## పెద్దూరులో ఘనంగా నిమజ్జనం కార్యక్రమం



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో భాగముగా గణనాధుని నిమజ్జనం కార్యక్రమ మును గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈమేరకు గ్రామంలోని బీసీ కాలనీలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయు డు, గొంగాడ తిరుపతిరావు, మర్రాపు శ్రీనివాసరావు,మర్రాపు కృష్ణ, బొబ్బిలి వెంకటదామోదరరావు, గంట సింహాచలంనాయుడు, లచ్చిపతుల ఉమ, కొత్తకోట గణపతి, ఎస్ శ్రీనివాస్, మర్రాపు సూరపు నాయుడు, డోకుల సత్యనారాయణ, తెర్లి నవీన్, డోకుల తిరుపతి, వెంప టాపు సింహాచలం తదితరుల ఆధ్వ ర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు.వినా యక చవితి మహోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.వినాయక నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆయా వీధులలో మేళ తాళాలతో తిరువీధి మహోత్సవము ఘనంగా జరిగింది.తిరువీధి మహో త్సవం సందర్భంగా ఘణనాధునికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీసీ కాలనీలో నిర్వహించిన వినా యక చవితి ఉత్సవాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. తిరువీధి మహోత్సవ కార్యక్రమం అనంతరం గ్రామం సమీపంలోని చెరువులో ఘనంగా నిమజ్జనం కార్యక్రమంను నిర్వహించారు.

# అనంత పద్మనాభస్వామి వ్రతంబిఅనంత ఐశ్వర్యం





## బ్రహ్మశ్రీ జ్యోతిష్య రత్న వేమకోటి శర్మ ప్రవచనం

**తెర్లాం సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ :** ఈనెల ఆరవ తేదీన శనివారం రోజు భాద్రపదశుద్ధ చతుర్దశి నాడు వచ్చింది. అనంత పద్మనాభ వ్రతం అనంత ఐశ్వర్యాన్ని ఇస్తుందని బ్రహ్మశ్రీ జ్యోతిషరత్న వేమకోటి సుబ్బలక్ష్మి నరసింహ శర్మ యాజి వారు ప్రవచనం చేశారు. గురువారం స్థానిక కళ్యాణమండపంలో జరిగిన ప్రవచన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల సంపదలు కార్యసిద్ధి నెరవేర్చగలిగే ఈ పద్మనాభ స్వామి వ్రతాన్ని ప్రతి ఒక్కరు ఆచరిస్తే సర్వం యోగిస్తుందన్నారు తద్వారా యోగ ఫలితం బాగుంటుందని అందుకు ఉదాహరణగా చరిత్ర ఒక సత్యాన్ని చెబుతూ ఉందని ఆయన తెలిపారు. పూర్వం ఈ వ్రతాన్ని అగస్త్యుడు జనకుడు ధర్మరాజు ఈ వ్రతాన్ని ఆచరించడం వలన సకల సంపదలు కార్యసిద్ధి పొందినట్లు తెలియజేశారు. అసలు అనంతుడంటే ఎవరు అంతము లేని వాడు పరమాత్ముడు సాక్షాత్తు విష్ణుమూర్తి శ్రీమన్నా నారాయణ డు అనంత పద్మనాభ నామాలతో పూజిస్తామన్నారు. పూజా విధానం: పూజను మధ్యాహ్నం చేయాలి 14 దర్భగడ్డి పరకలతో ఏడు తలల ఆదిశేషు సర్ప ఆకారాన్ని తయారుచేసి పూజ గదిలో అలంకరించి దానిపై లక్ష్మీనారాయణ వెండి లేదా బంగార ప్రతిమను లేదా ఎర్రనీ పూలతో పూజించాలి అన్నారు. 14 ఎర్రనీ దారముతో 14 ముడుపులు చేసి తోరణాలు చేసి వాటిని పూజించి ధరించాలన్నారు. యమునా జలాల ఆవాహనం : ఈ పూజతో ముఖ్యంగా ఆవాహన చేస్తారు ఎందుకంటే సాక్షాత్ శ్రీమన్నారాయణ కి అవతారమైన శ్రీకృష్ణ పరమాత్మ జన్మించిన వెంటనే యమునా నది దాటి రేపల్లెకు చేరినట్టు యమునా రాసలీలలు జరిపినట్టు తెలుస్తోంది .అందుకేనేమో శ్రీమహావిష్ణువు ఇష్టమైన యమునా జలాలను ఆవాహన చేసి అనంత పద్మనాభ స్వామికి అర్చన అభిషేకం చేయాలన్నారు. 14 సంఖ్య ప్రాధాన్యత సంఖ్యాశాస్త్ర ప్రకారం 1 వ సంఖ్యా సృష్టికర్త అయిన అనంతనికి సంకేతం 4 వ సంఖ్య ఆదిశేషు( సర్పపానికి సంభవించింది). అని అన్నారు.

అట్లాగే చతుర్దశ భువన భాండారం 14 లోకములకు అధిపతి అయిన శ్రీ మన్నా నారాయణుడు అనంత పద్మనాభుడు చతుర్దశి 14 సంఖ్య ఈ వ్రతం 14 సంవత్సరాలు చేసిన వారికి అన్ని యోగాలతో పాటు మోక్షం కూడా కలుగుతుందన్నారు. తిరువనంతపురంలో అనంత పద్మనాభ స్వామి ఆలయం : ఇది ప్రపంచంలోకెల్లా అత్యంత ధనికమైన ఆలయంగా ప్రసిద్ధికెక్కిందన్నారు. స్వామి ఐదు గదులలో ఉన్న రత్న బాండారం వజ్ర వైడూర్యాలు విలువను లెక్క కట్టలేక పోయారని ఆరవ గది తెరవలేదని అత్యంత సంపన్న అయినవాడు అనంతుడని ఆయన కొనియాడారు. వ్రత ఆచరణ ప్రయోజనాలు : ఈ వ్రతాన్ని మీ ఇంటి పురోహితుడు చెప్పినట్లే చేసుకోవాలని వ్రతకల్పములోని ఈ కథను వినాలన్నారు. స్వామికి ఇష్టమైన 14 జతలు అప్పాలు బూరెలు బూందీ పాయసం పాలు కోవా నైవేద్యంగా పెట్టాలన్నారు పూజ అయిన తర్వాత ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలుగుతారని ఆయన వివరించారు. అనంతడు అత్యంత సంపన్నుడు ఈ అనంత పద్మనాభ నీ ఎవరైతే కొలుస్తారో వారికి అనంతమైన ఐశ్వర్యంతో పాటు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కల్పిస్తారని తద్వారా సౌభాగ్యాన్ని ప్రసాదించే వ్రతాన్ని అందరూ ఆచరించాలని సనాతన ధర్మాన్ని కాపాడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల వేద పురోహితులు పండితులు పామరులు పాల్గొన్నారు.

# సూపర్ స్కూల్గా జమ్మదేవి పేట మహాత్మా జ్యోతి బా పూలే బాలి కల పాఠశాల

**లక్క వరపు కోట, సెప్టెంబర్ 4 (మేజర్ న్యూస్) :** మండలంలోని జమ్మదేవి దేవి పేట గ్రామ కేంద్రంగా నడప బడుతున్న కొత్తవలస మహాత్మా జ్యోతి బా పూలే బిసి బాలికల పాఠశాల విజయనగరం జిల్లా ఎంజేపీ సొసైటీ లో జరిగే అన్ని కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని అన్ని ప్రాజెక్ట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కారణంగా ఈ పాఠశాల ను సూపర్ స్కూల్ గా గుర్తిస్తూ అవార్డును పాఠశాల స్టేట్ సెక్రటరీ మాదవి లత ప్రదానం చేసారని ఈ గుర్తింపు పొందడం తమకు ఆనందంగా వుంది అని పాఠశాల ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో అన్నారు గురువారం అయన విలేకర్ల తో మాట్లాడుతూ విజయవాడ లో గడచిన రెండు రోజులుగా జరిగిన ప్రిన్సిపాల్స్ వర్క్ షాప్ లో స్టేట్ సెక్రటరీ మా జమ్మదేవి పేట పాఠశాల ను సూపర్



స్కూల్ గా ప్రకటించి మాకు ఎంతో సంతోషం కలిగించారు అని ఈ గుర్తింపు ఈ అవార్డు రావడానికి కారణం అయినా సిబ్బంది ని విద్యార్థినిల ను ప్రిన్సిపాల్ అభినందించారు ఈ అవార్డు రావడానికి సిబ్బంది ఎంతో కృషి చేశారు అని లైబ్రరీ ఆక్టివిటీస్ సూపర్ చాలంజ్ లో పాఠశాల సోషల్ ఉపాధ్యాయురాలు స్వప్న ప్రియ కి వావ్ (వెల్త్ అవుట్ అఫ్ వేస్ట్) ప్రాజెక్ట్స్ లో భాగంగా 9 వ తరగతికి చెందిన 6 గురు విద్యార్థినిలకు వారికి గైడ్ చేసిన స్టాఫ్ నర్స్ జి ప్రసన్నకి ప్రిన్సిపాల్ వర్క్ షాప్ లో అవార్డులు మెమంటోలు లభించి నందుకు ప్రిన్సిపాల్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. త్వరలో ఈ పాఠశాల జూనియర్ కాలేజీ కి అప్ గ్రేడ్ కాబోతుంది అని దీని కోసం కృషి చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కి కృతజ్ఞతలు తెలిపారు.

# సంపద తయారీ కేంద్రాలపై దృష్టి సారించాలి



**చీపురుపల్లి సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ :** పంచాయతీల్లో ఉన్న చెత్తనుంచి సంపద తయారి కేంద్రాల నిర్వహణపై సచివాలయ సిబ్బంది దృష్టి సారించాలని డివిల్డిఓ హేమసుందరరావు సూచించారు. డివిజన్ పరిధిలోని గుర్ల మండలం లోని నాగల్లవలస, వల్లూరు గ్రామపంచాయతీలో జరుగుతున్న పనులపై గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించినట్టు విలేకరులకు తెలిపారు. ఆయా సచివాలయాల్లో సిబ్బంది హాజరు, పనితీరుపై సమీక్షించారు. అలాగే గ్రామ, వార్డు సచివాలయాల్లో చేపడుతున్న సర్వేలు సకాలంలో పూర్తి చెయ్యాలన్నారు. పంచాయతీ ల్లో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా విధానం, గ్రామాల్లో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పనితీరును, అలాగే స్వమీత్వ , స్వర్ణ పంచాయతీల సర్వేలతో పాటు జీఎస్డబ్ల్యూఎస్ సర్వేలలో పురోగతి విధానంను పరిశీలించినట్టు చెప్పారు.

# బాల్యవివాహాలు బాలల భవిష్యత్తును చెరిపేస్తాయి



**బాడంగి, సెప్టెంబర్ 4 (మేజర్ న్యూస్) :** బాల్యవివాహాలు జరగకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, గ్రామ స్థాయిలో ప్రత్యేక కమిటీలు మరింత చురుకుగా కృషి చేయాలని గురువారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో సిడిపిఓ వరహాలమ్మతో కలిసి నిర్వహించిన బాడంగి మండల స్థాయి కమిటీ సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు బాలల శారీరక, మానసిక, ఆర్థిక స్థితిగతులను దెబ్బతీస్తాయని, బాలల భవిష్యత్తును చెరిపేస్తాయని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక కమిటీలు ఏర్పడి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వారు వివరించారు. అనంతరం, బాల్యవివాహాలను నివారించేందుకు హాజరైన అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ సీడీపీవో కన్వీనర్గా ఎంపీడీవో, ఎంఆర్వో, ఎంఈఓ, ఏపీఎంలు, ఎంఎస్ పీఎస్ సూపర్వైజర్లు సభ్యులుగా ఉంటారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వైస్ ఎంపీపీ ఎస్. భాస్కరరావు, టిడిపి మండల అధ్యక్షులుతెంటు రవి బాబు,పి ఎసిఎస్ చైర్మన్ ఎల్.సత్యం తదితరులు హాజరై, బాల్యవివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# రామలింగాపురంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి



**చీపురుపల్లి సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం మండలంలోని రామలింగాపురం ప్రాథమికొన్నాత పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో శోధన సంస్థ నుంచి ఉపాధ్యాయినిగా పనిచేసి చీపురుపల్లి బదిలీ పై వెళ్లిన గుళివిందల ఉమశ్రీని పాఠశాల సిబ్బంది, విద్యాకమిటి ఆధ్వర్యంలో సత్కరించారు. ఉమశ్రీ సేవలు పాఠశాల సిబ్బంది కొనియాడారు. ఈ సందర్బంగాలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ప్రధానో పాధ్యాయిని గొర్లె పద్మావతి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.అప్పారావు విద్యార్థులకి సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్ర తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశ్రాంత ఉపాధ్యాయులు ఇప్పిలి నీలకంఠం ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ కార్యదర్శులుగా గోపాల్, విజయలక్ష్మి





**విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ కార్యదర్శులుగా జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు కె.గోపాల్, ఎస్.విజయలక్ష్మి ఎంపికయ్యారు. రెండు రోజుల క్రితం విజయవాడలో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఐదుగురు వ్యాయామ ఉపాధ్యాయులు హాజరుకాగా విజయనగరం పట్టణంలో కంటోన్మెంట్ హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కె.గోపాల్, జొన్నవలస హైస్కూల్లో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయిని ఎస్.విజయలక్ష్మి లను ఎంపిక చేశారు. గతంలో ఒక స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఉండగా, ఈ ఏడాది నుంచి ప్రతి జిల్లాకు ఇద్దరు పురుషులు నుంచి ఒకరు, మహిళా విభాగం నుంచి ఒకరిని ఎంపిక చేశారు. ఇప్పటి నుంచి ప్రతి జిల్లాలో ఇద్దరేసి స్కూల్ గేమ్స్ కార్యదర్శులు విధులు నిర్వహించను న్నారు. స్కూల్ గేమ్స్ కార్యదర్శులుగా ఎంపికైన కె.గోపాల్,ఎస్ విజయ లక్ష్మిలను జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యంనాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటనాయుడు, జి.లక్ష్మణరావు అభినందించారు.

# నేత్రదానం చేసి పునః జన్మ పొందాలి



**నెల్లిమర్ల, సెప్టెంబరు 4, మేజర్ న్యూస్ :** నేత్రదానం చేస్తే పునః జన్మ పొందుతారని కంటివిభాగ హెచ్ ఓడి వీణా పేర్కొన్నారు. నెల్లిమర్ల మిమ్స్ వైద్యకళాశాలలో గురువారం 40వ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించారు. అనంతరం వైద్య విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీణా మాట్లాడుతూ నేత్రదానం చేస్తే మన మరణానంతరం కూడా మన కళ్లు సజీవంగా ఉండి వేరేవారికి చూపుని ప్రసాదిస్తాయని చెప్పారు. నేత్రదానం యొక్క ఆవశ్యకత అందరికీ తెలియాలని తెలిపారు. నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పించి అంధత్వ నివారణకు కృషిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో డిపిఎం త్రినాథ్, డీన్ లక్ష్మికుమార్, వైస్ ప్రిన్సిపాల్ నీలిమ డిప్యూటీ సూపరిండెంట్ వినయ్, ప్రొఫెసర్ రాజేశ్వరరావు, వైద్యులు, పోస్టుగ్రాడ్యుయేట్స్, హౌస్ సర్జన్స్ పాల్గొన్నారు.

## సమాజాన్ని దిశానిర్దేశం చేసేది ఉపాధ్యాయులే

**– జిల్లా పరిషత్ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు**



**విజయనగరం, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్, వైకాపా జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ ఇంచార్జి మజ్జి శ్రీనివాసరావు కొనియాడారు. ఉత్తమ పౌరులను తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. శుక్రవారం గురు పూజోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ఉపాధ్యాయులు అంద రికీ ఆయన ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. తల్లితండ్రుల తరువాత స్థానం గురువుదేనని స్పష్టం చేశారు. సమాజాన్ని నడిపించేది ఉపాధ్యాయులేనని, సమాజ గమనం వారి చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ తన అసమాన ప్రతిభతో ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని కొనియాడారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని, నేటి తరాన్ని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని జెడ్పీ చైర్మన్ కోరారు.

## గిరిజా ప్రసన్నకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రానికి చెందిన సముద్రాల గిరిజా ప్రసన్న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో 7న జరగనున్న కార్యక్రమంలో భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇన్స్పిరేషనల్ అవార్డును ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి చేతుల మీదుగా అందుకోనున్నారు. గిరిజా ప్రసన్న గతంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా విజయనగరం జిల్లా ఆర్యవైశ్య సంఘం, ఆంధ్ర ప్రదేశ్ గ్రంధాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నుండి సత్కారాలు పొందారు. 23 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో కృషి చేస్తున్న గిరిజా ప్రసన్న ప్రస్తుతం ది వైజాగ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు.

## రైతు బిడ్డకు ప్రతిభా పురస్కారం




**విజయనగరంటౌన్, సెప్టెంబరు 04, మేజర్ న్యూస్ :** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ డా. పెద్దింటి ముకుందరావు తెలుగు శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పని చేస్తూ అదనంగా జాతీయ సేవా పథకంలో సుదీర్ఘ కాలంపాటు ప్రోగ్రాం ఆఫీసర్గా, కోఆర్డినేటర్గా సేవలందిస్తున్నారు. స్థానిక నియోజకవర్గం పరిధిలోని ఎచ్చెర్ల ఎస్.ఎం పురం, కేశవరావు పేట, బురిడి కంచరం మొదలగు గ్రామాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన మన మట్టి మన దేశం లాంటి కార్యక్రమంలో మెగా ప్లానిటేషన్, అదే విధంగా ఇండియన్ రెడ్ క్రాస్ లాంటి సంస్థలకు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు చేసి యూత్ రెడ్ క్రాస్ అవార్డు అందుకున్నారు. మరోవైపు తెలుగు భాషా సాహిత్యాలపై మక్కువతో అనేక సాహితీ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటు జాతీయ, అంతర్జాతీయ సెమినర్లలో దాదాపు 50 పేపర్లు సమర్పించారు. సమాజంలో నైతిక విలువలు పతనమవుతున్న నేపథ్యంలో విద్యార్థుల్లో మరియు యువత లోసృజనాత్మకత వెలికి తీయడానికి యువ రచయితల వేదికలు నెలకొల్పి కృషి చేస్తున్నారు. పదహారేళ్ళుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సేవలందిస్తున్న తనకు పాఠశాల నుంచి పార్లమెంటు వరకు వెళ్లిన మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన డా సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న సందర్భంగా చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న సందర్భంగా ఎస్పిఎల్టిఓ సంస్థకు మరియు ఎంతో ఆత్మీయతతో అభినందనలు అందిస్తున్న ప్రాంగణంలోని మిత్రులకు, శ్రేయోభిలాషులకు, పాత్రికేయ మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## డెఫ్ అండ్ డంబ్ స్కూలుకి ప్రింటర్, స్కానర్, జెరాక్స్ పంపిణీ చేసిన సిరమ్మ





**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , వై.యస్.ఆర్.సి.పీ.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జన్మదినం సెప్టెంబర్ 05 తేదీ సందర్భంగా ముందుగానే ఘనంగా జరిగిన వేడుకలలో వారి కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర (సిరమ్మ) పాల్గొన్నారు. ముందుగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పైడితల్లిఅమ్మవారిని దర్శించి అమ్మవారికి పట్టు వస్త్రములను, పసుపు కుంకుమలను సమర్పించి చిన్న శ్రీను పేరు మీద ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం శ్రీ పైడితల్లి అమ్మ వారి గుడి వద్ద ప్రసాదం పంపిణీ చేసారు. అనంతరం వైష్ణవ వీధిలో ఉన్న డెఫ్&డంబ్ స్కూల్ పిల్లల మధ్య కేకు కటింగ్ చేసి స్కూల్ పిల్లలు తో కొంత సేపు గడిపారు. స్కూల్ యాజమాన్యం వారి కోరిక మేరకు వారికి ప్రింటర్, స్కానర్, జెరాక్స్ పంపిణీ చేశారు. తరువాత జిల్లా పరిషత్ కార్యాలయం వారు ఏర్పాటు చేసిన కేకు కటింగ్ కార్యక్రమం లో పాల్గొని అక్కడ జరుగిన రక్తదాన శిబిరములో పాల్గొన్నారు. ఈ యొక్క కార్య క్రమంలో జిల్లా పరిషత్ సిబ్బంది, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రైతుల దగా

**– వరి నాట్లు వేసిన సకాలంలో యూరియా కొరతతో రైతుల అవస్థలు – నియోజకవర్గానికి మార్క్ఫెడ్ చైర్మన్ ఉన్నప్పటికీ వేధిస్తున్న ఎరువుల కొరత**

**– 9న రైతులతో కలిసి వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆర్డీవోకు వినతి – విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ వెల్లడి**



**పూసపాటిరేగ, సెప్టెంబరు 04, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో యూరియా కొరతతో రైతులు దగాపడ్డారని, ప్రణాళిక లేని కూటమి ప్రభుత్వాన్ని రైతులకు ఎరువులు అందే వరకు వైకాపా రైతుల పక్షాన పోరాడుతుందని నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే బొడ్డుకొండ అప్పలనాయుడు పేర్కొన్నారు. ఎరువుల కొరతపై వైకాపా అధిష్టానం ఆదేశాల మేరకు నెల్లిమర్ల నియోజకవర్గ నాయకు లతో కలిసి విలేకరుల సమావేశాన్ని బడ్డుకొండ అప్పలనాయుడు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి వ్యక్తిగత కక్షలు, ప్రతిపక్ష పార్టీపై నిందారోపణతో బురద జల్లడం తప్ప రైతుల సంక్షేమం పట్టదని విమర్శించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రణాళిక ప్రకారం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పుష్కలంగా ఎరువులు, విత్తనాలు, యూరియా వంటి సమస్యలు లేకుండా రైతులకు అండగా నిలిచిన విషయాన్ని బడ్డు కొండ గుర్తు చేశారు. వరి నాట్లు వేసి నెలరోజులు కావస్తున్నా ఇప్పటికీ కూటమి ప్రభుత్వం యూరియాను అందించడంలో పూర్తిగా విఫలమైందని, యూరియా కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రైతులు నిరీక్షించినప్పటికీ ఫలితం లేని పరిస్థితి రైతుల్లో నెలపొందన్నారు. నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకుడు మార్క్ఫెడ్ చైర్మన్గా ఉన్నప్పటికీ నియోజకవర్గంలోనే ఎరువులు కొరత బాధిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత వలన రైతులు పండించే వరి పంటకు భరోసా లేకుండా పోయిందంటూ బడ్డు కొండ ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కొరతను అధిగమించేందుకు కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా రైతుల పక్షాన వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి విజయనగరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా బడ్డుకొండ స్పష్టం చేశారు. సంక్షేమ ప్రభుత్వ మని చెప్పుకొనే కూటమీ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా అందించడంలో వైఫై చెందడమే కాకుండా గత జగన్ ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం మోసం చేసిందంటూ ఈ సందర్భంగా బడ్డు కొండ కూటమి ప్రభుత్వం లోపభూయిష్ట ప్రభుత్వం అంటూ విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండలాల వైకాపా అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, పిన్నింటి తమ్మి నాయుడు, నెల్లిమర్ల జడ్పిటిసి గదల సన్యాసి నాయుడు, పూసపాటిరేగ మండల ఉపాధ్యక్షులు చంటి రాజు, రమేష్, మండల యువజన నాయకుడు మహంతి శ్రీనివాసరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహంతి జనార్ధన రావు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు



**బాడంగి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్పీ ఆదేశాల మేరకు, విజిలెన్స్ సీఐ బి.సింహాచలం, హెడ్ కానిస్టేబుల్ కామేశ్వరరావు, పోలీస్ కానిస్టేబుల్ సిహెచ్. తిరుపతి బాడంగి మండలంలోని ఎరువుల దుకాణాలపై గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా శ్రీ రామలక్ష్మి రైతు డిపో మరియు శ్రీ వాసవి ఫెర్టిలైజర్స్ దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి ఫెర్టిలైజర్స్ షాప్లో ఈ–పోస్ మిషన్ల ద్వారా విక్రయిస్తున్న డిఏపీ (20.20 ఎం.టి.లు) ఎరువుల స్టాక్ను సరిగా రికార్డు చేయలేదని గుర్తించారు. దీంతో సంబంధిత సుమారుగా 20 టన్నులు స్టాక్ను అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో వారితో పాటు ఎంఏఓ జి.సూర్యప్రకాశ్ కూడా పాల్గొన్నారు.

## శంకర ఫౌండేషన్ ఉచిత నేత్ర వైద్య శిబిరం



**మెరకముడిదాం సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ :** మండలంలో సహాయ స్ఫూర్తి ఫౌండేషన్, పేరిచర్ల భాస్కర్ రాజు సౌజన్యంతో పాటు అందత్వ నివారణ సంస్థ విజయనగరం వారి ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన శిబిరంలో కంటి సంబంధిత సమస్య ఉన్న రోగులకు శంకర్ ఫౌండేషన్ ఆప్తమాలజిస్ట్ జాక్సన్ 86 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 51 మందిని కేటరాక్ట్ సర్జరీ కి ఎంపిక చేశారు. వీరందరినీ శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో ఆపరేషన్లు చేసి, సొంత ఖర్చులతో అవసరమైన మందులు కళ్ళ అద్దాలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ అజిత్ బాబు, సిహెచ్ఓ రామారావు, పేరిచర్ల భాస్కర్ రాజు ఎం.శివ రామ రాజు ఎం.కృష్ణంరాజు సహాయస్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు సాయికుమార్, క్యాంప్ జూనియర్ మేనేజర్ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం




నెల్లిమర్ల, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ : ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సందర్భంగా ఎమ్మెల్యే నాగ మాధవి ఆదేశాల మేరకు నెల్లిమర్లలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి 8,9,10 వార్డుల జనసేన పార్టీ ఇన్చార్జ్ లు అప్పికొండ రవికుమార్, గంటా సతీష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, గర్భిణులకు శ్రీమంతం చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చైర్ పర్సన్ బంగారు సరోజిని, జనసేన నాయకులు జనా ప్రసాద్ చేతుల మీద పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దొరబాబు, బంగారు భాను ప్రకాష్, మురపాక లక్ష్మి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

### - పలువురు ఉపాధ్యాయులను సత్కారం




బొబ్బిలి, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఉప ఖజానా కార్యాలయం, బొబ్బిలి నందు బొబ్బిలి, రామభద్రపురం కు చెందిన మినిమం టైమ్ స్కేల్ టీచర్స్ ను గురువారం ఘనంగా సత్కరించారు. పి.వి.పద్మనాభం, ఉప ఖజానా అధికారి, బొబ్బిలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది .ముఖ్య అతిథిగా రాజేశ్వరి, బ్రహ్మకుమారిస్, బొబ్బిలి మరియు గౌరవ అతిథిగా జే.సీ రాజు, రోటరీ సంస్థ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి వంటి వారని, వారి మహోన్నత కృషిని ద్వారా విద్యార్థులు భావిభారత పౌరులుగా తీర్చిదిద్దబడుతున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ గురువుకి రుణపడి ఉండాలని అతిథులు అభిప్రాయపడ్డారు. మినిమం టైం స్కేల్ టీచర్స్ కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఉప ఖజానా అధికారి, పద్మనాభం ఈ సందర్భంగా తెలిపారు. సన్మాన కార్యక్రమం అనంతరం ఆహుతులకు వాల్యూ ఎడ్యుకేషన్ మరియు ధ్యానం గూర్చి బ్రహ్మకుమారిస్, బొబ్బిలి వారిచే శిక్షణ ఏర్పాటు చేశారు.

## కార్మికులు ఈ శ్రమ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి



చీపురుపల్లి సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్: కార్మికులు తప్పనిసరిగా ఈ శ్రమ నమోదు చేసుకోవాలని చీపురుపల్లి కార్మికశాఖ సహాయ అధికారి ఎన్ విజయశ్రీ ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల ఐదు నుంచి 15వ తేదీ వరకు ఈ శ్రమ పోర్టల్ నందు అసంఘటిత రంగ కార్మికులు తమ పేర్లు నమోదు కార్యక్రమం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఆమె చెప్పారు. చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం మండలాల్లో అన్ని గ్రామ సచివాలయాల్లోను ఉచిత నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కావున ఈ అవకాశాన్ని అసంఘటిత రంగ కార్మికులు, ప్లాట్ఫారం, గిగ్ కార్మికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ ప్రతినిధులు కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్మికులు ఆధార్ కార్డు, ఆధార్ కి లింక్ అయిన ఫోన్ నెంబర్ పట్టుకొని అందుబాటులో ఉన్న సచివాలయానికి వెళ్లాలని, ఈ శ్రమ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరడమైనదన్నారు. ప్లాట్ ఫారం, గిగ్ వర్కర్లు ఆధార్ కార్డు, ఆధార్ కి లింక్ అయి ఉన్న ఫోన్ నెంబరుతో పాటు పాన్ కార్డు కూడా తీసుకొని వెళ్ళాలని ఆమె వివరించారు.

## శ్రీ లక్ష్మీ జ్యూట్ మిల్ భూమిలో రెవెన్యూ యంత్రాంగం ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ భూమి హెచ్చరిక బోర్డు ఏమైనట్లు ?



బొబ్బిలి, సెప్టెంబర్ 04: మేజర్ న్యూస్ : జూట్ మిల్లు భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ శ్రీనివాస జ్యూట్ మిల్ భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని జూట్ మిల్లును కొనుగోలు చేసిన వ్యక్తులు బరితెగించి జూట్ మిల్ భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలో గతంలో రెవెన్యూ యంత్రాంగం ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలగించి ఆ స్థలాన్ని కబ్జా చేశారని సిపిఐ నాయకులు ఆరోపించారు.కబ్జాకు పాల్పడిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మండల తాసిల్దార్ ఎం శ్రీను కి వినతి పత్రం పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ శ్రీనివాస జూట్ మిల్ భూముల్లో ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతుందని గతంలో పలుమార్లు బొబ్బిలి రెవెన్యూ యంత్రాంగానికి ఫిర్యాదు చేసినప్పటికీ. రెవెన్యూ యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన ఇదే అదునుగా లక్ష్మీ శ్రీనివాస జూట్ మిల్ భూముల్లో ఉన్న ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారులు రెచ్చిపోయి కబ్జా చేసి చదును చేస్తున్నారని, ఏదైతే శ్రీ లక్ష్మీ శ్రీనివాస భూముల్లో భూకబ్జాలపైన సమగ్ర విచారణ చేపట్టి కబ్జాలకు గురి అయినటువంటి ప్రభుత్వ భూములను రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరు పేదలకు పంచాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు రాకోటి నాగమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గొల్లపల్లి తౌడు, పాలూరి కృష్ణ పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మహంతి



రామభద్రపురం (మేజర్ న్యూస్) సెప్టెంబర్ 4 : ఇటీవల నియోజకవర్గంలో జరిగినకాంగ్రెస్ పార్టీ సమావేశంలో రామభద్రపురం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా కొండకెంగు వ గ్రామానికి చెందిన మహంతి రామారావును ఎంపిక చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరి పి విద్యాసాగర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి సమస్యలపై దృష్టి పెడతానని రామారావు చెప్పారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని, అలాగే మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు.

## రంగా రాయపురం వద్ద ఆటో బైక్ ఢీ.. ఒకరి మృతి



లక్కవరపు కోట, సెప్టెంబర్ 4 (మేజర్ న్యూస్) : మండలం లోని విశాఖ అరకు ప్రధాన రహదారి పై రంగా రాయపురం గ్రామం వద్ద వాటర్ ప్లాంట్ సమీపంలో గురువారం సాయంత్రం ఎస్ కోట నుంచి వస్తున్నా పా సింజర్ ఆటో ని కొత్త వలస వైపు నుంచి వస్తున్నా ద్విచక్ర వాహనం రెండు ఢీ కొన్న ఘటన లో ద్విచక్ర వాహనం నడుపు తున్న వ్యక్తి తలకు తీవ్ర గాయం అయ్యి అక్కడి కక్కడే మృతి చెందగా ఆటో బోల్తా కొట్టి అందులో వున్న వారు తీవ్రముగా గాయ పడ్డారు విషయం తెలుసు కున్న ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసారు క్షతగాత్రులను ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు మృతుడు వేపాడ మండలం చామలా పల్లి కి చెందిన పెద్దాడ అర్జున రావు( 33)గా పేర్కొన్నారు మృతుడు గ్రామం లో ఈ రోజు జరిగే వినాయక నిమజ్జనం కోసం విశాఖపట్నం నుంచి స్వగ్రామం చామలాపల్లికి వస్తున్నట్లు తెలిసింది ప్రమాదంకి గల కారణము తెలియవలసి వుంది.

## రోగులకు సరైన వైద్యం అందించాలి



చీపురుపల్లి సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలని ఎంపీపీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇప్పిలి వెంకట నరసమ్మ సూచించారు. మండల పరిధి కర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు శ్రీ లక్ష్మీ, కృష్ణ ఆధ్వర్యంలో ఆసుత్రి అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ కమిటి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని తనిఖీలు చేసి సరైన వైద్యం అందించా లన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కమిటీ సమావేశం నిర్వహించా లని సూచించారు. కర్లం సర్పంచ్ బాణన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అవసరమైన మందులన్ని అందుబాటులో ఉండాలిని చెప్పారు. సమావేశానికి తహసీల్దార్ ధర్మరాజు, అలజంగి సర్పంచ్ ఆర్ రమణమ్మ, ఇప్పిలి అనంత్, బాణన శ్రీను, కర్లం ఎంపిటీసీ రమణ, కమిటీ సభ్యులు రోగులకు అందే సదుపాయాలని, ఆస్పత్రి ప్రాంగణం పరిశీలించారు. తగు సూచనలు, సలహాలు ఇచ్చి ఆస్పత్రి అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ సమావేశం లో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కుమిలిలో యూరియా కోసం రైతుల సిగపట్లు

### అరకొర యూరియా రావడంతో రైతుకు అర బస్తా చొప్పున విక్రయించిన అధికార సిబ్బంది



పూసపాటిరేగ, సెప్టెంబరు 04, మేజర్ న్యూస్ : యూరియా కొరత రైతులను వేధిస్తూనే ఉంది. వరి నాట్లకు జవసత్వాలను నింపాల్సిన సకాలంలో అందకపోవడంతో పెట్టుబడి పెట్టి వరి నాట్లు నాటినప్పటికీ పంట దిగుబడులు తగ్గిపోతాయన్న ఆందోళన రైతుల్లో వ్యక్తం అవుతుంది. అందులో భాగంగా మండలంలోని కుమిలి రైతు భరోసా కేంద్రానికి పూర్తిస్థాయిలో యూరియా నిల్వలు లేకపోవడంతో యూరియా కోసం రైతులు బారులు తీరి నిరీక్షించారు. తోపులాటలు, గొడవలతో రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు ఆందోళన చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది ఒక్కో రైతుకు అతి కష్టం మీద అర్ధస్తా చొప్పున యూరియాను అందించారు. దీనితో రైతులు పూర్తిస్థాయిలో యూరియాను అందించకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అనిత కుమారి



బాడంగి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ : బాడంగి కేజీ బీవీలో సిఆర్టి ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు టి. అనిత కుమారి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమంలో విజయనగరం జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేతుల మీదుగా శుక్రవారం ఆమెకు ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు.సుమారుగా 13 సంవత్సరాలు పైగా ఉపాధ్యాయ రంగంలో అచంచల కృషి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడం, అనేకమంది విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించడం అనిత కుమారి గారి విశేషత. ఆమె కృషి గుర్తించి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేయడం పాఠశాల ఉపాధ్యాయ వర్గానికే కాకుండా స్థానిక ప్రజలకు గర్వకారణంగా నిలిచింది.

# రాజకీయాలతో పాటు “రాంబాబు”కు కళలపై మక్కువ

**– ఈ నేపథ్యంలో రాంబాబును వరించిన నాటక అకాడమీ డైరెక్టర్ పదవి – ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ గా అంబటి రాంబాబు – పౌరాణిక నాటకాల్లో మేటి అంబటి రాంబాబు**

**– నక్షత్ర, విశ్వామిత్ర,తదితర పాత్రలకు వన్నె తెచ్చిన అంబటి రాంబాబు**



గరుగుబిల్లి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్:సుదీర్ఘ రాజకీయ అనుభవం తో పాటు కళా రంగంపై ఎంతో మక్కువ ఉన్న గరుగుబిల్లి మండలం సంతోష పురం గ్రామపంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు నాయుడు (రాంబాబు)కు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ పదవి వరించింది. ఈమేరకు అంబటి తవిటినాయుడును ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర సాం స్కృతిక శాఖ ఉన్నతాధికారులు నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి ఉత్తర్వులు జారీ చేశారు.కలల పట్ల ఎంతో మక్కువ ఉన్న అంబటి రాంబాబు ఎన్నో పౌరాణిక నాటకా ల్లో పలు పాత్రల్లో నటించి ప్రేక్షకులు, కళాభిమానుల మన్ననలను పొందారు. ఒక వైపు రాజకీయ రంగంలో తన కంటూ ప్రత్యేక ముద్ర వేసుకోవడం తో పాటు ఇంకో వైపు కళా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.

ఈనేప థ్యంలోనే అంబటి తవిటినాయుడు (రాంబాబు)కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ పదవి వరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నాటక రంగానికి ఆదరణ తగ్గుతున్న దృష్ట్యా కళా రంగంను మరింత ప్రోత్సహించేందుకు ప్రత్యేక దృష్టి సారించింది.కళా రంగంకు తాను చేస్తున్న సేవలను గుర్తించి నాటక అకాడమీ డైరెక్టర్‌గా నియమించ డం పట్ల కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వం విప్ తోయక జగదీశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. అంబటి తవిటినాయుడు (రాంబాబు)కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ గా ప్రభుత్వ పట్ల రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ ము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తమునాయుడు, మండల తెలుగు యువత అధ్య క్షులు బొత్స జగదీష్, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపినా యుడు, కురుపాం ఏఎంసి డైరెక్టర్ అంబటి రామకృష్ణ, పెద్దింటి శ్రీధర్, నగిరెడ్డి సింహాచలంనాయుడు తదితరులు అభినందనలు తెలియ జేశారు.

# గిరిజన యువతీ, యువకులకు అంటుకట్టుపై నైపుణ్య శిక్షణ



**– పిహెచ్ఓఎస్ వెంకట గణేష్**

**సీతంపేట సెప్టెంబర్ 4మేజర్ న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గిరిజన యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం జరిగిందని ఐటీడీఏ వెంకట గణేష్ గురువారం తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రం రస్తకుంటబై, వారి ఆధ్వర్యంలో హెచ్ఎంటిసి తురాయపు వలస లో గిరిజన యువతి యువకులకు సీతంపేట మండలానికి సంబంధించి సుందరి గూడ, దో నను భాయ్, చాపరాయి గూడ, మల్లి, వలస గూడ కు సంబంధించి 50 మంది టెన్త్ క్లాస్ నుంచి డిగ్రీ వరకు చదువుకున్న యువతి యువకులకు జీడి మామిడి, మామిడి, పనస, సపోటా మొదలగు పండ్ల మొక్కలలో అంటుకట్టె విధానం మరియు పోట్రేళ్లు నారు మొక్కలు పెంపకం పై నైపుణ్య శిక్షణ కార్యక్రమమును శ్రీ డాక్టర్ శ్రీనివాస రాజు సైంటిస్ట్ హార్టికల్చర్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పి హెచ్ ఓ ఎస్ వి గణేష్, సీతంపేట ఉద్యాన అధికారి కుమారి జయ శ్రీ,సబస్సింటెంట్ కాంతారావు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# పెద్దూరులో అన్నప్రసాద వితరణ కార్యక్రమం

**– ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం**

**– వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా అన్నప్రసాద వితరణ**

**– పెద్ద సంఖ్యలో అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు**

గరుగుబిల్లి , ఆగస్టు 29,మేజర్ న్యూస్ : వినాయక చవితి ఉత్సవాలలో భాగముగా మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో గురువారం భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈమేరకు గ్రామంలోని బీసీ కాలనీలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగముగా భారీ అన్న సమారాధన కార్యక్రమం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరిగింది. వినాయక చవితి ఉత్సవాలు సందర్భముగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు.అదే విధంగా గ్రామంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్దూరు గ్రామం తో పాటు గరుగుబిల్లి, తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు. ఈకార్యక్రమంలో తెర్లి వసంత కుమార్, మర్రాపు శ్రీనివాసరావు , బొబ్బిలి వెంకటదామోదర రావు, మర్రాపు కృష్ణ, గంట సింహాచలంనాయుడు, లచ్చిపతుల ఉమ, కొత్తకోట గణపతి, ఎస్ శ్రీనివాస్, మర్రాపు సూరపునాయుడు, డోకుల సత్యనారాయణ, తెర్లి నవీన్, డోకుల తిరుపతి, వెంపటాపు సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, నాటక అకాడమీ డైరెక్టర్‌లను**

# అభినందించిన కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 4 (మేజర్ న్యూస్) :** కురుపాం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో గురువారం నూతనంగా నియమింపబడిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, నాటక అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గురువారం ఇరువురికి పుష్పగుచ్చం అందించి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కష్టించి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపుతో పాటు మంచి పదవులు దక్కుతాయని, బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ డైరెక్టర్ అక్కెన మధుసూదన రావు, ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, నియోజక వర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, గుమ్మలక్ష్మీపురం బిజెపి మండల కన్వీనర్ కద్రక అప్పలస్వామి, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, నాయకులు దాసు, లోవరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఊరు కదిలింది... అన్నదానం అదిరింది...

**– ఎస్‌టి కొలనీలో ఘనంగా వినాయక ఉత్సవాలు**



**సీతంపేట సెప్టెంబర్ 4మేజర్ న్యూస్ :** సీతంపేట ఎస్‌టి కాలనీలో ఏటా జరుగుతున్నట్టే ఈ ఏడాది కూడా నవరాత్రి ఉత్సవాలు మహిళా కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరుగు తున్నాయి. గురువారం వీరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం విజయ వంతంగా జరిగింది. గ్రామం లో పలువీది ల్లోను, మైన్ రోడ్డులో వినాయక మండ పాలు ఏర్పాటు చేసినప్పట్టికి ఐదు రోజులకే నిమజ్జనం చేశారు. దీంతో సీతంపేట ఎస్ టి కాలనీలో నవరాత్రులు జరుపు తున్నారు. అందువలన అన్నదాన కార్యక్రమానికి ఊరు ఊరకలై వచ్చా రు. వరసిద్ధి వినాయక ని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అన్నదానకమిటీ సభ్యులు తో పాటు వీదిలో నున్న వారు కుటుంబ సభ్యులుగా కలిసి కట్టుగా అన్నదాన కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారికి కమిటీ ధన్యవాదాలు తెలిపారు

# బదిలీపై వెళ్లిన కార్యదర్శులకు ఘన సన్మానం

**– శాలువ కప్పి సన్మానించిన ఎంపీపీ రామారావు తదితరులు**

**– ఉద్యోగులు పని చేసిన సమయంలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయి...**

**– ఎంపీపీ ఉరిటి రామారావు, ఎంపీడీవో పైడితల్లి**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** ఉద్యోగులకు బదిలీలు తప్పవని అయితే వారు పనిచేసిన కాలంలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు అన్నారు. మండల పరిధి లోని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులుగా పనిచేస్తూ ఇతర మండలాలకు బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్య దర్శులు చింతల వెంకట కురిమి నాయుడు, బలగ వెంకటసాయికృష్ణ, మరిశర్ల జగదీష్ , డొక్కర దిలీప్ కుమార్, ఆరిక మోహనరావు, బిడ్డిక సుభద్ర తదితర కార్యదర్శులను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సాధా రణ బదిలీల్లో భాగంగా ఇతర మండలాల సచివాల యాలకు బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులకు ఎంపీపీ ఉరిటి రామారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడి తల్లి, ఎంపీడీవో కార్యాలయం నాలి అర్జునరావు, పంచాయతీ కార్యదర్శు లు తిరుపతి భాస్కరరావు, సూరు శ్రీనివాసరావు, బంటు అప్పారావు, నీరస రవికుమార్ తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేయడంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి ఎల్.గోపాలరావు, ఎంపీ డీవో కార్యాలయం సిబ్బంది బెంకిలి శ్రీనివాసరావు, గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, అలజంగి శ్రీకాంత్, డాకోజు సూర్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బార్లకు రీ నోటిఫికేషన్ : అబ్కారి శాఖ అధికారి బి.శ్రీనాధుడు

**విజయనగరం, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవో ప్రకారం 2025-28 సంవత్సరంలకు నూతన బార్ పాలసీ ప్రకారం తిరిగి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని జిల్లా మద్య నిషేధ, అబ్కారి శాఖ అధికారి బి.శ్రీనాధుడు తెలిపారు. విజయ నగరం జిల్లాలో 15 బార్లకు, పార్వతీపురం జిల్లాలో 5 బార్లకు గురువారం నోటిఫికేషన్ ఇచ్చినట్లు వివరిం చారు. విజయ నగరం మున్సిపల్ కార్పొరేషన్‌లో 11 బార్లకు, రాజాం లో మూడు బార్లకు, బొబ్బిలిలో ఒక బారుకు, పార్వతీపురంలో మూడు, సాలూరులో రెండు బార్లకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. దరఖాస్తులు స్వీకరణకు ఈ నెల 12వ తేదీ ఆఖరు అన్నారు. లాటరీ 15వ తేదీన తీయడం జరుగుతుందన్నారు. ఆసక్తి కల వార పూర్తి వివరాలకు కలెక్టరేట్లో జిల్లా మద్య నిషేధ, అబ్కారి శాఖ అధికారి కార్యాలయం, ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, విజయనగరం-1ను సంప్రదించగలరనీ, దిగువ ఫోన్ నెంబర్లు 9440902360, 9440902362కు ఫోన్ చేయాలన్నారు.

# నైజీరియా పక్షుల అందాలను తిలకించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**సీతానగరం సెప్టెంబర్ 4 (మేజర్ న్యూస్) :** మండలం చెల్లంనాయుడు వలస వద్దగల చింత చెట్లు పైన ఆహ్లాదకరంగా కల్పించిన నైజీరియా పక్షుల అందాలను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తిలకించారు. పక్షులు చెట్లపై ఉన్నాయన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పలువురు టిడిపి నాయకులతో కలిసి గురువారం ఆ స్థలానికి చేరుకున్నారు. ఈ పక్షుల రాకపోకలపై ఆయన స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నైజీరియా దేశం నుంచి ఈ ప్రాంతానికి ప్రతి ఏటా పక్షులు వచ్చి ఈ చెట్లపై గూడ్లను ఏర్పాట్లు చేసుకుని గుడ్లు పెట్టి వాటిని పొదిగి పిల్లలు పెద్దవి అయిన తర్వాత తిరిగి ఆ దేశానికి వెళ్ళిపోతుంటాయని స్థానికులు ఎమ్మెల్యేకు తెలిపారు. సుమారు 8 నెలల పాటు సీతానగరం మండలంలో ఈ పక్షులు సంచరిస్తూ ఉంటాయని అన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పక్షులు సంచరించే ప్రదేశాన్ని పర్యాటక ప్రదేశంగా గుర్తించాలని సంబంధిత శాఖ మంత్రి దృష్టికి, అధికారుల దృష్టికి త్వరలో తీసుకెళ్లి వారితో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ పక్షులు చెట్లపై ఉండటం ఈ ప్రాంతం ఎంతో సుందరంగా కనిపించిందని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ బోర్డు డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు, తెలుగుదేశం పార్టీ పార్వతీపురం పట్టణ అధ్యక్షులు రవికుమార్, టిడిపి నాయకులు డాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్,వేణు,చంటి అరవింద్, సీతానగరం, పార్వతీపురం మండలాల నాయకులు ఉన్నారు.

# గ్రీన్ అంబాసిడర్ల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి : సిఐటియు డిమాండ్

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 4 (మేజర్ న్యూస్) :** గమలక్ష్మీపురం, కురుపాం మండలాల పంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ పారిశుధ్య కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలను తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వై.మన్మధరావు, బి.వి.రమణలు డిమాండ్ చేశారు.గురువారం కురుపాం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నవీన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీలలో పారిశుధ్యం మెరుగుకు ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని విమర్శించారు.




ప్రభుత్వం నేరుగా పారిశుద్ధ్య కార్మికులకు(గ్రీన్ అంబాసిడర్లకు) జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మిగిలిన మండలాల కంటే గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఏజెన్సీ మండలాలలో వేతనాల బకాయిలు అధికంగా ఉన్నాయని, సుమారు ఎనిమిది నెలల వేతనాలు చెల్లించాల్సి ఉందని,దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. కొన్ని పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు నిధులను దుర్వినియోగం చేస్తూ పారిశుద్ధ్య కార్మికులైన గ్రీన్ అంబాసిడర్లకు తీవ్ర నష్టం చేస్తున్నారని, చెల్లిస్తున్న అరకొర వేతనాలలో కూడా కోతలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం హెల్త్ అలవెన్స్ నాలుగు వేల రూపాయలు జీతంతో కలిపి చెల్లించాలన్న ఆదేశాలు ఉన్నప్పటికీ అవి అమలు చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రీన్ అంబాసిడర్లకు బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికులను ఐక్యం చేసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కురుపాం,గుమ్మలక్ష్మీపురం, మండలాల గ్రీన్ అంబాసిడర్ల యూనియన్ నాయకులు బిడిక మాస, తోయక పెంటయ్య,బిడ్డక ప్రసాదు, మిన్నారావు, పాండు తదితరులు పాల్గొన్నారు.

# మొండెంఖల్లు కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు చేయాలి



## పాలకొండ సబ్ కలెక్టర్‌కు ట్రైబల్ రైట్స్ ఫోరం వినతి

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 4 (మేజర్ న్యూస్) :** ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాలు, మండలాల ఏర్పాటు సరిహద్దులు మార్పులు చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చారని, ఈ మేరకు కురుపాం మండలం, మొండెంఖల్ళు ను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నల్ జగన్నాథ్ పవర్ కు మన్యం జిల్లా అధ్యక్షుడు ఇంటికుప్పల రామకృష్ణారావు వినతి పత్రాన్ని సమర్పించారు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపం మండలం తూర్పు ముఠా ప్రాంతానికి చెందిన ఆదివాసులు కురుపాం మండల కేంద్రానికి రావాలంటే సుమారుగా 50 నుంచి 60 కిలోమీటర్లు దూరం ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. తూర్పు ముఠా ప్రాంతంలో 11 గ్రామపంచాయతీలకు కేంద్రమైన మొండెంఖల్లు కేంద్రంగా నూతన నూతన మండలం ఏర్పాటు చేస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. గతంలో మొండెంఖల్లు గ్రామం తాలూకగా ఉండేదనీ,ఈ ప్రాంతంలో ఎక్కువగా పివిటిజి ఆదివాసులు ఎక్కువగా నివాసం ఉంటున్నారనీ అన్నారు. నూతన మండలం ఏర్పాటు చేసినట్లయితే పరిపాలనపరంగా ఈ ప్రాంత గిరిజనులందరికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. అలాగే ఈ ప్రాంతాల్లో 11 గ్రామపంచాయతీలు సుమారు 15 వేల పైగా జనాభా కలిగి ఉన్నారనీ, వీరందరికీ అందుబాటులో ఉండేందుకు గాను ముండెంకళ్ళు ను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొండెంఖల్ గ్రామ సర్పంచ్ ఇంటికుప్పుల గౌరీ శంకర్ రావు, బిడ్డిక రామ్మోహన్, తదితరులు ఉన్నారు.

# అగ్నిఆస్త్రం తయారీపై రైతులకు అవగాహన

**బాడంగి, సెప్టెంబర్ 4 (మేజర్ న్యూస్) :** మండలంలోని కోడూరు గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే క్రమంలో సామూహికంగా అగ్నిఆస్త్రం తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం.టి. తులసి , యూనిట్ ఇంచార్జ్ ఎల్ టు వై. సత్యనారాయణ ఆధ్వర్యంలో, ఐసీఆర్‌పీ సుభద్ర పర్యవేక్షణలో 40 లీటర్ల అగ్నిఆస్త్రం తయారు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు అగ్నిఆస్త్రం ఉపయోగాలు పై వారు వివరించారు. ఆకు కాయ తులుచు పురుగు నివారణకు, కత్తెర పురుగుల నివారణకు ఇది ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. మూడు నెలల పాటు ఈ ద్రావణాన్ని వినియోగించుకోవచ్చని, ఇది పర్యావరణహితమైనదని, పంటలకు ఎటువంటి హానికరం కాదని స్పష్టం చేశారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు అవగాహన కల్పించారు.




# ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన డిఎల్‌పిఓ



**సీతానగరం సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ :** మండలంలోని సూరంపేట సచివాలయం పరిధిలో మరిపి వలస గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ డిఎల్‌పిఓ ఎం.నాగభూషణరావు పంచాయతీ కార్యదర్శి పి.మురళి కృష్ణతో కలిసి గురువారం పరిశీలించారు. ముందుగా గ్రామంలో చెత్త సేకరణకు విడిగా ఇంటింటికి క్రాస్ మిత్రల వస్తున్నారా లేదా అని తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రాస్ మిత్రలు ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లే బుట్టల ద్వారా చెత్తను సేకరణ చేసి తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలన్నారు అలాగే చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేసి దాని ద్వారా ఆర్థిక వనరుగా మార్చుకోవాలన్నరు మంచినీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ వాటర్ ట్యాంక్ లో బ్లీచింగ్ కలిపి క్లీనింగ్ చేయించారు. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రాస్‌మిత్రలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత తెర్లి రవికుమార్

### – అభినందనలు తెలిపిన అధ్యాపక బృందం



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 4 (మేజర్ న్యూస్) :** రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకునిగా గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెర్లీ రవి కుమార్ ఎంపికయ్యారు. రవికుమార్ 1999, నవంబర్ 22లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ డిపార్ట్మెంట్లో మొట్ట మొదటిసారిగా జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ జూనియర్ కళాశాల, సీతానగరంలో విజయవంతం గా 8 సంవత్సరాలు పనిచేసి, తరువాత 2007 డిసెంబర్ 11 తేదీన పదోన్నతి పై సీనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వ జూనియర్ కళాశాల చినమేరంగి లో చేరారు. అక్కడ 2 సంవత్సరాలు తన విధులను నిర్వర్తించి తర్వాత 2009 డిసెంబర్ 23 లో మరల పదోన్నతి పై జూనియర్ లెక్చరర్ ఇన్ ఎకనామిక్స్ గా ప్రభుత్వ జూనియర్ కళాశాల, సీతానగరంలో చేరి అటుపిమ్మట 2015 ఆగస్టు 19 లో బదిలీపై ప్రభుత్వ జూనియర్ కళాశాల, పార్వతీపురం లో చేరారు.అక్కడ జూనియర్ లెక్చరర్ గా సుమారు 15 సంవత్సరాల ఎనిమిది నెలల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీతానగరం ,పార్వతీపురం లో పనిచేసి,తేదీ 1 .9 .2025 సెప్టెంబర్ 1 న పదోన్నతి పై ప్రిన్సిపాల్ గా ప్రభుత్వ జూనియర్ కళాశాల, గుమ్మలక్ష్మీపురం వచ్చారు. రవికుమార్ పనిచేసిన అన్ని కళాశాలలోనూ మొదటి నుండి సేవా దృక్పథం ఉండడంతో లెక్చరర్ గా తన విధులను అంకితభావంతో నిర్వర్తిస్తూ, మరొక పక్క ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్గా అనేక సేవా కార్యక్రమాలు స్పెషల్ క్యాంపులు చేపట్టి, బాధ్యతలు నిర్వర్తించి, సారిపల్లి దాలి మృత్యుంజయ రావు ఆర్థిక సహకారంతో అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు పార్వతిపురం కళాశాలకు అందించేవారు. అంతేకాకుండా 2013 వ సంవత్సరంలో ఉమ్మడి విజయనగరం జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డును కూడా దక్కించుకున్నారు. ఎకనామిక్స్ లెక్చరర్ గా పనిచేసిన అన్ని కళాశాలలోనూ, తన విద్యార్థులను పబ్లిక్ పరీక్షలలో మంచి రిజల్ట్ వచ్చే విధంగా విద్యార్థులకు తర్ఫీదు నిస్తూ, ప్రతి సంవత్సరం ఉచితంగా స్టడీ మెటీరియల్, నోటుబుక్కులు, పేద విద్యార్థులకు యూనిఫార్మ్ అందించేవారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డుకు తెర్లి రవికుమార్ ఎంపిక కావడం పట్ల పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి వై. నాగేశ్వరరావు, జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది అందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ అభినందనలు వ్యక్తం చేశారు.

## కృషి యోగ కేంద్రానికి స్థలం దానం.. రిజిస్ట్రేషన్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ కృషి యోగ కేంద్రానికి స్థలాన్ని స్థల దాత పల్లా కొండలరావు రిజిస్ట్రేషన్ చేయించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని సద్ ఉద్దేశంతో యోగ కేంద్రానికి స్థలం ఇచ్చి స్థలం వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేయించడం అనేది ఒక పల్లా కొండలరావుకి చెందిందని కృషి యోగా కేంద్ర సభ్యులు అన్నారు. నా తల్లిదండ్రుల పేర్లు పల్లా బాబ్జి సూరమ్మ దంపతుల పేర్లు చిరస్థాయిగా నిలబడాలని ఆలోచనలతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నానని స్థల దాత అన్నారు. గుడి బడి యోగా కేంద్రాలు దేవాలయాలు అభివృద్ధి జరగాలని దృఢ సంకల్పంతో ఎలాంటి కార్యక్రమాలు శ్రీకారం చుడుతున్నానని స్థల దాత అన్నారు.ఒక మహానుభావుడు చెప్పిన దారిలో తిండి లేని వాడికి తిండి గుడ్డ లేని వారికి గుడ్డ అనే నినాదంతో ముందుకెళ్లాలని ఆలోచనలతో ఇలాంటి కార్యక్రమాలు చేపడతానని స్థలదాత పల్లా కొండలరావు అన్నారు.

## వినాయక నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** వినాయక విగ్రహాలు నిమజ్జనం సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ బి గణేష్ సూచించారు. గురువారం వినాయక ఉత్సవాల్లో ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ చంపావతి నదిలో వర్షాలు కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో విగ్రహాలు నిమజ్జనం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. చిన్న పిల్లలు ఎట్టి పరిస్థితులలో నదిలోకి దిగరాదన్నారు. ఈత వచ్చినా సరే నదిలోకి దూకి సాహసం చేయరాదన్నారు. దీనికి అనుగుణంగా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. ఒక పేద వాడిని ఉన్నత స్థానానికి తీసుకు వెళ్లే శక్తి చదువుకు మాత్రమే ఉందన్నారు. యువత చక్కగా చదువుకుని వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా సూర్యనారాయణ

### రావాడ జడ్పీహెచ్ పిడిని వరించిన పురస్కారం





**భోగాపురం, సెప్టెంబర్ 4: మేజర్ న్యూస్ :** ఆయనొక బ్రాండ్.. ఆట ఏదైనా విజయం వారి వాకిట ఉండాల్సిందే. విద్యార్థుల భవిష్యత్తు ఇటు చదువుల్లోనూ అటు క్రీడల్లోనూ రాణించాలనే తపనతో నిరంతర సాధకుడిగా పేరు గాంచిన ఎన్ సూర్యనారాయణ ను అభినందించక తప్పదు. భోగాపురం మండలం రావాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న ఎన్. సూర్యనారాయణ 2009లో ఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఇదే మండలంలో తూడెం, రావాడ ఉన్నత పాఠశాలలో పనిచేశారు. సుమారు 250 మంది విద్యార్థులకు పైగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో పతకాలు సాధించి, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సైతం ఈయన తర్ఫీదు ఎంతో గొప్పది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ముగ్గురు పేర్లలో ఈయనది ఒకటి కావడం ఎంతైనా గర్వకారణంగా ఉందని రావాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ అభినందించారు.

## పెదబొండపల్లిలో ఘనంగా ముగిసిన గ్రామ దేవతుల వారాలు మహోత్సవం





**పార్వతీపురం, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ :** పెదబొండపల్లి గ్రామ దేవతలు వారాలు వారోత్సవాలు గురువారంతో ఘనంగా ముగిసాయి. ఆనవాయితీ ప్రతీ సంవత్సరం వినాయక చవితి అనంతరం రైతులు ఉబాలు పూర్తి అయిన వెంటనే గ్రామ దేవతలు ను తెచ్చి గ్రామ ప్రజలు కోలుచు కుంటారు. ఈ వారాలు ఉత్సవాలు నాలుగు రోజులు జరుపుకుంటారు. ఆదివారం దేశమ్మ తల్లికి పసుపు, కుంకుమ, అక్షింతలు, అరటిపండు, ఉపరాలతో కోడి, చీర, గొర్రెలు, మేకలుతో అమ్మ వార్లకు భక్తులు మొక్కు బడులు చెల్లించు కుంటారు.

అలాగే సోమవారం పరసరమాన్నకు వడపప్పు లు, పసుపు కుంకుమల తో మొక్కుబడులు చెల్లించుకుంటారు. అలాగే మంగళవారం, చిన పోలమ్మ, పెద పోలమ్మ కు,అదే విదంగా కోళ్లు, చీరలు తో మొక్కుబడి చెల్లిస్తారు అలాగే గురువారం ఉదయం మహిళలు ఉదయాన్ని లేచి స్నానాలు ఆచరించి బంగారమ్మ తల్లికి దేవతలు కు పూజలు నిర్వహించి ఆయొక్క పూజ సామాగ్రిని తమ యొక్క పంటపొలాలు లో చల్లి మొక్కులు తీర్చుకుంటారు. అలా చేయడం వలన పంటలు కు ఎటువంటి చీడ పీడలు రాకుండా ఉంది. సుబుష్టి గా పంటలు పండు తయాని వారి ప్రగాఢ నమ్మకం అయితే ఈ వారాలు మహోత్సవం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరుగుతుంది.

ప్రతీ రోజు డప్పు వాయిద్యాలతో, మేళతాలాల తోపలు రకాల వేశాధారణ తో, తప్పేడుగుళ్ళు,బల్లావేశాలు బాణా చంచ, కోలాటం, తదితర వాటితో కదురామ్యంగా ఘనంగా జరిపించి అనంతరం అమ్మవారి సన్నిధికి చేర్చారు.ఈ కార్యక్రమం లో ఆడపిల్లలు, బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉల్లిభద్రలో లడ్డు ప్రసాదంకు వేలంపాట

**– లడ్డు ప్రసాదం దక్కించుకున్న నక్కేర్ల సత్యనారాయణ,చంద్రకళ దంపతులు – 51,000 రూపాయలకు దక్కించుకున్న సత్యనారాయణ, చంద్రకళ దంపతులు – లడ్డుప్రసాదాన్ని అందజేసిన శ్రీకృష్ణ యూత్ సభ్యులు**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవాలలో భాగముగా గురువారం రాత్రి లడ్డు ప్రసాదముకు నిర్వహించిన వేలంపాటలో నక్కెర్ల సత్యనారాయణ, చంద్రకళ దంప తులు దక్కించుకున్నారు.

గ్రామంలో శ్రీకృష్ణ యూత్ ఆధ్వ ర్యంలో వినా యక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అయితే గణనాదుడిని ప్రతిష్టించే సమయంలో లడ్డు ప్రసాదమును భక్తులు సమర్పించారు. ఈమేరకు లడ్డు ప్రసాదముకు నిర్వహిం చిన వేలం పాటలో లడ్డు ప్రసాదమును నక్కెర్ల సత్యనారాయ ణ, చంద్రకళ దంపతులు 51,000 రూపాయలకు దక్కించుకు న్నారు. వేలం పాటలో అత్యధికంగా పాటను పాడి లడ్డు ప్రసాదమును కైవసం చేసుకున్న నక్కెర్ల సత్యనారాయణ, చంద్రకళ కుటుంబ సభ్యులను శ్రీకృష్ణ యూత్, మరియు కమిటీ సభ్యులు అభినందించారు. ఉల్లిభద్ర లో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.ఈకార్యక్రమంలో శ్రీకృష్ణ యూత్ కమిటీ సభ్యులు తదితరు లు పాల్గొన్నారు.

## ఫ్రీ బస్సుతో రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లు

**– సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకర్రావు**



**బొబ్బిలి, సెప్టెంబర్ 04: మేజర్ న్యూస్ :** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం డ్రైవర్ల మెడకు ఉరితాడు బిగిస్తూ బిఎన్ఎస్ సెక్షన్ ప్రకారం 106 (1)(2) భారీ జరిమానాలు శిక్షలతో నష్టపోతున్నారు. గత వైసిపి ప్రభుత్వం 21 జీవో ప్రకారం చలానాలు విపరీతంగా పెంచుతూ పుండు మీద కారం జల్లినట్టు ఆటో కార్మికులకు మరింత నష్టం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం ఫ్రీ బస్సు వలన ఆటో కార్మికులకు కిరాయిలు లేక వాళ్ళ బ్రతుకులు ప్రమాదంలో పడ్డాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు అన్నారు. బొబ్బిలి మండలం ఆటో కార్మికులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి భారీ ప్రదర్శనగా వెళ్లి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో కార్మికులకు 25000 నష్టపరిహారం కింద చెల్లించాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రైవేటు వేదాంత సంస్థకు బ్రేకు ఫిట్నెస్ అప్పజెప్పే విధానం రద్దు చేయాలని ఇన్సూరెన్స్ ప్రభుత్వమే భరించే విధంగా విధానం మార్చాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించని ఎడల సెప్టెంబర్ 17 జిల్లా బంధు సెప్టెంబర్ 19 చలో విజయవాడ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎ. మోహన్ రావు, బి టి ఆర్, గంగరాజు, జయరాం, త్రినాధ వీరన్న ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భావి పౌరులను తీర్చిదిద్దే బాధ్యత గురువులదే



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** సమాజంలో గురువులకు ప్రత్యేకమైన స్థానం ఉందని, భావి పౌరులను తీర్చేదిద్దే బాధ్యత వారిపై ఉందని బిజెపి నెల్లిమర్ల నియోజకవర్గ కన్వీనర్ బూర్లే శ్రీధర్ పేర్కొన్నారు. నెల్లిమర్ల పట్టణంలోని శ్రీ ఆదిత్య పబ్లిక్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు భారతీయ సాంప్రదాయం సంస్కృతులతో పాటు, సత్రప్రవర్తన, నైతిక విలువలతో కూడిన విద్య అందించాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ వి. సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను బూర్లె శ్రీధర్ దుశ్సాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చంద గోవింద పాఠశాల హెచ్ఎం వి. అమృత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవితకు ఉపాధ్యాయులే మార్గ నిర్దేశకులు

### పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం




**పలాస, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువుల పట్ల కృతజ్ఞత వ్యక్తీకరించే సందర్భంగా గురుపూజోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భారతదేశ మేధావి,మాజి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ "డాక్టర్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా ప్రారంభమైన జీవితం రాష్ట్రపతి పదవికి చేరడం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకం. ఆయన జీవిత ప్రస్థానం క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావానికి చిరుజల్లుగా నిలిచింది" అని పేర్కొన్నారు. అలాగే "గురువులు మాకు విద్యాబుద్ధులు మాత్రమే కాదు, జీవనదిశను చూపే మార్గదర్శకులు కూడా. మా భావితరానికి మేము ఏం చేయాలి, ఏం చేయకూడదు అన్నది తేటతెల్లంగా వివరించే మార్గదర్శకులవారు" అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి యొక్క గురువులకు ఆటపాటలతో సందడి చేసి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకట లక్ష్మి ని ఘనంగా సన్మానించారు. ఆమె విద్యారంగానికి చేసిన సేవలను విద్యార్థులు ప్రశంసించారు. అలాగే కళాశాల ఉపాధ్యాయులు బృందానికి ఘనంగా సన్మానించారు.

# గురుతర బాధ్యత కావాలి

### – ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే శంకర్



**గార, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుడు అంటే ఏదో ఒక పాఠాన్ని చదివేసి వెళ్ళిపోయే టేప్ రికార్డర్ కాదని, విద్యార్థుల్లో ప్రేరణ కలిగిస్తూ వారి జీవితాలను ఒక నిర్దిష్ట మార్గంలో తీర్చిదిద్దే వ్యక్తి అని అతనికి ప్రత్యేక అధికారాలున్నాయని ఎనలేని గురుతర బాధ్యత కూడా ఉందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలం వమరవెల్లి జడ్పీహెచ్ స్కూల్, శాలిహుండం ప్రభుత్వం పాఠశాల, నగరంలోని చేపలవీధి తదితర ప్రభుత్వ పాఠశాలల్లో నియోజకవర్గ వ్యాప్తంగా 4,600 పై చిలుకు మంది గురువులను టీచర్స్ డే పురష్కరించుకొని గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో ఉపాధ్యాయుడికి పెద్ద ప్రాధాన్యం లేదన్న భావన చాలామందిలో కనిపిస్తోందని తెలిపారు. ఎందుకంటే ఈతరం వారికి టీచర్ చెప్పగలిగేదంతా ఇంటర్నెట్‌లో దొరుకుతోంది మరి! నా దృష్టిలో మాత్రం ఉపాధ్యాయుల ప్రాధాన్యం మరింత పెరిగిందని పేర్కొన్నారు. ఎందుకంటే వాళ్లకి ఇక సమాచారాన్ని అందించవలసిన భారం తీరిపోయిందని, ఇప్పుడు వారు చేయవలసిన పని... విద్యార్థుల్లో స్ఫూర్తి కలిగించడం, వారిని మెరుగైన మానవులుగా రూపొందించడం అని వివరించారు. నిజానికిది ఎల్లప్పుడూ వారి ప్రాథమిక కర్తవ్యమే! మన జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని మన సంప్రదాయం ఎప్పుడో గుర్తించిందని చెప్పారు. 'ఆచార్య దేవోభవ' అంటాం. గురువును దేవుడితో సమానంగా చూస్తాం. మన దేశ రెండో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజైన సెప్టెంబరు అయిదో తేదీని 'ఉపాధ్యాయ దినోత్సవం'గా నిర్వహించుకుంటున్నాం. ఒక ఉపాధ్యాయుడు రాష్ట్రపతి స్థాయికి ఎదగడం మనకు గర్వకారణమని తెలిపారు. ఏ దేశాన్నయినా యోగ్యంగా నిర్మించాలనుకుంటే అత్యుత్తమ సామర్థ్యం ఉన్నవారు స్కూల్ టీచర్లుగా ఉండాలన్నారు. ఒక పిల్లవాడు అతడి జీవితంలోని మొదటి పదిహేను సంవత్సరాల్లో ఎలాంటి ప్రభావాలకు లోనవుతున్నాడనే అంశం అతని భావిజీవితంలో ఎన్నో విషయాలను నిర్ణయిస్తుందని చెప్పారు. కాబట్టి, ఉన్నత శ్రేణికి చెందిన మేధావులు, అత్యుత్తమమైన నిబద్ధత కలిగి, ఎంతో ఉల్లాసంగా, స్ఫూర్తిమంతంగా ఉండే వ్యక్తులు ఉపాధ్యాయులుగా ఉండాలని అలా లేనప్పుడు నాణ్యమైన సమాజాన్ని నిర్మించలేమని తెలిపారు.

# వరి పంటకు నివారణ చర్యలు చేపట్టాలి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఖరీఫులో రైతుల సాగు చేస్తున్న వరి పంటకు పోటాష్ లోపం ఉందని వాటికి నివారణ చర్యలు తీసుకోవాలని టెక్కలి ఏడీఏ జగన్మోహనరావు సూచించారు. ఆయన గురువారం మండలం జీయన్నపేట రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ సీజన్‌లో వరి సాగు చేస్తున్న రైతులు యూరియా వడకం తగ్గించాలని, అలాగే రైతులు ఈ–పంట నమోదును తమ యొక్క రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు ఆద్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సండేమ్మ గడ్డ ఉధృతకి కొట్టుకుపోయిన రోడ్డు

### పలు గ్రామాలకు రాకపోకల బంద్



**నందిగాం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం కాపు తెంబూరు కూడలి నుంచి కాపు తెంబూరు ,సింగుపురం, హుకుంపేట గ్రామాల మీదుగా నౌగాం కోడలి వరకు ఉన్న బిటి రహదారి వరద ఉధృతకు కొట్టుకుపోయింది .ఈ రహదారి లో సింగపురం, హుకుంపేట గ్రామాల మధ్య సాండ్డెమ్మ గడ్డ ప్రవహిస్తూ ఉంది. ఇక్కడ శాశ్వత వంతెన నిర్మాణం చేయక పెద్దపెద్ద పైపులను అమర్చి బిటి రోడ్డు పూర్తి చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు సండేమ్మ గడ్డ ఉధృతి చెందడంతో రహదారిపై నుంచి వరద నీరు బుధవారం రాత్రి ప్రవహించడంతో రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి .తక్షణమే రహదారి పునరుద్ధరించాలని శాశ్వత పరిష్కారం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వరద ఉధృతి తగ్గిన వెంటనే రోడ్డు పునరుద్ధరిస్తామని పి ఐ యు అసిస్టెంట్ ఇంజనీర్ మోహన్ పేర్కొన్నారు.

# చేతబడి నేరస్తులను కఠినంగా శిక్షించాలి

### – మూఢనమ్మకాల నిరోధక చట్టం సాధన కమిటీ డిమాండ్.



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్:** పలాస మండలం కేసు పురం నకు చెందిన ఉంగ రాములు ను చేతబడి పేరిట హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని మూఢనమ్మకాల నిరోధక చట్టం సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు గొంటి గిరిధర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పిలి కామేశ్వరరావు జిల్లా కలెక్టర్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ లను కోరారు. చిల్లంగులు చేతబడులు మూఢనమ్మకాలని వాటి పేరిట హత్యలు చేయడం నేరమని వారు తెలిపారు. ప్రజానీకం ఇటువంటి మూఢనమ్మకాలను విడనాడాలని వారు కోరారు. జిల్లా పోలీస్ యంత్రాంగం రెవిన్యూ యంత్రాంగం ఇటువంటి మూఢనమ్మకాలు ఉన్న చోట్ల అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజానీకాన్ని శాస్త్రీయ దృక్పథం తో నడుచుకునేలా ప్రోత్సహించాలన్నారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదిక లాంటి సైన్స్ ఆర్గనైజేషన్లు హేతువాద సంఘాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అనాగరికంగా అశాస్త్రీయంగా జరుగుతున్నటువంటి ఇటువంటి దాడులు హత్యలు జరగకుండా నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం మూఢనమ్మకాల నిరోధక చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

# కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి అధ్యక్షతన డైరెక్టర్ల సమావేశం



**నరసన్నపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు ,ప్రభుత్వ బీసీశాఖ అధికారులు, జాయింట్ మేనేజర్, ఉమాదేవి ఆధ్వర్యంలో కార్పొరేషన్ డైరెక్టర్లతో కలిసి బోర్డు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో 12ప్రధాన అంశాలతో కూడిన అజెండా ను ప్రభుత్వం దృష్టిలోపెట్టడం జరిగింది. అందులోభాగంగా ఉత్తరాంధ్ర, శ్రీకాకుళం జిల్లా, శ్రీముఖలింగం గ్రామంలో గత పూర్వికుల నుండి నేటి వరకు ఆచారంగా కార్తీక పౌర్ణమిలో వస్తున్న" బాలియాత్రను "ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరంగా ఘనంగా నిర్వహించవలసిందిగా కోరడం జరిగింది. కార్పొరేషన్ డైరెక్టర్లు, సూచనలు,మేరకువారి ప్రాంతాలకు సంబంధించిన అంశాలను,పరిగణలోకి తీసుకొని, కార్పొరేషన్ ప్రత్యేక,నిధులు, వసతులు సమకూర్చి,సమాజక వర్గాని ఆర్థికంగా బలోపేతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు, బార్ల చిన్నబాబు, అట్టాడ రవిబాబ్జి , దుర్యోదన , సనపల వరప్రసాద్ రావు, మామిడి దుర్గా రావు, మొజ్జాడ నాగరాజు , నాంబాడి సీతా రామాఆంజనేయలు , తదితరులు పాల్గొన్నారు.

# రమణబాబుకు విశ్వసాహితీ కళావేదిక పురస్కారం



**నరసన్నపేట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** ప్రముఖ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ "విశ్వసాహితీ కళావేదిక" వినాయకచవితి సందర్భంగా సమాజహితం కోరుతూ సామాజిక ఇతివృత్తాలతో కూడిన అంశాలతో వర్ధమాన కవులను ప్రోత్సహిస్తూ నిర్వహించిన "పర్యావరణ పరిరక్షణ – మట్టి గణపతి" అనే అంశంపై నిర్వహించిన కవితా పోటీలో నరసన్నపేటకు చెందిన ఉదండ్రావు రమణబాబు టాప్ 20లో విజేతగా నిలిచి విశ్వ సాహితీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు కొల్లి రమావతిగారినుండి ప్రశాంశా పత్రం పొందారు. సంస్థ కన్వీనర్ ఈ–వేమన, సంస్థ సభ్యులు మరియు పలువురు అభిమానులు అభినందనలు తెలియచేసారు.

## భారీ అన్న సమారాధన కార్యక్రమం



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** భోగాపురం గ్రామంలో శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక నిమగ్న కార్యక్రమం సందర్భంగా శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ స్థాయి అన్న సా్రమాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది 2000 మంది భక్తులు ప్రసాదాలు స్వీకరించడం జరిగింది శ్రీ వరసిద్ధివినాయక ఆశీస్సులు పొందడం జరిగింది భక్తులు ఆర్థిక నిధులతో గ్రామ సర్పంచు లక్ష్మి పైడికొండ ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమం సాంస్కృతి కార్యక్రమంలో తాళాలు భజనలతో కోలాటాలు నృత్యాలతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది శ్రీ వర సిద్ధివినాయక అసోసియేషన్ కమిటీ సభ్యులు గండి శ్రీను లాలం రామకృష్ణ లాలం ఆర్మీ కృష్ణ అనిమిరెడ్డి రాము చీపురుపల్లి రాము లాలం రమేష్ బొడ్డు సన్యాసినాయుడు వార్డ్ మెంబర్ సిహెచ్ శేషు కె సోమునాయుడు చుక్క కృష్ణ వెంకట్రావు తదితరులు యువకులందరూ కూడా పాల్గొన్నారు.

## మూలపేట గంగలమ్మ తల్లి గుడికి విరాళం



**మునగపాక, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలోమూలపేట గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగాలమ్మ అమ్మవారికి కీర్తిశేషులు గుడిపాటి వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం కుమారులు గుడిపాటి వెంకట శ్రీనివాస్ కుమార్.గుడిపాటి వెంకట రాజేంద్రకుమార్.మనవలుగుడిపాటి వెంకట సత్య సాయి పవన్ కుమార్.గుడిపాటి ప్రియా అమ్మవారికి 51,000 రూపాయలు విరాళంగా అందజేశారు సర్పంచ్ బీ సెట్టి గంగ అప్పలనాయుడు, అనకాపల్లి ఆవకాయల సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, కాంద్రేగుల నాగేశ్వరరావు,శరగడం నాగేశ్వరరావు, బి శెట్టి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు వారికి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.

## హ్యాపీ కిడ్స్ వారి గురుపూజోత్సవ సంబరాలు




**అచ్యుతాపురం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** భారత రెండవ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును కేంద్ర ప్రభుత్వం 1962లో గురుపూజోత్సవ దినముగా ప్రకటించిన నాటి నుంచి నేటి వరకు సెప్టెంబర్ 5 న గురుపూజోత్సవం ను నిర్వహిస్తూ వస్తున్నాం, స్థానిక వుడ్ పేట హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్లో కరస్పాండెంట్ శేశెట్టి గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు గురుపూజోత్సవమును ఘనంగా నిర్వహించారు. చిట్టి పొట్టి చిన్నారులంతా తమ గురువుల పాదాలకు వినయంగా నమస్కరించి, ప్రేమతో సత్కరించారు, సృష్టిలో ప్రతి జీవికి తల్లే మొదటి గురువు కావున విద్యార్థుల తల్లుల పాదాలను చిట్టి పొట్టి చిన్నారులంతా నీటితో కడిగి ,పూలు చల్లి నమస్కరించారు. ప్రిన్సిపల్ సునీత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎంతో ఆహ్లాదంగా జరిగిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గిరీష్ కుమార్, విశ్రాంతి ఏ ఈ మల్ల చిన్నారావు , టీచర్స్ రామలక్ష్మి, నవ్య, ధరణి, సునీత, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



**సబ్బవరం, సెప్టెంబర్ 4 , మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం ఆరిపాక జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, హెడ్ మాస్టర్ రవీంద్రబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాలిశెట్టి సురేష్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి దేశం గర్వించే విధంగా తీర్చిదిద్దే ఘనత ఒక్క ఉపాధ్యాయునికే సాధ్యమని కుటుంబాల్లో గౌరవించబడాలి అంటే ఒక చదువుతోనే ఆ గౌరవం సాధించడం జరుగుతుందని అన్నారు, ఎంత ఎదిగినా మర్చిపోని ఒకే ఒక వ్యక్తి ఉపాధ్యాయులే అని అన్నారు, అంతకుముందు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు, అనంతరం సర్పంచ్ సురేష్ రాజు చేతుల మీదగా చాలా కాలం కిందట పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను గౌరవంగా సాలువతోకప్పి మెమొంటోలను బహుకరించి సత్కరించారు ,ఉపాధ్యాయులను కూడా మేమంటలతో సాల్వాతో కప్పి గౌరవంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీ రాజు ,మల్లాకోటి, మహాలక్ష్మి నాయుడు ,అప్పలరాజు ,రామారావు, శంకర్రావు ,కోటేశ్వరరావు సూర్యనారాయణ ,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీనియర్ విలేకరి మృతి



**సారవకోట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో 1987వ సంవత్సరము నుండి ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేఖరిగా కొన్ని దశాబ్దాలుగాపనిచేసి అనంతరం ఎరుక న్యూస్ పేపర్లో పనిచేసిన సీనియర్ విలేకరి పోతు మహంతి షణ్ముఖరావు (బాలు) (70) గురువారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు ఇతని కి బాలు విలేకరిగా పిలిచేవారు భార్య ఇద్దరు కుమార్తెలు ఇద్దరు సోదరులు సోదరీమణులు కలిగి ఉన్నారు స్వగ్రామం సారవకోట ప్రక్కనే గొరిబంద గ్రామ ము ఇతని ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు సంతాపం తెలియజేశారు.

## ఎరువుల కోసం రైతుల అగచాట్లు

**- వైఎస్ఆర్సిపి ఆర్.టి.ఐ. విభాగం జిల్లా అధ్యక్షుడు కె .వి. రమణ.**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** గతంలో రైతులకు ఏ ఇబ్బందులు లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా సచివాలయ, వాలంటరీ వ్యవస్థలను ఉపయోగించి రైతులకు సరైన సమయంలో సరిపడా ఎరువులను అందించారని, కానీ నేడు కూటమి పాలనలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక్క యూరియా బస్తా కోసం రైతులు ఆకలితో క్యూ లైన్లో ఉండాల్సిన పరిస్థితిలు తీసుకువచ్చారని , టీడీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని మరోమారు రుజువు చేసుకుందని వైఎస్ఆర్సిపి ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం రైతులను ఇలా ఇబ్బందులకు గురి చేయటం సరికాదని, రైతులకు సరైన సమయంలో ఎరువులు లభించకపోతే నష్టపోతారని, గత ప్రభుత్వం మాదిరిగా రైతులు ఇంటి వద్దకే రైతులకు సరిపడా ఎరువులు అందించాలని,లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని కె.వి రమణ అన్నారు.

## ప్రతీ ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో 63 పరీక్షలు చేయాల్సిందే

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి దా. పీ. జగదీశ్వర రావు**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** విశాఖ పట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది సమావేశం జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి జగదీశ్వర రావు తెలిపారు. ఈ సమావేశంలో డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో 63 అరోగ్య పరీక్షలు జరిగేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఇటీవల కాలంలో ఐవిఆర్ఎస్ ప్రకారం టెస్టుల్లో మన జిల్లా వెనుకబడటంతో ముఖ్యంగా ఈ సమావేశం ఏర్పాటు చేసి చెప్పడం జరుగుతుందన్నారు. ల్యాబ్ లకు సంబంధించి అన్ని టెస్టులకు అవసరమైన కెమికల్స్ సరఫరా చేయవలెనని జిల్లా మలేరియా అధికారి ఆదేశించారు . సమావేశంలో డా.బి.ఉమావతి, డిపి ఎం ఓ, ఎన్ హెచ్ ఎం చి. హెచ్ సత్యనారాయణ, ఎ ఎం హెచ్ నగేష్ పట్నాయక్, సబ్ యూనిట్ అధికారి మరియు మలేరియా అధికారుల అసిస్టెంట్ సూపర్వైజర్లు,ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

## పీఈటీ ఉద్యోగాల్లో మోసం?

# నియామకాల నిలిపివేతకు ప్రజా సంకల్ప వేదిక డిమాండ్

**- జీవో నెంబర్ 77 తక్షణమే అమలు చేసి డీఎస్సీ సెప్టులకు న్యాయం చేయాలి**



**నర్సీపట్నం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో మెగా డీఎస్సీ 2025 ఫలితాల్లో తప్పుడు ధ్రువపత్రాలతో పీఈటీ ఉద్యోగాలు పొందిన కొంతమంది అభ్యర్థుల నియామకాలను నిలిపివేయాలని ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ఆర్టీఐ అధ్యక్షులు జక్కు నరసింహామూర్తి డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, డీఎస్సీ 2025 కన్వీనర్ మరియు ప్రత్యేక విద్యా కమిషనర్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.నరసింహామూర్తి మాట్లాడుతూ, మెగా డీఎస్సీ నిరుద్యోగులకు ఒక వరంగా ఉన్నప్పటికీ,కొంతమంది అభ్యర్థులు తప్పుడు ధ్రువపత్రాలతో ప్రభుత్వాన్ని మోసం చేసి, నిజాయితీగా కష్టపడి చదువుకున్న వారికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పీఈటీ ఉద్యోగాలకు రెండేళ్ల పూర్తి స్థాయి బీపీఈడీ శిక్షణ తప్పనిసరి కాగా, కొంతమంది కేజీబీవీలో ఉద్యోగాలు చేస్తూ బీపీఈడీ శిక్షణ పూర్తి చేసినట్లు ఫోర్జరీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు సంపాదించారని ఆరోపించారు.విద్యార్హత ధ్రువపత్రాలపై పూర్తి స్థాయి పరిశీలన జరిపే వరకు ఈ అభ్యర్థుల నియామకాలను నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ రోస్టర్ లో మాయాజాలం వలన రిజర్వేషన్స్ కోటాలో కోత కోసిన కూటమి సర్కార్. దళిత విద్యార్థులకు అన్యాయం చేసిందని అన్నారు జీవో నెంబరు 77 అమలు చేయాలని అత్యధిక మార్కులు వచ్చిన వారిని ఓపెన్ క్యాటగిరిలో చూపించి ఎస్సీ కేటగిరీకి సంబంధించి రిజర్వేషన్ ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ర్యాంకు వచ్చినా కాల్ లెటర్లు రాకపోవడంతో పరిశోధించి సర్కారు లెక్కల్లో బొక్కలను బయట పెట్టిన డీఎస్సీ పరీక్షలు రాసిన కుర్రాళ్ళు. మెరుపు వేగంతో పోరాటానికి రంగంలోకి దిగారు ఈ అక్రమాల వల్ల నిజాయితీపరులైన . ర్యాంకులు సాధించిన.అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని, వెంటనే చర్యలు తీసుకోవాలని జక్కు నరసింహామూర్తి డిమాండ్ చేశారు.

# అత్యుత్తమ బోధనకు పట్టం కట్టిన ప్రభుత్వం

**- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికైన బాడాన రాజు**

**- వినూత్న బోధనలో రారాజు**



**పోలాకి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోడూరు నందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బాడాన రాజు ఈ ఏడాది ప్రభుత్వం అందించే ప్రతిష్ఠాత్మక జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కి ఎంపికయ్యారు. వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థులను ఆకట్టుకునే బోధనా పటిమ రాజు స్వంతం. గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో సాంఘిక శాస్త్రం నందు నూటికి నూరు మార్కులు సాధించే సత్తా గల విద్యార్థులు తయారుచేసిన విషయ నిపుణులు రాజు. అభ్యుదయ భావాలు గల ఉపాధ్యాయునిగా, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజు విశిష్ట సేవలు అందిస్తున్నారు. గరిమెళ్ళ మెమోరియల్ ట్రస్ట్ మరియు హార్ట్ సేవా సంస్థల ద్వారా రాజు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. 2010 లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ప్రశంసా పత్రం, 2023 లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ సాంఘిక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ అవార్డు, గురుదేవో భవ అవార్డులతో పాటు అనేక రాష్ట్ర,జిల్లా స్థాయి పురస్కారాలు రాజుకి వరించాయి. ప్రతిష్టాత్మక జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికైన బాడాన రాజు ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడూరు ప్రధానోపాధ్యాయులు జి శాంతి, ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, టి.వి.రమణ మూర్తి, కేశవ రావు, శాసపు శివదేవి, ఉపాధ్యాయులు సి.హెచ్.లక్ష్మణ రావు, మోహిని, రమణ, నారాయణ రావు, శ్రీహరి, శాంతి, హేమలత,జగన్,వేణుగోపాల రావు, రాజేశ్వర రావు, కళావతి, సూర్య కుమారి, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు,ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## గణేశుని అన్నదాన కార్యక్రమం



**పాతపట్నం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** పాతపట్నం కోటగుడి కాలనీలో గణపతి మండపం వద్ద.. వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం మధ్యాహ్నం మండప ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పాతపట్నంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పాల్గొని స్వామి వారి దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గ్రామ పెద్దలు, వీధి యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయులుగా రమేష్



**సారవకోట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం చిన్న కిట్టాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆగతముడి రమేష్ ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైనారు నేడు ప్రజాప్రతినిధులు కలెక్టరు జిల్లా విద్యా శాఖ అధికారి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకుంటున్నట్లు ఎంఈఓ ఎంవి రమణ తెలిపారు ఎంఈఓ ఎంవి రమణ అభినందించారు అలాగే ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు అభినందించారు.

## జిల్లా విద్యాశాఖాధికారిని నియమించాలి...

**- ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక డిమాండ్**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** స్థానిక ఎన్జీవో హోం నందు జరిగిన ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక సమావేశం శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారి పోస్ట్ ఖాళీ అయి నెలరోజులు గడిచినప్పటికీ నూతన జిల్లా విద్యాశాఖాధికారి నియామకం చేపట్టక పోవటం చాలా దారుణమయిన విషయమని. విద్యా వ్యవస్థ పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కి ఇది ప్రత్యక్ష నిదర్శనమని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారిని నియామకం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక డిమాండ్ చేయడం జరిగింది. అలాగే పూర్వపు జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్యపై ఎంక్వయిరీ కమిటీ చేపట్టినా , ఎంక్వైరీ రిపోర్టు, అతనిపై తీసుకున్న చర్యలుపై అధికారులు గోప్యత విడనాడాలని , తక్షణమే అతనిపై తగు క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడిని గౌరవించుకొనే వైభవంగా చేపట్టవలసిన గురుపూజోత్సవ కార్యక్రమం లో జిల్లా విద్యాశాకాదికారి లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని, సరియైన కోఆర్డినేషన్ లేక ఆహ్వానాలను పంపే ప్రక్రియ కూడా పూర్తి లోపభూయిష్టంగా ఉందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మజ్జి మదన్ మోహన్, బమ్మిడి శ్రీరామూర్తి, తంగి మురళి ,దుప్పల శివరామ్ ప్రసాద్, సీర రమేష్ బాబు, చింతాడ దిలీప్, పూజారి హరిప్రసన్న, బోనెల రమేష్ , నూకరాజు కింజరాపు, వడమ శరత్, కోలక కృష్ణమోహన్ తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## తీమర ప్రాథమిక పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహణ





**పాతపట్నం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలం పెద్దసిది స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న 9 పాఠశాలల నాలుగు ఐదు తరగతులకు చెందిన పాఠశాలకు నలుగురు విద్యార్థులు చొప్పున క్విజ్ పోటీలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తీమరలో సర్పంచ్ ప్రతినిధి ధనుం జయరావు సమక్షంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు పుచ్చల నాగేశ్వరరావు అధ్యక్షతన సీఢి కాంప్లెక్స్ చైర్మన్ బి.సింహాచలం నిర్వహించారు. తీమర ప్రాథమిక పాఠశాల ప్రథమ, తామర పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు పాతపట్నం ఎంఈఓ 1, కాంప్లెక్స్ పరిధి ఉపాధ్యాయులు. తొమ్మిది పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంఈఓ తిరుమలరావు విజేతలకు రోలింగ్ షీల్డ్ లు అందించారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా శ్రీనివాస రావు



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యా యుడిగా దండగల శ్రీనివాసరావు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గురువారం అభినందనలు తెలియజేశారు. మెలియాపుట్టి జిల్లా పరిషత్ హై స్కూల్లో జీవశాస్త్రం ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఆయనకు ఈ అవార్డు రావడం ఆనందదాయకమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈయన మరిన్ని విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు కోరారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు ఖర్చుపై సోషల్ ఆడిట్

**సారవకోట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం అలుదు గ్రామపంచాయతీలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) నిధుల నుండి వినియోగించిన ఖర్చులు పై సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు విచారణలో చేసి గురువారం గ్రామసభ అలుదులో నిర్వహించారు వేతన దారులకు ఒక కోటి 25 లక్షల 10080 రూపాయలు మెటీరియల్ కాంపోనెంట్ కు 11,59,723 ఖర్చు జరిగినట్లు మొత్తంగా ఒక కోటి 36,69,803 ఖర్చు జరిగిందని ఇందులో కొలతల్లో తేడాలు మస్టర్ మిస్టేక్స్ పై అవకతవకలు జరిగినట్లు గ్రామ సభలో డిఆర్పి డి దేవరాజు చదివి వినిపించి వెల్లడించారు ఈ గ్రామ సభకు సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి ఎస్ ఆర్ పి సూర్యనారాయణ ఏపీవో నారాయణరావు టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## శుక్రవారం ప్రజా ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమం రద్దు

**జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఐపిఎస్**

**పలాస, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదులు స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఈద్ మిలాద్ ఉన్ నబి ప్రభుత్వ సెలవు దినం సందర్భంగా నిర్వహించడం లేదని ఎస్పీ.మహేశ్వర రెడ్డి తెలిపారు.కనుక కాశీబుగ్గ పరిసర ప్రాంత ప్రజలు పై విషయాన్ని గమనించి ప్రజా ఫిర్యాదులు స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమానికి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ కు వినతలు తెలిపేందుకు రావద్దని ఎస్పీ మహేశ్వర రెడ్డి ప్రకటన ద్వారా కోరారు.

## గణేష్ అన్న సమారాధన విజయవంతం

**పెదబయలు, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల సీత గుంట పంచాయితీ గడ్డి కోలనీ గ్రామంలో గణపతి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా గురువారం మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది గణేష్ ఉత్సవా కమిటీ నిర్వహించిన అన్న సమారాధ నా కార్యక్రమంలో పెదబయలు సీత గుంత, రోగులుపేట, కుమ్మరపుట్టు, సిత్రాయి పుట్టు, తరంగుల, సంపంగి పుట్టు, ఈవిధ గ్రామాల నుండి అలాగే మండల కేంద్రంలో వ్యక్తిగత అవసరాల నిమిత్తం వచ్చిన ప్రజానిక భక్తులు అన్న కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. నేడు శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి గణపతి నిమజ్జనం ఉత్సవాలు ప్రారంభమవుతుంది కావున పంచాయతీ ప్రజానికం పాల్గొని నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా కోరడమైనది.

# కేంద్రం జీఎస్టీ ఉపసంహరణ అభినందనీయం

**- ఎ ఓ ఐ స్టేట్ ఈసీ మెంబర్ కె.వి.రమణ.**

**దేవరాపల్లి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** జీవిత బీమా పాలసీల ప్రీమియంపై కేంద్రం జీఎస్టీ ఉపసంహరణ చెయ్యడం అభినందనీయమని ఎ ఓ ఐ స్టేట్ ఈసీ మెంబర్ కె.వి రమణ అన్నారు. కేంద్రంలో ఉన్న ఎన్.డి.ఏ.ప్రభుత్వం గతంలో జీవిత బీమా పాలసీల ప్రీమియంపై 18 శాతం జిఎస్టిని విధించేదని, దీనివలన ఎల్ఐసి పాలసీదారులకు ఎంతో భారంగా ఉండేదని, జీవిత బీమా పాలసీలు పై




జీఎస్టీ ని తీసివేయాలని ఎ ఓ ఐ ఆధ్వర్యంలో దేశంలో గల అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులను కలిసి మెమోరాండం ఇచ్చి, అనేక రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఫలితంగా చివరకు నేడు కేంద్ర ప్రభుత్వం జీవిత బీమా, ఆరోగ్య బీమాలపై పూర్తిగా జిఎస్టి ని తొలగించడం అభినంద నీయమని, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామ్ కి ఎ ఓ ఐ తరపున, పాలసీదారులు తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని కె. వి రమణ అన్నారు.

## భారీగా పలుచోట్ల అన్న సంతర్పణ కార్యక్రమాలు



**దేవరాపల్లి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పలుచోట్ల శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవాలు సందర్భంగా భారీగా ఉన్న సందర్భంలో కార్యక్రమాలు నిర్వహించారు. డైనమిక్ యూత్, సన్ బాయ్స్, వడ్డీ చింతల కల్లాలు, కృష్ణుడు కోవెల దగ్గర ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాడుగుల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు, దేవరాపల్లి పంచాయతీ వార్డు మెంబర్స్ దివి శంకర్రావు, కొల్లి ఈశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మునగపాకలో టీచర్స్ డే వేడుకలు

**మునగపాక, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు, ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీపీ మల్ల జయలక్ష్మి, మండల తహసీల్దార్ పి సత్యనారాయణ, ఎంపీడీవో ఎం ఉషారాణి పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఐదు సెప్టెంబర్ 1962 లో జన్మించి, ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ, సమాజానికి యువతకి ఉపయోగపడే అంశాలు తెలియజేస్తూ , భారతదేశానికి రెండో రాష్ట్రపతిగా , విధులు నిర్వహిస్తూ ప్రజా అభిమానం పొంది ఉపాధ్యాయ వృత్తికే పేరు తెచ్చిన ఆయన సేవలు మరువలేనివని అన్నారు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని గురుపూజోత్సవం దినంగా ప్రపంచం మొత్తం వేడుకలు జరుపుకుంటున్నారని, అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదని, విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు కారణమని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఈవో శివ నాయుడు, ఏపీటీఎఫ్ లీడర్ పెంటకోట సత్యనారాయణ, ఎం వై రాము, బేత




శంకర్రావు, బి విజయ వాణి, ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా 20 మంది ఉపాధ్యాయులను సత్కరించారు, ఈ కార్యక్రమంలో శరగడం గోవిందా, కొణతాల సోమశేఖర్, ఎం సూరప్పారావు, కె శీను , అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలను నియంత్రించాలి ఐద్వా, డివైఎఫ్ఐ డిమాండ్

**అచ్చుతాపురం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** వీధి కుక్కలను నియంత్రణ చేసి ప్రజలను కాపాడాలని ఈరోజు అచ్చుతాపురం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం



అందజేయడం జరిగింది , ఈ సందర్భంగా ఐద్వా మండల కన్వీనర్ ఆర్ లక్ష్మి మాట్లాడుతూ అచ్చుతాపురం పారిశ్రామిక ప్రాంతం మోసయ్యపేట వివిధ గ్రామాల్లో వీధి కుక్కలు స్వైర్వ విహారం చేస్తున్నాయి వీటి బారిన పడి పిల్లలు వృద్ధులు వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అధికారులు వీటికోసం పట్టించుకోవడం లేదు అధికారులు కుక్కల కరిచిన తర్వాత స్పందించడం కన్నా కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు ,ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు కదారి ఉమాశంకర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## జిరాయితీ భూముల్లో విఎమ్ఆర్డీఏ అధికారులు పాతిన రాళ్లను తొలగించాలి



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం చీమలపల్లి రెవెన్యూ భూముల్లో విఎమ్ఆర్డీఏ అధికారులు రైతులతో సంప్రదించకుండా రాళ్లు పాత దన్ని నిరసిస్తూ నిర్వాసిత నాయకులు పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు ఆర్ రాము మాట్లాడుతూ వ్యవసాయం చేసుకుంటున్న జిరాయితి భూముల్లో రైతులను సంప్రదించకుండా అధికారులు మదుతూరు నుండి చీములపల్లి వరకు 80 అడుగుల రోడ్డు వేస్తామని చెప్పి ఇల్లు భూములు మధ్యలో నుంచి రాళ్లు పాతి భూములు ఇచ్చేయండి అని చెప్పడం అంటే చట్టాన్ని వ్యతిరేకించడమే భూములు ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు సమాచారం అందించి నిర్వాసితులు ఆమోదిస్తేనే భూములకు తీసుకోవాలి తప్ప వాళ్ళు ఇష్టానుసారం వ్యవహరిస్తే అడ్డుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ కే సోమనాయుడు చీమల పల్లి మాజీ సర్పంచ్ సింహాద్రి బైరాగి పాలసంఘం ప్రెసిడెంట్ రమణ గోవిందు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక దుప్పుతురు అన్న సమారాధన

**- మహిళలకు చీరల పంపిణీ**

**- విశేష కార్యక్రమం, ప్రగడ నాగేశ్వరరావు కుమారుడు ప్రగడ రాజు ఆధ్వర్యంలో**




**అచ్చుతాపురం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం దుప్పుతురు గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయకుని నిమజ్జనం సందర్భంగా భారీ అన్న సమారాధన మరియు మహిళలకు చీరల పంపిణీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల, డెవలప్మెంట్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు కుమారుడు ప్రగడ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యత పెంపొందించడానికి, సమాజంలో సేవాభావం పెంపొందించడానికి, ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి నిజాయితీగా ధర్మాన్ని రక్షిస్తూ సమాజానికి సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులలో దేశంశెట్టి ఎల్లయ్య నాయుడు, నీరుకొండ నర్సింగరావు (ఎంపీటీసీ), మండల ఉపాధ్యక్షుడు టీడీపీ దేశంశెట్టి వెంకట్ రమణ, దేశంశెట్టి కాసుబాబు, ప్రగడ కొండలరావు, బద్ది తాతాజీ, జనసేన గ్రామ అధ్యక్షుడు ప్రగడ చిన్న నాగేశ్వరరావు, దేశంశెట్టి నాగిరెడ్డి నాగేశ్వరరావు, దేశంశెట్టి తాతయ్య, బద్ది ఈశ్వరరావు, అప్పలనాయుడు మరియు ఎన్ ఈ జడ్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలు :ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్: హిందూ దేవాలయాలు సనాతన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని చిన్న బజార్ రోడ్ లోని దూది వారి కోవెల వెంకటేశ్వర స్వామి ఆలయం, కొన్న వీధి భీమేశ్వరాలయం, తుమ్మ వీధి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం లో నూతనంగా ఏర్పాటైన పాలకమండలి సభ్యులతో గురువారం ఆయన ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ముందుగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేవాలయాల పురాతన నిర్మాణాలను, సంస్కృతి ప్రాధాన్యతను కాపాడుకోవాలని భవిష్యత్ తరాలకు వీటికి అందించాలని సూచించారు. దేవాలయాల పరిరక్షణతో పాటు వాటి భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. శతాబ్దాల చరిత్ర, ఆధ్యాత్మికతకు సాక్ష్యంగా నిలిచే పురాతన దేవాలయాలను సంరక్షించుకునే బాధ్యతను పాలకమండలి సభ్యులు తీసుకోవాలన్నారు. మన సంస్కృతిక వారసత్వానికి ఆనవాలుగా నిలిచే ఆలయాలను రక్షించుకునే బాధ్యత మనందరిని చెప్పారు. పూర్వకాలంలో ఆలయాలు లలిత కళలకు నిలయాలుగా ఉండేవని చెప్పారు. సనాతన ధర్మ పరిరక్షణలో ఆలయాలు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. నేటి ఆధునిక యుగంలో మానసిక ఒత్తిడిని జయించాలంటే ఆలయాలకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని చెప్పారు. భక్తి మార్గంలో నడిచేవారు క్రమశిక్షణతో మెలుగుతారని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ అధికారితో కలిసి పాలక మండల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు, పిల్లల హక్కులపై అవగాహన




శ్రీకాకుళం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్: మహిళలు, పిల్లల రక్షణ కోసం ప్రభుత్వం అనేక పథకాలు, చట్టాలను అమలు చేస్తోందని, ప్రతి అధికారికి, అంగన్‌వాడీ సిబ్బందికి ఈ విషయంపై స్పష్టమైన అవగాహన ఉండాలని జిల్లా మహిళా శిశు అభివృద్ధి శాఖ సాధికారత అధికారి. ఐ. విమల తెలిపారు. గురువారం ఆమె సంకల్ప్ పేరుతో 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వన్ స్టాప్ సెంటర్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, సఖి నివాస్, శక్తి సదన్, 181 మహిళా హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన వంటి పథకాలపై సీడీపీఓలు, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్, డీసీపీవో, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, పోలీస్ ఫెసిలిటేషన్ ఆఫీసర్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడు హత్య కేసులో 8 మంది నిందితులు అరెస్ట్

### కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ



పలాస, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్: పలాస మండలం కేశుపురం గ్రామంలో చేతబడి నెపంతో మంగళవారం అర్ధరాత్రి అదే గ్రామానికి చెందిన వృద్ధుడు ఉంగ రాములను హత్య చేసిన ఘటనలో ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేశామని కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ తెలిపారు.కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.కేశుపురం గ్రామానికి చెందిన అంబల తులసీరావు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఆయనకు ఎవరో చేతబడి చేశారని భావించి పరిసర ప్రాంతాలలో ఉన్న భూత వైద్యులను సంప్రదించారు.వ్యాధి నయం కోసం ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన భూతవైద్యుడు పొందూరు గణపతి అలియాస్ రెయ్యమ్మ దాసుడును తులసీరావు కుటుంబీకులు మంగళవారం రాత్రి తీసుకువచ్చి వారి ఇంటిలో పూజలు చేయించారు.అనంతరం గ్రామానికి చెందిన ఉంగ రాములు ఇంటివైపు చూపించి ఈ వీధిలో ఉన్న వ్యక్తే తులసీరావుకు చేతబడి చేశారని వారి కుటుంబీకులకు తెలిపారు. దీనితో ఆగ్రహం చెందిన తులసీరావు, వారి కుటుంబీకులు,బంధువులు అయిన అంబలి తులసీరావు,సరియాపల్లి రాజ్ కుమార్, అంబల చంద్రశేఖర్,అంబలి భీమారావు, బుడ్డ తేజేశ్వరరావు,బుడ్డ లక్ష్మీకాంతం, కోనారి సూర్యనారాయణ,అంబల వెంకటలక్ష్మిలు ఉంగ రాములు ఇంటికి వెళ్లి ముందుగా రెండు బిందెలు పసుపు నీళ్లు జల్లి,రాములును ఈడ్చుకుంటూ బయటకు తీసుకువచ్చి రాళ్లతో,కర్రలతో దాడి చేసి రాములు ముఖంపై దాడి చేసి హతమార్చారు.రాములు మనవడు ఉంగ చరణ్ కుమార్ ఎంత వారించిన వారు పట్టించుకోకుండా దాడికి పాల్పడ్డారని చరణ్ కుమార్ ఫిర్యాదు చేశారని తెలిపారు.ఈ హత్యకు బోరుభద్రకు చెందిన రెయ్యమ్మ దాసుడు రాములు కు చేతబడి ఉందని తులసీరావు కుటుంబీకులకు ఉసిగొల్పడంతో ఈ హత్య జరిగిందని తమ విచారణలో తేలిందన్నారు. ఎనిమిది మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కేసులో తొమ్మిదవ నిందుతుడు పొందూరు గణపతి అలియాస్ రెయ్యమ్మ దాసుడును విచారించి అరెస్టు చేయాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ ఎస్సై నర్సింహామూర్తి ఉన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం

శ్రీకాకుళం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్యం, సాధికారత, సంక్షేమం కోసం మహిళా – శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రారంభమైంది. "సస్టైనబుల్ యాక్షన్ ఫర్ నర్చరింగ్, నాలెడ్జ్, లీడర్‌షిప్ అండ్ పాజిటివ్ ఆటిట్యూడ్ (సంకల్ప్)" పేరుతో సెప్టెంబర్ 2 నుంచి 12 వరకు జిల్లాలో ఈ కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా బేటీ బచావో బేటీ పడావో, లింగసమానత్వం, లైంగిక –ప్రస ఆరోగ్యం, ఉద్యోగ ప్రదేశాల్లో మహిళల భద్రత, చట్టపరమైన అవగాహన, ఉన్నత విద్య ద్వారా సాధికారత, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, కిశోర బాలికల ఆరోగ్య – పోషణ అవగాహన, పోక్సో చట్టంపై అవగాహన వంటి అంశాలపై ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయబడతాయి. ఇక అవగాహన శిబిరాలు, శిక్షణా తరగతులు, నమోదు డ్రైవ్‌లు, వర్క్‌షాపులు, సంఘ కార్యక్రమాలు, ప్రచార యాత్రలు, నైపుణ్యాభివృద్ధి సదస్సులు కూడా నిర్వహించనున్నట్టు అధికారులు వెల్లడించారు. జిల్లాలోని మహిళలు, బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ జ్ఞానం పెంపొందించుకోవాలని, ఆరోగ్యం విద్య హక్కుల విషయంలో ముందంజలో నిలవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ విజ్ఞప్తి చేసింది.

## విద్యుత్ షాక్‌కు గురైై వ్యక్తికి తీవ్రగాయాలు



మెలియాపుట్టి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్: విద్యుత్ తీగలకు అంటుకు పోయి వ్యక్తి తీవ్ర గాయాలైన సంఘటన మెలియాపుట్టి మండలంలోని మారడికోట పంచాయితీ సవర చీడిపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు సవర చీడిపాలెం గ్రామానికి చెందిన సవర భాస్కరరావు అనే వ్యక్తి తన ఇంటి మేడ పైకి వెళ్లి విద్యుత్ తీగలను కదపడంతో షాక్కు గురై హైటెన్షన్ వైర్లకు అంటుకుని ఉండిపోయాడు.వెంటనే గ్రామస్తులు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో క్రింద పడిపోయాడు. ఆయనకు వైద్య సేవ నిమిత్తం టెక్కలి ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:జిల్లా స్థాయి గురుపూజోత్సవ మహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా విద్యాశాఖా ధికారి గిడ్డి అప్పారావు నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం అనకాపల్లి గాంధీ నగరం ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో శు క్రవారం జిల్లాస్థాయి గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. అనకాపల్లి మండలం కొప్పాక జిల్లా పరిషత్ పాఠశాల ప్రకటనలో గురువారం జరిగిన జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల నిర్వహణ కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్ అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతుందన్నారు. సమావేశంలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, చైర్మన్ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల బహుకరణ



కార్యక్రమం జరుగుతుందన్నారు. సమావేశం నిర్వహణ కోసం సుమారు పది వంద మంది ఉపాధ్యాయులతో పది కమిటీలను నియమించడం జరిగిందన్నారు. కమిటీ ప్రతినిధులంతా కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించి, విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి పొన్నాడ అప్పారావు, సహాయ కమిషనర్ శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ, రామలింగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, శాస్త్రి, శ్రీనివాసరావు, రాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం అరకులోయ పర్యటన రద్దు



**అరకులోయ, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల.పవన్ కళ్యాణ్ అరకులోయ పర్యటన రద్దయింది.డిప్యూటీ సీఎం ఈనెల 5వ తేదీ శుక్రవారం గిరిజన ప్రాంతంలో పర్యటించాల్సి ఉన్నప్పటికీ అనివార్య కారణాల వల్ల చివరి నిమిషంలో పర్యటనను రద్దు చేశారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అరకు లోయ పర్యటన అధికారికంగా ఖరారైన తర్వాత పర్యటన రద్దయినట్టు ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రకటించడంపై భిన్నకథనాలు వినిపిస్తున్నాయి.అరకులోయ మండలంలోని మాడగడ గ్రామంలో గిరిజనులు సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న బలి పండుగలో డిప్యూటీ సీఎం కొణిదెల.పవన్ కళ్యాణ్ హాజరుకానున్నట్టు అధికార పూర్వకంగా ప్రకటన వెలువడింది.ఈ నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులు ఆగమేఘాల మీద 24 గంటల్లో ఏర్పాట్లు చేశారు.డిప్యూటీ సీఎం రోడ్డు మార్గంలో అరకు లోయకు చేరుకుంటారన్న ఉద్దేశంతో అరకులోయ ఘాట్ రోడ్లో భారీ వాహనాలను నిషేధించినట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ సూపరిండెంటెంట్ అమిత్ బర్దర్ ప్రకటించారు. అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు.అయితే డిప్యూటీ సీఎం పర్యటన అకస్మాత్తుగా రద్దు కావడంపై భిన్న కథనాలు ఇక్కడ షికారులు చేస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ధోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పవన్ కళ్యాణ్ పర్యటన రద్దయినట్లు కొందరు చెప్పుకుంటున్నారు. మరి కొంతమంది ఆదివాసీ గిరిజన సంఘం హైడ్రోపవర్ ప్రాజెక్టు జీవో నెంబర్ 51 రద్దు పై విధించిన షరతుల కారణంగా పర్యటనను రద్దు చేసుకున్నట్టు చెబుతున్నారు. గిరిజన ప్రాంతాల్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేసే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పై నిర్దిష్టమైన ప్రకటన చేయాలని ఆదివాసులు,గిరిజన సంఘం నాయకులు పట్టు వదలని విక్రమార్కుడిలా పట్టుబడతారన్న ఉద్దేశంతో చివరి ఘడియల్లో పర్యటనను రద్దు చేసుకున్నట్టు ఇక్కడ జోరుగా ప్రచారం జరుగుతుంది.ఈ కథనాల్లో వాస్తవం లేదని తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ నాయకులు కొట్టి పారేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటున్న నేపథ్యంలో అరకులోయ పర్యటన రద్దయినట్టు అధికార పార్టీలకు చెందిన నాయకులు స్పష్టం చేశారు.

## కబాడీ జట్టు యువకులకు టీ షర్టు పంపిణీ



**దేవరాపల్లి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలోని తామరబ్బ పంచాయతీ కొత్త బొడ్డపాడు గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ సందర్భంగా. కొత్తబొడ్డపాడు. కబాడీ యూత్ కి టీ షర్ట్స్ బనియన్సు టిడిపి సీనియర్ నాయకులు గ్రామ టిడిపి కార్యదర్శి మొసలి తమ్మయ్య టీ షర్ట్స్. తనవంతుగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. శ్రీ మరిడిమాంబ బొడ్డపాడు కబాడీ యూత్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వంతు సోమన్నదార, స్కూల్ కమిటీ చైర్మన్ టిడిపి గ్రామ కార్యదర్శి మొసలి కోటి, జడేటి రాము, గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి మంగరాజు, జోడి సత్యనారాయణ, మొసలి శ్రీను, వంట మాస్టర్ కతరాజు ప్రసాద్, ముసలి కన్నాల దొర, గ్రామ పెద్దలు మహిళలు వినాయకున్ని దర్శించుకుని సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## డేరింగ్ బోయ్స్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన



**రావికమతం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో గుడ్డిప గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా డేరింగ్ బోయ్స్ ఆధ్వర్యంలో గురువారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఏడాది గణేష్ నవరాత్రులు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. వీరికి ఎటువంటి అసౌకర్యము కలగకుండా కమిటీ సభ్యులు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎండిఓ



**రావికమతం, సెప్టెంబర్ 4 , మేజర్‌న్యూస్:** మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఎండిఓ ఎన్. సీతారామస్వామి తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆసుపత్రి కి వచ్చిన రోగులు తో ఆయన మాట్లాడారు. వైద్య సేవలపట్ల రోగుల అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం మందులు భద్రపరిచే గది, వార్డు, లాబరేటరీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తాసిల్దార్ అంబేద్కర్, వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు, కొత్తకోట ఎస్ఐ ఎం శ్రీనివాసులు తో కలిసి కొత్తకోటలోని ఎరువులతో దుకాణాలు తనిఖీ చేశారు .

## అయ్యన్న జన్మదినం సందర్భంగా బాలసదనంలో విద్యార్థులకు యోగ మేట్స్



**నర్సీపట్నం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 69వ పుట్టినరోజు సందర్భంగా నర్సీపట్నం బీసీ కాలనీలోని బాలసదనం విద్యార్థినులకు యోగా మ్యాట్స్, స్వీట్స్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు చిన్న కోడలు చింతకాయల దివ్య రాజేష్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్య రాజేష్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మా ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా బాలసదనం విద్యార్థినిలతో పంచుకోవడం ఆనవాయితీగా వస్తోంది అని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మనవడు శివన్ పాత్రుడు పుట్టినరోజు సందర్భంగా ఈరోజు బాలసదనంలో పిల్లలకు స్వీట్స్ యోగ మేట్స్ అందజేయడం జరిగిందని అన్నారు. పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ విజయవంతంగా జరిగింది. మొత్తం 1046 యూనిట్ల రక్తదానం జరగడం గౌరవ స్పీకర్ గారి పట్ల ప్రజలకూ, కార్యకర్తలకూ ఉన్న అభిమానమే అని అన్నారు. బాలసదనంలోని విద్యార్థినిలతో గడపడం చాలా ఆనందంగా అనిపించింది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పంచకర్ల వెంకటేశ్వరరావు చేతుల మీదగా అన్న సమారాధన కార్యక్రమం



**సబ్బవరం, సెప్టెంబర్ 4 , మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం పాత రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగా గణేశ మందిరం వద్ద ఏర్పాటు చేయబడిన అన్న సమారాధన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు మరియు ఆంధ్ర స్వాప్ డైరెక్టర్ బుచ్చిరాజు పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రీ కనకరాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందల రమణ, కోరాడ శ్రీనివాసరావు ,కర్రీ నరసింగరావు ,బేతిన శ్రీనివాసరావు,తాటిపాముల శేఖరు ,కొల్లి కృష్ణ,పల్లా రమణ ,కాళ్ల శ్రీనివాసరావు,బొడ్డపల్లి సూరిబాబు,మేడపాటి రాము ఆడారి వెంకట్ ,పల్లి మంగరాజు ,బలిరెడ్డి ప్రసాదు,సబ్బవరపు రమణ,వాకాడ తేజ,తీడరవి, మన్మధరావు, కొండబాబు, గొర్లి కనకం, గొర్లి విష్ణు, గొర్లి త్రినాథ్ ,గొర్లి రమణ ,ఆర్టీసీ కనకారావు, రమణ,గొర్లి గోవింద్ ,వనము గోవింద్,అర్జున్ రావు,సబ్బవరపు సందీప్,ఐటీఆర్ పురుషోత్తం'విష్ణు మాస్టారు,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పంట పొలాలు ముంపు

- నీటి ప్రవాహానికి అడ్డంగా అక్రమ రొయ్యల చెరువులు
- పోరు రోడ్డు అడ్డం వల్ల పంటపొలాల్లోకి చేరిన వరదనీరు



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్: ఒక్క రోజు కురిసిన వర్షానికే చాలాగ్రామాల్లో వరిపంట వరదనీటిలో చిక్కుకుంది. మండలంలో పాటు కోటబొమ్మాళి, నందిగం. పాతపట్నం, మెళియాపుట్టి, టెక్కలి, సారువకోట, జలుమూరు మండలాల నుండి వరదనీరు గరీబులగెడ్డ ఏనుగుల గెడ్డ,సందెమ్మ గెడ్డల ద్వారా మండలంలోని తంపరకు చేరి అక్కడ నుండి భావనపాడు వద్ద సముద్రంలో కలుస్తుంది. అయితే వరదనీటి ప్రవాహానికి తంపరలో అక్రమంగా కొల్లిపాడు. మేమవరం, ఆకాశలక వరం తదితర గ్రామాల్లో తంపరకు అనుకొని అక్రమ రొయ్యలు చేరువులు ఏర్పాడాయి దీంతో వరదనీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి వరదనీరు పంటపొలాల్లోకి చేరి పోతుంది. దీనికి తోడు మూలపేటలో నిర్మాణమవుతున్న మూలపేట పోర్టుకు తంపరలో వేసిన రహదారి నీటి ప్రవాహానికి అడ్డంగా ఉండటంతో వరదనీరు పంటపొలాలు ముంచెత్తింది. దీంతో కాకరాపల్లి, అంట్లవరం నగిరిపెంట, గొదలాం, కొల్లిపాడు. మరువాడ వడ్డితాండ్ర.మేమవరం పాతమేమవరం, సందిపేట,లిం గూడు, సున్నాపల్లి ఆకాశలక్కువరంతో పాటు పలు గ్రామాల్లోని వరిపంట ముంపులో ఒక్క రోజు కురిసిన వర్షానికే ఇంత ముంపు సంభవించిందని తీవ్ర వర్షాలులకు తమ పరిస్థితులు ఏమిటని మండల రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఖరీఫ్ వరిపంట పండించేందుకు వేలాది రూపాయిలు ఖర్చు పెట్టిన రైతులు వంట ఆరంభించారు. ఇంత లోనే వరదముంపుతో తీవ్రంగా నష్టపోయారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి అక్రమ రొయ్యల చెరువులను తొలిగించడంతో పాటు పోర్టు రోడ్డుకు నీటి ప్రవాహానికి పెద్ద కల్వనలు ఏర్పాటు చేశారు. రైతాంగం కోరుతున్నారు.

## రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన రైల్వే అధికారులు




కోటబొమ్మాళి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్: మండలం తిలారు పంచాయతీ గవరమ్మపేట గ్రామం నుంచి పేటపాడు మీదుగా ఎత్తురాళ్ళపాడు ఎన్‌హెచ్-16 జాతీయ రహదారి వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను రైల్వే సెక్షన్ ఇంజినీర్ (ఎస్ఎస్ఈ) శర్మ , సిగ్నల్ అధికారి రామారావులు గురువారం పరిశీలించారు. రైల్వే లైనుకు ఆనుకొని ఉన్న ఈ రోడ్డు విస్తరణ పనులను వారు పరిశీలించారు. వీరితో పాటు మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రచ్చకెక్కిన మూలపేట గ్రామ నిధులు

### పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలిపిన ఓవర్గం



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్: మండలంలో మూలపేట గ్రామానికి చెందిన చేపల కట్టు వేలంపాట ద్వారా ఇతర మార్గాల ద్వారా ప్రతి సంవత్సరం లక్షల రూపాయల నగదు గ్రామానికి వస్తుంది. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సర్పంచ్ జీరు బాబురావు ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిన డబ్బులను 12 మంది కమిటీ సభ్యులను ఏర్పాటు చేసి వారి అకౌంట్లో 32 లక్షల రూపాయలను జమ చేశారు .అలాగే గ్రామానికి చెందిన మరో నలుగురు ఎకౌంట్లో 40 లక్షల రూపాయలను జమ చేశారు. గ్రామానికి సంబంధించి కార్యక్రమం జరిగిన కమిటీ వద్ద ఉన్న గ్రామ డబ్బులను ఖర్చు చేశారు. అయితే టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామానికి సంబంధించిన డబ్బులు మాకు ఇవ్వాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ జీరు భీమారావు అడిగారు. మీ హయాంలో మీ వద్దనున్న 60 లక్షల రూపాయలు ఏమయ్యాయో చెప్పాలని, మీ వద్దనున్న డబ్బులు గ్రామానికి అప్పగిస్తే మా వద్ద సున్న డబ్బులు కూడా అప్పగిస్తానని సర్పంచ్ బాబురావు సమాధానం ఇచ్చారు. గ్రామంలో ఈ విషయం కొలిక్కి రాక రచ్చ కెక్కింది అయితే ప్రస్తుతం టిడిపి నాయకులు అధికారాన్ని ఉపయోగించి టిడిపి నాయకులు పోలీసులు ద్వారా డబ్బులు రాబెట్టడానికి ప్రయత్నించి పలుమార్లు విఫలమయ్యారని సర్పంచ్ బాబురావు వర్గం ఆరోపిస్తున్నారు . దీంతో గురువారం టిడిపి నాయకుల ఒత్తిడితో రొయ్యల చెరువు వద్ద ఉన్న వైఎస్ఆర్సిపి కార్యకర్త మంగి రామారావును పోలీస్ స్టేషన్ కు తీసుకొని రావడానికి నౌపడ ఎస్సై నారాయణస్వామి ప్రయత్నించారని, దీంతో ఏమి అన్యాయం చేశారని రామారావును పోలీస్ స్టేషన్ కు తీసుకుని వెళుతున్నారని సర్పంచ్ తమ్ముడు జీరు విశ్వనాథం ఎస్సైను ప్రశ్నించినట్లు తెలిపారు . నన్నే ప్రశ్నిస్తావా అంటూ విశ్వనాథంపై ఎస్ఐ నారాయణస్వామి దాడి చేశారని మీడియా ముందు ఆరోపించారు. మంగి రామారావును పోలీస్ స్టేషన్ కు తీసుకుని వెళ్లిపోయారని సమాచారం గ్రామస్తులకు తెలియడంతో మహిళలతో పాటు పోలీస్ స్టేషన్ వచ్చి నిరసన తెలపారు. ఏమి తప్పు చేశారని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారని గ్రామస్తులు ప్రశ్నించారు. మంగి రామారావును విడిచి పెట్టేంత వరకు వెళ్ళమంటూ పోలీస్ స్టేషన్ వద్ద గ్రామస్తులు పడి గాపులు కాశారు. విచారించి కొద్దిసేపట్లో విడిచిపెడతామని పోలీసులు చెప్పడంతో స్థానిక సర్పంచ్ జీరు బాబురావు తో పాటు గ్రామస్తులు వేను తిరిగారు. దీనిపై నౌపడ ఎస్సై నారాయణస్వామిని వివరణ కోరగా నేను ఎవరు పై దాడి చేయలేదని, ఆ గ్రామం వెళ్లి దాడి చేయాల్సిన అవసరం లేదని అన్నారు. మరోవైపు దాడి చేశారంటూ ఎస్ఐ నారాయణస్వామిపై బాధితులతో పాటు గ్రామస్తులు టెక్కలి డీఎస్పీకి ఫిర్యాదు చేయడానికి వారంతా టెక్కలి వెళ్లారు.

# సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులతో ఇబ్బందులు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలయ్య పడాల్



చింతపల్లి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్: సమయపాలన పాటించని సచివాలయ సిబ్బం ది వలన తాజంగి పంచాయతీ లోని అన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోనంగి బాలయ్య పడాల్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం తాజంగి పంచాయ తీ కేంద్రంలో వారపు సంత నిర్వహిస్తుండడంతో ఆ పంచాయతీలోని వివిధ గ్రామాల ప్రజలు వారపు సంతలలో కూరగాయలు, నిత్యవసర సరుకులు కొనుగోలు కే గాక సచివాల యంలో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు సచివాలయ సిబ్బంది అందుబాటులో లేకపోవడం బాధ కలిగించిందన్నారు. గురువారం 12 గంటల సమయంలో ధ్రువీకరణ పత్రాల నిమిత్తం సచివాల యానికి వెళ్లిన తనకు సచివాలయంలో ఏ ఒక్క ఉద్యోగి లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింద న్నారు. ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేసినా స్పందించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.అదే క్రమంలో కేంద్ర, రాష్ట్రాలలో కూటమి ప్రభుత్వం ఉన్నప్పు టికీ, కేంద్రం నుంచి అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడమే కాక, రాష్ట్ర ప్రజలకు కేంద్రం నుంచి వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటం ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేయకపోవడం పై ఈ సందర్భంగా ఆయన అసహనం వ్యక్తం చేశారు.

# అనకాపల్లి ఇంచార్జ్ తహశీల్దార్గా శాంతిభూషణ్



అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్: మండల తహసీల్దార్ గా డిప్యూటీ తహసీల్దార్ డి .శాంతిభూషణరావును జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ నియమించారు. గత కొన్ని రోజులుగా అనకాపల్లి మండల తాసిల్దార్ అప్పారావు సెలవు పై వెళ్లడంతో పోస్ట్ ఖాళీగా ఉండటంతో కార్యాలయంలో అనేక పనులు పెండింగ్లో ఉండిపోవడంతో పాయకరావుపేట టీటీగా పనిచేస్తున్న శాంతిభూషణ్ను అనకాపల్లి మండలం ఇన్చార్జి తహసీల్దారుగా నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యత చేపట్టను అనంతరం ఆయన ను కలిసిన విలేకరులతో మండలంలో విద్యార్థులకు అవసరమగు కుల ధ్రువీకరణ పత్రాలు గాని రైతులకు ఎంతగానో ఉపయోగపడే 1బి, అడంగల్ ధ్రువపత్రాలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేపట్టొద్దని వ్యవసాయ పనుల కోసం రుణాలు పొందేందుకు బ్యాంకులకు ప్రతి రైతుకు అవి ఎంతగానో ఉపయోగ ఉంటాయని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని క్షమించబోమని విలేజి స్థాయి అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా ప్రతి సమస్య మా దగ్గరికి తీసుకొస్తే వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిశీలించే విధంగా తగు చర్యలు చేపడతామన్నారు. అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యను వెంట వెంటనే పరిష్కరించేలా బాధ్యత తీసుకుంటామన్నారు. గ్రామస్థాయి అధికారులు నిర్లక్ష్యం చేస్తే క్షమించేది లేదన్నారు. అలాగే రీ సర్వే పనులు గాని, మ్యుటేషన్ తదితర కార్యక్రమాలు ఎక్కడ అలసత్వం ఉండకూడదని ప్రతిదీ దృష్టికి తీసుకొస్తే వీలైనంత తొందరగా పరిష్కార దిశగా తీసుకెళ్తామన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక వచ్చిన సమస్యలు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.

# రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి



డుంబ్రిగుడ, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్: ఆహార వినియోగ అవసరాలైన కూరగాయాలను పండించి తద్వారా ఆర్థిక పురోగతిని సాధించాలన్న సంకల్పంతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న విత్తనాలను వ్యవసాయ గిరిజన రైతులు అందిపుచ్చుకుని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండల ఎంపీపీ బాగా ఈశ్వరి వ్యవసాయ గిరిజన రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండల వ్యవసాయ అధికారి వాసుదేవరావు ఆధ్వర్యంలో 90 శాతం రాయితీపై ప్రభుత్వం సరఫర చేసిన రాజ్మా విత్తనాలను ఎంపీపీ గిరిజన వ్యవసాయ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ జరుగుతున్న రాజ్మా విత్తనాలను గిరిజనులు ఆయా శాఖ అధికారులను సంప్రదించి రాయితీ ద్వారా ఆయా విత్తనాలను తీసుకుని తమ తమ భూముల్లో నాటి తద్వారా వచ్చే పల సాయాన్ని పొందుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న వారపు సంతల్లో తీసుకెళ్లి విక్రయాలు సాగించి అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. మండలంలోని 355 క్వింటాళ్ల రాజ్మా విత్తనాల పంపిణీకి వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధం చేసి ఉన్నారని ఆమె అన్నారు. ఆయా విత్తనాలను తీసుకునే గిరిజనులు వారి వారి ఆధార్ కార్డులను వ్యవసాయ శాఖ కార్యాలయానికి తీసుకెళ్లి రాయితీ విత్తనాలను పొందాలని ఆమె చెప్పారు.

# అన్న సమారాధనకు నూనె డబ్బాలు వితరణ చేసిన ముత్యాల రాజేష్




**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** వినాయకుని నవరాత్రి వేడుకలలో అన్నసమారాధన అంటే భక్తులు, కుటుంబ సభ్యులు, స్థానికులు అందరూ కలిసి భోజనం చేయడం అని ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరావు తనయుడు ముత్యాల రాజేష్ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక నరసింగరావుపేటలోని వారి కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా పట్టణంలోని మళ్లవీధి ప్రాంతానికి చెందిన వరసిద్ధి వినాయక యూత్ శుక్రవారం (రేపు )నిర్వహించబోయే అన్న సమారాధన కార్యక్రమానికి తన వంతు సహాయంగా నూనె డబ్బాలు అందించారు. ఈ సందర్భంగా ముత్యాల రాజేష్ మాట్లాడుతూ, హిందూ పంచాంగం ప్రకారం వినాయక చవితిని... గణేశుని జన్మదినంగా జరుపుకుంటారన్నారు . జ్ఞానం, సంపద కోసం ప్రతీ ఒక్కరూ గణేశుడిని పూజిస్తారన్నారు . దీనిలోని భాగంగానే మళ్ల వీధి ప్రాంతానికి చెందిన గణపతి భక్తులకు ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం సహాయం కూడా అన్నసమారాధన కు తమ వంతు చేసామన్నారు. ఈ మేరకు ముత్యాల రాజేష్ కుటుంబానికి వరసిద్ధి వినాయక యూత్ సేవా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**సబ్బవరం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:**సబ్బవరం మండలంలో పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా ఈరోజు అనగా గురువారం సబ్బవరం మండలానికి 5,99,000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది..

**సబ్బవరం మండలానికి వచ్చిన చెక్కుల పేర్లు**

1. కొల్లి. సన్యాసమ్మ =1,62,000 మొగిలిపురం, 2. బలిరెడ్డి చిన్నారావు =88,145 వెదుళ్ళ నరవ, 3. ఉప్పిలి అప్పలరాజు=75,870 గొల్లల పాలెం, 4. గండి .చంద్రదేవుడు =72,611 అమృతపురం, 5. వెన్నెల పైడం నాయుడు =54,811 అమృతపురం, 6. గొంప. వేణు వర్ధన్=50,000 టెక్కలి పాలెం, 7. కోరుకొండ.హన్విక=45,508 అమరపిన్నివాని పాలెం, 8. సబ్బవరపు సత్యవమ్మా=30,000 రావులమ్మపాలెం, 9. మామిడి పెద్ద అప్పారావు=20,000 బలిజ పాలెం. చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు ఇందలి రమణ, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు బి ఏ రావు (అడ్వకేట్) సబ్బవరం మండల అధ్యక్షులు కర్రీ కనకరాజు, పల్లి మంగరాజు, మామిడి కొండాజి, ఉగ్గిన రాము, సింగంపల్లి శ్రీనివాసరావు, గండి దుర్గాప్రసాద్, తమరాన సత్యనారాయణ, మేడపాటి రాము మోపాడ దేవా, సాలాపు సతీష్, రెండవ వార్డ్ మెంబర్ శేఖర్, జెట్టి ప్రసాద్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్నసమారాధనలో పాల్గొన్న జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిబ్బందితో కలిసి అన్నసమారాధనలో పాల్గొని, స్వయంగా వడ్డించడం ద్వారా సిబ్బందిలో సాన్నిహిత్యం పెంపొందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావులు, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏవో సి.హెచ్.తిలక్ బాబు, ఇన్స్పెక్టర్ లక్ష్మణమూర్తి, బాల సూర్యరావు, లక్ష్మి, రమేష్, మన్మధరావు ఎస్.బి., డీసీఆర్బీ, పోలీస్ కంట్రోల్ రూం, ఐటీ కోర్ టీం సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సూపరింటెండెంట్లు ప్రతాప్ శేషయ్య, గిరి, కార్యాలయ యూనియన్ ప్రెసిడెంట్ అప్పలరాజు మరియు ఇతర పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి మంజూరు



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పేద ప్రజలకి అనారోగ్యం ప్రైవేట్ హాస్పిటల్లో వైద్య సేవలు పొందినవారికీ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం ను గురువారం జనసేన పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. అనకాపల్లి మండలం గొలగాం పంచాయతీలో తలారి లక్ష్మి 30786/ అనకాపల్లి మండలం, గోపాలపురం లో బంటు అప్పారావు 35000/వీరి కుటుంబాలకు మండల నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు స్థానిక నాయకుల చేతుల మీదుగా మునుపెన్నడు ఏ నాయుకులు చేయని విధంగా స్థానిక జనసేన నాయకుల చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించడం ఇదే మొదటిసారి అని దీనికి గాను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ,బీమరశెట్టి రామ్కి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు ఎంపీటీసీ,చదరం నాగేశ్వరావు,బంటు రవి, గంగపాం జగదీష్, కొసిరెడ్డి త్రినాథ్, గొర్లి ప్రసాద్, కరణం నాయుడు, గొర్లి శ్రీను, కోట్ని వెంకు నాయుడు, సమ్మంగి కుమారి, గనిరెడ్డి రాజు, ఉప్పులూరి అప్పలనాయుడు, తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం సందర్భంగా మధుకేశ్వరాలయం మూసివేత..



**జలుమూరు, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీముఖలింగేశ్వర స్వామి కి ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భముగా స్వామివారి దేవస్థానము ఆదివారం (07/09/2025) రెండు గంటలకు మూసి వేస్తున్నట్లు ఆలయ ఈవో వాసుదేవరావు పేర్కొన్నారు. అనంతరం సోమవారం (08/09/2025) ఉదయం తెరిచి సంప్రోక్షణం, శుద్ధి కార్యక్రమాల నిర్వహణ అనంతరం ఉదయం ఏడు గంటలకు భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని దేవాదాయ శాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు చలం, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# నూతన మండల విద్య శాఖ అధికారి 2 గా నాగేశ్వరావు



**అనంతగిరి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఈరోజు అనంతగిరి మండలం లో నూతనంగా మండల విద్యా శాఖాదికారి 2 గా నాగేశ్వరావు జాయిన్ అయ్యారు వారికీ మర్యాద పూర్వకంగా ఆహ్వానం పలికిన అనంతగిరి మండల ఉపాధ్యాయులు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి పుడిగి దేముడు అనంతగిరి మండల కార్య వర్గ సభ్యులు బిడ్డ సింహాచలం కమిడి రఘు కమిడి ప్రసాద్ విజయ్ కుమార్ గంగరాజు రామచందోర్ కమిడి ప్రకాష్ మరియు మండల ప్రధాన కార్య దర్శి బిడ్డ సింహాచలం కార్య వర్గ సభ్యులు రొబ్బ రామకృష్ణ గుబాయి త్రినాధ్ పాల్గొని పుష్ప గుచ్ఛం తో ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 16 కేజీల గంజాయితో ముగ్గురు నిందితులు అరెస్ట్

**కాశీబుగ్గ సీఐ సూర్య నారాయణ**



**పలాస, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న 16 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ తెలిపారు. గురువారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజపతి జిల్లా ఒడిస్సా కు చెందిన అరబింద్ ఆనంద్,అవినాష్ రైతా,మటిలాల్ లిమా (గజపతి జిల్లా, ఒడిషా) చిన్నప్పటి నుండి స్నేహితులు. గంజాయిని సాగు చేస్తూ వాటిని అరవింద్ ఆనంద్ ద్వారా కేరళలో ఉంటున్న వ్యాపారికి ప్యాకింగ్ చేసి పంపుతుంటాడు. అవినాష్ రైతా అనే వ్యక్తి పర్లాకిమిడిలో లాడ్జ్ బోయ్ గా పనిచేస్తూ ఉన్న సమయంలో అప్పుడప్పుడు లాడ్జికు వస్తున్న వారిని పరిచయం చేసుకొని అరవింద్ ఆనంద్ సహాయం చేసేందుకు గాను కొంత డబ్బులు ఇచ్చి నియమించుకున్నాడు. అదేవిధంగా ప్రతిమలిమ పర్లాకిమిడిలో ఒక బట్టల షాపులో పనిచేస్తుంది. ఆమెను కూడా పరిచయం చేసుకొని గంజాయి రవాణాలో సహాయం చేస్తే కొంత డబ్బులు ఇచ్చి నియమించుకున్నాడు. ఆ క్రమంలో బుధవారం రెండు బ్యాగులతో గంజూాయి ఇచ్చి అరవింద్ ఆనంద్ బండిపై పలాస రైల్వే స్టేషన్ వరకు సంచులు పట్టుకుని వెళ్లి అక్కడ అతన్ని ట్రైన్ ఎక్కించి వచ్చేస్తే డబ్బులు ఇస్తానని చెప్పి పంపించాడు. అందుకు వారు ఒప్పుకొని గంజాయి బ్యాగ్ ని పట్టుకొని వస్తూ పలాస రైల్వే స్టేషన్ జంక్షన్ పట్టుబడ్డారు. వారిని పరిశీలించగా ద్విచక్ర వాహనాల తో పాటు రెండు బ్యాగులలో ఎనిమిది గంజాయి(16.435) కేజీల ప్యాకెట్లు రెండు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు 1580 రూపాయలు నగదు స్వాధీన పరుచుకొని ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండుకు తరలించామని సీఐ తెలిపారు.

# నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు ఆహ్వానం

**సారవకోట, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆన్లైన్లో చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించినట్లు ఎంఈఓ ఎంవి రమణ తెలిపారు 30 9 2025 నుండి 10 10 2025 తేదీ లోపల ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ ఎస్టీలకు 50 రూపాయలు రుసుము ఓసి, బీసీ వారికి వంద రూపాయల రుసుము చెల్లించాలని 2025 2026 సంవత్సరము కుగాను ఏ స్కాలర్షిప్ సంవత్సరానికి మూడు లక్షల50,000 ఆదాయం లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు.

## 23 వేలకు వినాయకుని లడ్డు వేలం



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** గత నెల 27 నుండి నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిమ్మాడ ఎస్సీ కాలనీలో బుధవారం లడ్డు వేలంపాట నిర్వహించగా, సోంపేట మండలం జగతి కేశపురం గ్రామానికి చెందిన యామాల జోగారావు, సాయి దంపతులు 23 వేల రూపాయలకు వినాయకుని లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ లడ్డుతో పాటుగా వినాయకుని వెండి విగ్రహము దక్కించుకున్నారు. అనంతరం, కమిటీ సభ్యులు, గ్రామస్తులు గణనాథుని నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉన్నత స్థానాలను అధిరోహించాలి



**నందిగాం, సెప్టెంబర్ 04, మేజర్‌న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని డివి ఈవో సురేష్ కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆర్వో దుర్గారావు తో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య విద్యార్థి జీవితంలో మంచి చెడు నిర్ణయింప చేస్తోందని ఈ క్రమంలో విద్యార్థులు జాగు రూకతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మార్పు కృష్ణమోహన్ మరియు పలువురు అధ్యాపకులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు జైతి ప్రభాకర్ రావుకు ఘన సన్మానం



చింతపల్లి సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్:- నాగాలాండ్ ముఖ్యమంత్రి నేఫ్యురియో చే సన్మానం పొందడం సంతోషం గా ఉందని కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు జైతి ప్రభాకర్ రావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నాగాలాండ్ రాష్ట్రంలోని కోహిమా రాజధానిలో కేంద్ర కాఫీ బోర్డు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమా వేశానికి అందిన ఆహ్వానం మేరకు హాజరవ్వడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో నాగాలాండ్ ముఖ్యమంత్రి నెఫ్యు రియో తనకు దుస్సాలువా కప్పి ఘనంగా సన్మా నించడం తనకు సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా తనను ఈ స్థాయికి తీసుకువెళ్లిన బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. అదే క్రమంలో కేంద్ర కాఫీ బోర్డు సీఈవో కూర్మారావు, కాఫీ బోర్డు చైర్మన్ దినేష్ కుమార్ లకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

SBI MUTUAL FUND
A PARTNER FOR LIFE

**విశాఖపట్నం, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** మార్కెట్ ఒడిదొడుకుల సమయంలో ఎస్ ఐ పీ లు ఆపితే దీర్ఘకాలిక సంపద సృష్టికి విఘాతం కలుగుతుందని పలువురు ఆర్థిక రంగా నిపుణులు వ్యాఖ్యానించారు. ఈ మేరకు నగరంలో ఎస్బిఐ మ్యూచువల్ ఫండ్స్ ఆధ్వర్యంలో పెట్టుబడులు ఫలితాలు రాబట్టు అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పెట్టుబడుల ప్రయాణంలోనూ ఎగుడుదిగుళ్లు ఉంటాయి. మార్కెట్లు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నప్పుడు చాలా మంది పెట్టుబడిదారులు తమ సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్‌కు (ఎస్ ఐ పీలు) విరామమిస్తారు లేదా ఆపేస్తారు. ఈ ప్రతిస్పందన స్వాభావికంగా కనిపించినా అనిశ్చిత సయమాల్లో అవి లు ఆపడం దీర్ఘకాలిక సంపద సృష్టికి విఘాతం కలిగిస్తుందని చెప్పారు.

మార్కెట్లు ఊగిసలాటలో ఎందుకు పెట్టుబడిదారులు విరామానికి మొగ్గుచూపుతారు. మార్కెట్ ఒడిదొడుకులు చాలా సందర్భాల్లో భయాన్ని సృష్టిస్తాయి. మార్కెట్లు పతనమవుతున్నప్పుడు ఎస్ ఐ పీ లు కొనసాగిస్తే మరింత నష్టాలు వస్తాయని పెట్టుబడిదారులు ఆందోళన చెందుతారు. స్వల్పకాలంలో మూలధనాన్ని కాపాడుకోవాలనే తపనే నిలుపుదల చేయాలనే ఆలోచనకు కారణమవుతుంది. అయితే ఈ రక్షణాత్మక వ్యూహం చాలా సందర్భాల్లో పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా మారుతుంది. తక్కువ ఎంట్రీ పాయింట్లతో లభించే ప్రయోజనాలు, కాంపౌండింగ్ శక్తి కోల్పోతారు.

"మార్కెట్ ఒడిదొడుకులు తాత్కాలికమే. కానీ ఎస్ ఐ పి లు ఆపేయడమన్నది మీ దీర్ఘకాలిక సంపద ప్రయాణానికి శాశ్వత నష్టం కలిస్తుంది" అని అన్నారు. కాంపౌండింగ్ ప్రయోజనాలు కోల్పోతారు, రూపాయి ఖర్చు సగటు నష్టం, ఆర్థిక లక్ష్యాలు చేరుకోవడంలో విఫలం చెందుతారన్నారు. మార్కెట్ ఒడిదులుకుడి మధ్య కొనసాగిన మ్యూచువల్ ఫండ్స్ పెద్దగా నష్టపోవడం జరగదని, ఎస్ఐపీలు కొనసాగిస్తే దీర్ఘకాలంలో మంచి రాబడులు అందిస్తాయని తెలిపారు.

## కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం



**అరకులోయ, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** కాఫీ పంటను పండిస్తున్న గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్,పాడేరు ఐటీడీఏ ఇన్చార్జ్ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ వెల్లడించారు.కాఫీ గింజను దెబ్బతీస్తున్న ఓ పురుగుపై అధికారులు గిరిజన రైతులకు గురువారం అవగాహన కల్పించారు. అరకులోయ మండలంలోని చినలబుడు పంచాయతీకి చెందిన పకనకుడి గ్రామంలో కాఫీ పంటను నాశనం చేస్తున్న బెర్రీ బోరర్ వ్యాధిపై గిరిజన రైతులకు అవగాహన కల్పించిన అనంతరం అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ ఇంచార్జి పిఓ డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ మాట్లాడారు.కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులు బెర్రీ బోరర్ వ్యాధి వల్ల నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించనుందని ఆయన ప్రకటించారు.కాఫీ నిపుణులు, కాఫీ బోర్డు అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకొని రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని ఆయన తెలిపారు.ఈ మేరకు గిరిజన రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. కాఫీ పంటకు సోకిన ఈ వ్యాధిని శాశ్వతంగా నివారించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. వ్యాధి సోకిన కాఫీ గింజలను త్వరితగతిన తోటల్లో నుంచి ఏరివేసి వాటిని ఉడకబెట్టి మట్టిలో పాతి పెట్టాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో కాఫీ పంటకు ఈ వ్యాధి సోకకుండా ఉండేందుకుగాను రైతులు తప్పనిసరిగా తమ సూచనలను పాటించాలని ఆయన చెప్పారు.ఈ వ్యాధిని అరికట్టేందుకు కాఫీ అధికారులకు గిరిజన రైతులు తమ వంతు సహకారం అందించాలని డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు.ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్,కాఫీ బోర్డు అధికారి రమేష్,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ కాఫీ ఏడి లకే.బొంజు బాబు,పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే మత్స్యలింగం ధ్వజం



**అరకులోయ, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** అన్నదాతలకు ఎరువులు ఇవ్వలేని అధ్వాన్న స్థితిలో ఉన్న కూటమి ప్రభుత్వ తీరుపై అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం ధ్వజమెత్తారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంపై రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు.రైతులు ఎరువుల కోసం అల్లాడిపోతున్నారని, పరిస్థితులు దారుణంగా ఉన్నప్పటికీ పాలకులకు కనీస చలనం లేకుండా పోయిందని ఆయన చెప్పారు.ఎన్నికల్లో గెలవడం కోసం రైతాంగానికి అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం వారి కనీస అవసరాలు కూడా తీర్చలేక పోయిందని ఆయన విమర్శించారు.అన్నదాత సుఖీభవ అంటూ రైతులకు కూటమి ప్రభుత్వం సుఖం లేకుండా చేసిందని ఆయన ఎద్దేవా చేశారు. పంటను దక్కించుకోవడం కోసం అన్నదాతలు ఎంతగా ఆరాటపడుతున్న కూటమి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రైతులకు గతంలో సులభంగా దొరికే ఎరువును రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేకపోతుందని,గతంలో వ్యవసాయ పనులు ప్రారంభించిన వెంటనే ఎరువులు రైతులకు సరఫరా చేశారని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వ పాలనలో కొందరు ఎరువును దారి మళ్లించి అధిక ధరలకు అమ్ముకుంటున్నట్టు తెలుస్తోందని,ఈ మేరకు అన్నదాతలకు న్యాయం చేయాలన్న డిమాండ్ తో జిల్లా,డివిజన్ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు.ఈ మేరకు రైతులందరూ ఈ కార్యక్రమంలో విధిగా పాల్గొని విజయవంతం చేయాలని శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం కోరారు.విలేకరుల సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాంగి.చిన్నారావు,పల్టాసింగి. విజయ్ కుమార్,స్వాబి. రామ్మూర్తి,జన్ని.నరసింహం మూర్తి,సమర్డి.శత్రుగున్, స్వాభి.రామచందర్,బోయి. కిరణ్,గుడివాడ.ప్రకాశరావు, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## పసుపు సాగులో మెలకువలు, సస్యరక్షణపై రైతులు అవగాహన పెంచుకోవాలి



**చింతపల్లి, సెప్టెంబర్ 4, మేజర్‌న్యూస్:** పసుపు సాగులో మెలకువలతో పాటు సస్య రక్షణ పై రైతులు అవగాహన పెంచుకోవాలని ఉద్యాన శాస్త్రవేత్త మరియు అధిపతి చెట్టి బిందు అన్నారు. పసుపు బోర్డు సౌజన్యంతో స్పైస్ బోర్డు ఆధ్వర్యంలో పసుపు రైతులకు పసుపులో నాణ్యత మెరుగు దల శిక్షణ కార్యక్రమం స్థానిక ఉద్యాన పరిశోధన స్థానం లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పసుపులో సాగులో మెలకువలు, సస్యరక్షణ, త్రవ్వకం అనంతర యాజమాన్యం గురించి రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. స్పైసెస్ బోర్డు సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ కుమారి బొడ్డు కళ్యాణి మాట్లాడుతూ ఆర్గానిక్ సర్టిఫికేషన్ విధానాలు మరియు ఎన్ పి ఓ పి 8 వ సంపుటి గురించి రైతులకు వివరించారు. రైతు ఉత్పత్తిదారులకు ఆర్గానిక్ మరియు ఐ ఎన్ డి జి ఏ పి సర్టిఫికేషన్ 50% రాయితీ వివరాలు తెలియచేసారు. స్పైస్ బోర్డు ద్వారా రాయితీ లో లభించే మిరియాలు మరియు పసుపులో త్రవ్వకం మరియు ప్రాసెసింగ్ యంత్రాలు గురించి వివరించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త జోగారావు భూసార పరీక్షల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీసీఎఫ్ టాటా ట్రస్ట్ సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ అప్పలరాజు, కోఆర్డినేటర్ వాసు, రైతులు, టాటా ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.